

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 217 పేజీలు: 10+4 వెల: 6.50



క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి 2
బెంగాల్‌లో హత్యాచార నిరోధక బిల్లు ఆమోదం 5


## అధైర్యపడొద్దు

### పంటనష్టం అంచనా వేసి పరిహారం ఇస్తాం

### వరద బాధితులకు డిప్యూటీ సీఎం భట్టి హామీ

**ముదిగొండ సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** మీ కష్టాలను తీర్చడానికి, మీ కన్నీళ్లు తుడవడానికి నేను వచ్చాను.మీరు అధైర్యపడకండి.ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మిమ్మల్ని ఆదుకుంటుందని వరద



ముదిగొండ ప్రాంతంలో వరద బాధితులను పరామర్శిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

ముంపు ప్రాంతాల బాధితులకు డిప్యూటీ సీయం భట్టి విక్రమార్క ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాలలో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను ఆయన సందర్శించి పరిశీలించారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో పెద్దబొంగు వీరబాబు, పల్లెపొంగు కళావతి ఇండ్లల్లోకి నీరు చేరడంతో తడిసిన వస్తువులను పరిశీలించి వారికి ధైర్యం చెప్పారు. తక్షణమే ప్రభుత్వం నుంచి నిత్యావసర సరుకులను ఇప్పిస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఎస్సీ కాలనీకి వరద ముంపు రాకుండా శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలని

>>2



మంగళవారం మహబూబాబాద్ జిల్లా సీతారం తండా బాధితులను పరామర్శిస్తున్న సిఎం రేవంత్

## మానుకోట జిల్లాకు రూ.5 కోట్లు

### తక్షణ సాయంగా కుటుంబానికి రూ.10వేలు

### వరద ముంపునకు గురైన మూడు తండాలకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు

### మాహబూబాబాద్‌లో భూకబ్జాలపై ఉక్కుపాదం: సిఎం రేవంత్

**మహబూబాబాద్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** గత నాలుగు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రూ.5కోట్ల సాయం ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందన్నారు. మంగళవారం పురుషోత్తమాయగూడెం ఆకేరు బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రోడ్డును, ప్రక్కనే ఉన్న సీతారంతండా ముంపు గ్రామాన్ని సందర్శించి బాధితులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో

>>2

## వరద ముంపులో 17 మంది మృతి

### రేపటి నుంచి మళ్లీ భారీ వర్షాలు, ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 3:** తెలంగాణలో వర్షాలు, ఆ తర్వాత వచ్చిన వరదలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. తెలంగాణలో పలు ప్రాంతాలు ముంపులోనే ఉన్నాయి. తెలంగాణలో ఇప్పటి వరకు 17 మంది మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాలలో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారనీ, ఇందులో ఒక్క ఖమ్మం జిల్లాలోనే

>>2



నీట మునిగిన పాలమూరు-రంగారెడ్డి వట్టెం పంప్‌హౌజ్

# వరద కల్లోలం

### ప్రాజెక్టుల వద్ద పరిస్థితి ఆందోళనకరం

### నీట మునిగిన పాలమూరు-రంగారెడ్డి వట్టెం పంపుహౌజ్

### సొరంగంలో 20కి.మీ నిడివితో నిండిన వరద

### ఉగ్రరూపంలో గోదావరి.. నిలకడగా కృష్ణమ్మ



మంగళవారం సింగూరు ప్రాజెక్టు వద్ద భారీగా పెరుగుతున్న వరద

**హైదరాబాద్, సెప్టెంబర్3,ప్రభాతవార్త:** భారీగా కురిసిన వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. జన జీవనాన్ని స్తంభింప చేయడంతో పాటు ప్రాజెక్టుల వద్ద అల్లకల్లోలంసృష్టించింది. ఈ క్రమంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్మించిన వట్టెం పంపుహౌజ్ మునిగింది. తెలుగురాష్ట్రాలు ఎగువన మహారాష్ట్ర పశ్చిమకనుమల ప్రాంతంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి కురుస్తున్న వర్షాలకారణంగా గోదావరి,కృష్ణానదులు ఉప్పొంగి ప్రవహించాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా వట్టెం జలాశయం వద్ద నిర్మించిన పంపుహౌజ్ నీటి మునిగింది. పంపుహౌజ్‌లోకి వెళ్ళేందుకు నీటిపారుదలశాఖ అధికారులు ఏర్పాటు చేసుకున్న ఆడిట్‌ల నుంచి ఈవరద నీరు సొరంగ మార్గంలోకి భారీ ఎత్తున చేరింది. దీనితో వట్టెం పంపుహౌజ్ మునిగింది. మొత్తం పదిపంపులు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికి నాలుగు పంపులు మాత్రమే సిద్ధమైనాయి. ఐదో పంపు ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. సొరంగ మార్గంలోకి భారీ ఎత్తున నీరు రావడంతో పంపుహౌజ్ పనులు నిలిపివేశారు. సొరంగ మార్గం నుంచి నీటిని బయటకుతోడేందుకు ఇంజనీర్లు కసరత్తు చేస్తున్నా శ్రీపురం,నాగర్‌కర్నూల్,నాగనూలు చెరువుల నుంచి

>>2

## ఇక తెలంగాణ విద్యా కమిషన్



### ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు

### రెండేళ్ల పదవీకాలం

### విద్యారంగ బలోపేతానికి సమగ్ర పాలసీ

### త్వరలో ఛైర్మన్, సభ్యుల నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 2న పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో చెప్పినట్టుగా రాష్ట్రంలో తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రంలోని ప్రీ ప్రైమరీ విద్యనుంచి ఉన్నత విద్య వరకు బలోపేతం చేయడం కోసం కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జారీ చేసిన ఉత్తర్వులో స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన జీవో ఎంఎస్ నంబర్ 27ను విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ

>>2



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చెరువులన్నీ కబ్జా

### అందుకే వరద బీభత్సం

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఆక్రమణలోని సాగర్ భూములను హరీష్ విడిపించాలి

### మీడియాతో సిఎం రేవంత్ చిట్‌చాట్

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో చెరువులను నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్లనే ప్రభుత్వం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరదలు ముంచెత్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. అక్రమ అనుమతులతో మంత్రుల స్థాయి వాళ్లే చెరువులను ఆక్రమించారని రాష్ట్ర వ్యాప్తంగా గొలుసుకట్టు చెరువులు ఉండేవని అక్రమణల వల్ల వర్షపునీరు వెళ్లే మార్గాలను మూసివేయడంతోనే ఈ నష్టం జరుగుతోందన్నారు. సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్స్ ద్వారా అక్రమణలను గుర్తించి అక్రమణలను గుర్తించి అవసరం అనుకుంటే అలాంటి ఆక్రమణలు తొలగిస్తామన్నారు. హైదరాబాద్‌లో హైడ్రాతో అలాంటి అక్రమ నిర్మాణాలనే తొలగిస్తున్నామని సీఎం చెప్పారు. ఖమ్మంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అక్రమణలవల్ల సాగర్ భూములను హరీష్‌రావు విడిపించాలనికోరారు. అజయ్‌ఆయన అమ్యాయుల అక్రమణలతో సాగర్ భూములు చెరువులను ఆక్రమించడం వల్లే ఖమ్మంలో ఈ పరిస్థితి దాపురించిందని ఆయన విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ,ఏపీలో నష్టం జరిగినందున జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్రానికి లేఖ రాశామని, ఇంకా అక్కడి నుంచి స్పందన రాలేదని చెప్పారు.ప్రధాని సానుకూలంగా స్పందిస్తారని భావిస్తున్నామన్నారు. లేకపోతే కేంద్రాన్ని కలుస్తామన్నారు. రూ.5438 కోట్లు ప్రాథమిక నష్టం జరిగినట్లు అంచనా వేసి కేంద్రానికి నివేదించామని రూ.2వేల కోట్లు తక్షణ సాయం చేయాలని ప్రధానిని కోరామన్నారు. ఖమ్మం జిల్లాలో ఒక్క రోజులోనే 42 సెంటీమీటర్ల వర్షం పడిందని గత 75 సంవత్సరాలలో ఇంత వర్షం పడలేదని సీఎం చెప్పారు. ఖమ్మంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రజల్లో ఉండి రెస్క్యూ ఆపరేషన్లలో పాల్గొన్నారని చెప్పారు. బాధితులకు తక్షణ సాయంగా రూ.10వేల చొప్పున ఇస్తున్నామని, మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ప్రకటించామన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున అందిస్తామని అన్నారు. ఈ చిట్ చాట్‌లో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## ఆర్‌అండ్‌బి ఇఎన్‌సి గణపతిరెడ్డి రాజీనామా



**హైదరాబాద్, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** రోడ్లు, భవనాలుశాఖ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ పదవికి గణపతిరెడ్డి మంగళవారం రాజీనామాచేశారు. వరంగల్ బహుళ ప్రత్యేక తల ఆసుపత్రి నిర్మాణం వ్యయాల అంచనాలను పెంచడం వెనుక ఉన్న పరమార్థం వెలికితీయడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి విజిలెన్స్ విచారణ వేశారు. విజిలెన్స్ విచారణ కొనసాగుతుండగా గణపతిరెడ్డి మంగళవారం రాజీనామా చేయడం సంచలనం కలిగించింది. తన రాజీనామాలేఖను ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాసరాజ్‌కు అందజేశారు. 2017లోనే గణపతిరెడ్డి పదవి విరమణ పొందారు.ఏడు సంవత్సరాలుగా ఆయనకు ఉద్యోగ కాలపరిమితిని పొడగిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వచ్చింది. డిసెంబర్ నెలలలో తెలంగాణలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో గణపతిరెడ్డిని తొలగిస్తారని అంతా భావించారు. అయితే గణపతిరెడ్డిని

>>2



## చత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ఆరుగురు మహిళలు సహా తొమ్మిది మంది మావోయిస్టులు మృతి

### లోహగావ్ అడవుల్లో ఘటన

**చర్ల, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ బీజాపూర్ అటవీ ప్రాంతంలోని లోహగావ్ పురెంగల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో ఆ ప్రాంతంలో కూంబింగ్‌కు వెళ్ళిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో తొమ్మిది మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఆరుగురు మహిళా మావోయిస్టులుఉన్నారు.ఎదురు కాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో

>>2

## ఖమ్మం జిల్లాలో ఉద్రిక్తత

### బిఆర్ఎస్ నేతలు హరీష్‌రావు, అజయ్ కార్లు ధ్వంసం, రాళ్లదాడి

### పలువురు కార్యకర్తలకు గాయాలు



మంగళవారం ఖమ్మంలో బిఆర్ఎస్ నేతల కార్లపై దాడి దృశ్యం

# కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహీ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** ఖమ్మంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు బాహాబాహీగా తలపడ్డారు.ఒకరిపై ఒకరు రాళ్లదాడి చేసుకోవడంతో మాజీ మంత్రి బీఆర్ఎస్ నేత హరీష్‌రావు,మాజీ మంత్రి అజయ్‌కుమార్ కార్ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఖమ్మంలో మాజీ మంత్రి హరీష్‌రావు బృందం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పరామర్శిస్తున్న సందర్భంలో మంచికంటి నగర్, బొక్కలగడ్డ తదితర ప్రాంతాలకు చేరుకున్న రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు మంగళవారం ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో హైద్రాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నేత కాలు విరిగి పోగా, స్థానిక ఓ వృద్ధుడికి తల పగిలిపోయింది. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు ప్రయాణిస్తున్న కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ దాడి తమ పర్యటనను అడ్డుకోవాలనే కుట్రలో భాగంగానే జిల్లాకు చెందిన కాంగ్రెస్ మంత్రులు తమపై దాడి చేయించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుండగా ఈ దాడితో మాకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టారు. మంచికంటినగర్, బొక్కలగడ్డ ప్రాంతంలో మధ్యాహ్నం మాజీ మంత్రి హరీష్‌రావు, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, జగదీశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కౌసిక్‌రెడ్డి ప్రయాణిస్తున్న కార్లపై దాడిజరిగింది. ఈ దాడి రాళ్లతో పాటుకర్రలతో సైతం దాడులకు

>>2

## జాతీయ విపత్తు ప్రకటన సాధ్యంకాదు

### రాష్ట్ర ప్రభుత్వం వద్ద కేంద్ర నిధులు ఉన్నాయి..

### రాజకీయాలు చేయొద్దు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ప్రకృతి విపత్తు సమయంలోనూ రాజకీయాలు చేయవద్దని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద సెంట్రల్ ఫండ్స్ ఉన్నాయి, ఆ నిధులు సరిపోకపోతే కేంద్రం సహాయం చేస్తుందని వెల్లడించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఇప్పటికే నిధులు ఉన్నాయని, ఆ నిధులతో బాధితులకు సహాయ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కేంద్రం విడుదల చేసిన స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్స్‌కు సంబంధించి యుటిలైజేషన్ సర్టిఫికెట్‌ను కేంద్రానికి అందించలేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో బాధితులకు అందలేదన్నారు. ఇటీవల కురిసన వర్షాలకు ఇబ్బందుల పడుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వకున్నా తాత్కాలికంగా వరద బాధిత ప్రాంతాలకు తక్షణ సాయం అందించాలని కేంద్ర హోం సెక్రటరీని

>>2



మంగళవారం మహబూబాబాద్ జిల్లా సీతారంతండా ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు పొంగులేటి, సీతక్క తదితరులు

# మానుకోట జిల్లాకు రూ.5 కోట్లు

>> ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చనిపోయిన వారికి రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. పది రోజుల వరకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఖర్చుల నిమిత్తం ప్రతి కుటుంబానికి రూ.10వేల తక్షణ సాయంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆకేరువాగులో పంటనష్టపోయిన ఎకరానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మరణించిన పశువులకు రూ.50వేలు, గొర్రెలు, మేకలకు రూ.5వేలు అందజేయాలని అధికారులకు తెలిపారు. పశు, పంట నష్టం, ఇతర వాణిజ్య పంటల నష్టంపై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తామన్నారు. ఆకేరువాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డులు, సర్టిఫికెట్లు పోయిన వారికి ఒక ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. జిల్లాలో 28సెంటీమీటర్ల వర్షం కురిసినప్పటికి అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. జిల్లాలో నలుగురు చనిపోవడం బాధాకరమని, వారిలో ఇద్దరు ఈ జిల్లాకు చెందిన వారైతే, మరో ఇద్దరు ఖమ్మం జిల్లాకు చెందినవారన్నారు. సుమారు 30వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, 680మందికి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. 215 పశువులు చనిపోవడం జరిగిందని, 15ఇండ్లు పూర్తిగా ధ్వంసం కావడం, 96ఇండ్లు పాక్షికంగా ధ్వంసం కావడం జరిగిందన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో 12కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. కారేపల్లికి చెందిన సైంటిస్టు అశ్విని, తండ్రి మోతీలాల్ వరదలో కొట్టుకుపోయి చనిపోవడం జరిగిందని వారికి కనీసం ఇల్లు కూడా లేదని వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. వరద ముంపుకు గురైన మూడు తండాలను కలిపి ఒక ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేసి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పట్టాలు ఇచ్చే విధంగా ప్రతిపాదనలు ఇచ్చి పనులు ప్రారంభించాలన్నారు. కేంద్రప్రభుత్వానికి నష్టపరిహారాన్ని అంచనా వేసి తెలుపాలన్నారు. దేశ ప్రధాని మోడీని తెలంగాణకు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి ఆహ్వానించామన్నారు. దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి కేంద్రం తక్షణ సాయంగా 2వేల కోట్లు అందజేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందించేలా కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏ విధంగా 'హైడ్రా' పెట్టి చెరువులను ఆక్రమించుకున్న వారి కట్టడాలను కూల్చుతున్నామో మహబూబాబాద్‌లో కూడా అనేక ఆక్రమణలు జరిగాయని వాటిని స్వాధీనం చేసుకునే విధంగా జిల్లాలో ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకొని ఎవరైనా ఒత్తిడి వారిపైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకృతిపై దాడి చేస్తే అది మనిపై దాడిచేస్తుందన్నారు. రాష్ట్రం మొత్తం హైడ్రా తరహాలో అన్ని జిల్లాలో ఏర్పాటు చేసి చెరువులను రక్షించే విధంగా ఆక్రమణ దారులపై ఒక నివేదిక ఏర్పాటు చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. మహబూబాబాద్ జిల్లాలో చెరువులను సమీక్షించి ఆక్రమణదారులను, వారికి సహాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురైన రైల్వే ప్రయాణికులకు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికారంగా లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర గ్రామీణ,పంచాయితీ సరఫరా, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విపత్తుల సంబంధించినప్పుడు నష్ట నివారణ కోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కోఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లాలోజరిగిన ప్రాణ, ఆస్తి, పశు, పంట, రోడ్లు, చెరువుల నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేమని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, యశస్వినిరెడ్డి,కోరం కనకయ్య, కె.ఆర్ నాగరాజు, గండ్రసత్యనారాయణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఐజి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, పాల్గొన్నారు.

# వరద కల్లోలం

>> వచ్చే వరద ఆగకుండా సొరంగ మార్గంలోకి రావడంతో నీటిని తోడే ప్రక్రియకు ఆటంకం కలుగుతోంది. సొరంగంలో 20కి.మి నీరు నిలిచిపోయిందని ఇంజనీర్లు తెలిపారు. నీటిని తోడేయడకు సుమారు నెలరోజుల సమయం తీసుకోబుతుందని భావిస్తున్నారు. అనంతరం పంపులపట్టి చేసి తిరిగివినియోగి స్తామని ఇంజనీర్లు తెలిపారు. కృష్ణానది నికలడగా ప్రవహిస్తుంటే గోదావరి ఉగ్రరూపం లో ప్రవహిస్తున్నది. తెలంగాణ నుంచి మహారాష్ట్రకు, ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో రాకపోకలకు అంత రాయం ఏర్పడింది.నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య ఉన్న బ్రిడ్జిని ఆనుకొని ప్రవాహం కొనసాగుతోంది. దీంతో బోధన మండలం ఖండ్గాం నుంచి మహారా ష్ట్రకు రాకపోకలు నిలిపివేశారు. గోదావరివైపు ప్రజలు వెళ్ళవద్దని అధికారులు ప్రజలను వాహనదారులను హెచ్చరించారు. శ్రీరాంసా గర్, కడెం, సమ్మక్కసారలక్క తుపాకులగూ డెం బ్యారేజీల గేట్లను అధికారులు పూర్తిగా ఎత్తివేసి దిగువ ప్రాంతానికి వరద నీరు విడు దల చేస్తున్నారు. దీనితో గోదావరి ఉధృతం గా ప్రవహిస్తున్నది. టేకులగూడెం వద్ద 163వ జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో తెలంగాణ ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. పోలీసులు ప్రమాద హెచ్చరికలు చేస్తూ బారికేడ్లు అడ్డం పెట్టారు. గోదావరి ప్రవాహంకు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరికొన్ని,కొం గలవాగు బ్రిడ్జిలు నీట మునిగాయి. దీంతో పలుగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీవద్ద 8,53,240క్యూ సెక్కుల నీరు 85గేట్లు ఎత్తి కిందికి వదులుతున్నారు. అన్నారం నుంచి 65గేట్లు ఎతినత మూడులక్షల 93వేల క్యూసెక్కులు కిందికి వదులుతున్నారు.

## భారీ ఎన్‌కౌంటర్

>> గాలింపు చర్యలు చేపట్టిన పోలీసు బలగాలకు మావోయిస్టు మృతదేహాలతో పాటు ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, నిత్యావసర వస్తువులు, కిట్ బ్యాగులు లభించాయి. ఈ ఎన్‌కౌంటర్‌పై బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ .. మృతులు పశ్చిమ బస్తర్ డివిజన్ దర్భా కమిటీకు చెందిన వారని, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో 303 రైఫిల్ ఎస్ఎల్ఆర్ బీజీఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్స్, 315 బోర్ రైఫిల్ భారీ మొత్తంలో ఆయుధ సంపత్తిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ 111 230 కార్బ్స్ యంగ్ ప్లాటూన్ సంయుక్త పోలీసులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ బాహాబాహీ

>> దిగారు.తాము వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందిస్తుండగా కాంగ్రెస్ శ్రేణులు మూకుమ్మడిగా వచ్చి దాడి చేశారని ఈ దాడిలో తమ కార్ల ధ్వంసం అయ్యాయని దీనికి కాంగ్రెస్ పార్టీ పూర్తి బాధ్యత వహించాలని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు.పరామర్శల పేరుతో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీపై అవాకులు చవాకులు పేలుస్తూ తమ కార్యకర్తలపై బీఆర్ఎస్ గుండాలు ఈ దాడులకు దిగారన్నారు.ఈ దాడితో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపి సునీల్‌దత్‌ను కలిసి బీఆర్ఎస్ బృందం మాజీ మంత్రి అజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మదన్‌లాల్‌లు, లింగాల కమల్‌రాజులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఖమ్మంలోని మమత జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గాయపడిన సంతోష్‌రెడ్డిని బీఆర్ఎస్ నేతలు పరామర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు బాహాబాహీలు తలపడటంతో ఖమ్మంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ఇక తెలంగాణ విద్యా కమిషన్

>> విద్యా కమిషన్‌లో ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు ఉంటారు. విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి కమిషన్‌కి సభ్య కార్యదర్శిగా కొనసాగుతారు. కమిషన్ పదవి కాలం రెండేళ్లపాటు కొనసాగుతుంది. కమిషన్ ఛైర్మన్‌తోపాటు, సభ్యులను త్వరలోనే నియమించనున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలను తీసుకురావాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా బోధనలు మార్పులు, అభ్యసనాల్లో మార్పులు, విద్యను నేర్చుకోవడంలో మార్పులు తీసుకురావడం ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. విద్య నేర్చుకోవడానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు రాబోయే తరాలకు ఉపయోగపడేలా విద్య ఉండేలా చూడాలని భావిస్తోంది. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్యా వరకు నాణ్యమైన విద్యను అందించేలా సమగ్రమైన విధానాన్ని రూపొందించనుంది. ప్రైమరీ స్కూల్స్‌లో ప్రీ ప్రైమరీని ప్రారంభించడం, పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించడంపై దృష్టి పెట్టడం, ఉన్నత విద్యలో ఉపాధి అవకాశాలకి ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి పెట్టనుంది. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేలా విద్యా ప్రమాణాలను అమలు చేయడం. ప్రాథమిక విద్యను ఉన్నత విద్య వరకు పునాది నైపుణ్యాలపై దృష్టి పెట్టడం. ఉపాధి అవకాశాలు కల్పించేలా కరికులమ్ రూపొందించడం తదితర వాటిపై కమిషన్ దృష్టి పెట్టి వాటిపై ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని ఉత్తర్వులో పేర్కొన్నారు.

**ఛైర్మన్‌గా ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి?**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్‌గా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌తోపాటు.. మాజీ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళి పేర్లను పరిశీలిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. వారితోపాటు మరో ముగ్గురు విద్యారంగ నిపుణులను లేదా ప్రొఫెసర్లను కమిషన్ సభ్యులుగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే కమిషన్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# వరద ముంపులో 17 మంది మృతి

>> 49 వేల మంది ఉన్నారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 10538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల 3039 మందిని రక్షించగలిగామన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇండ్లు పూర్తిగా దెబ్బ తినగా 600 ఇండ్ల వరకు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అయితే, ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరు చేయాలని పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్టులు, 166 ట్యాంకులు దెబ్బతిన్నాయని,13,342 జీవాలు మృతి చెందాయని వెల్లడించారు. బంగాళాఖాతంలో నాలుగు రోజుల క్రితం ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రంలో వర్షం,వరద బీభత్సం సృష్టించిన ఘటన నుంచి ఇంకా తేరుకోకముందే ఈనెల 5న మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈసారి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇది ఏర్పడనున్నదని తెలిపింది. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలపైనే ఉంటుందని,ఒడిశాపై స్వల్పంగానే ఉండొచ్చని రాడార్ ప్రెడిక్షన్‌కు అనుగుణంగా వాతావరణ శాస్త్రవేత్తలు అంచనా వేశారు. దీని కారణంగా ఈనెల 5వ తేదీ నుంచి మళ్లీ వర్షాలు విస్తారంగా కురుస్తాయని అలర్ట్ చేశారు. ఈ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితిని ఎదుర్కోవడానికైనా అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ సైతం అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది సెలవుల విషయంలో ఆలోచించాలని, ప్రజలకు సేవలందించడంపై ఫోకస్ పెట్టాలన్నారు.



మంగళవారం బ్రూనే ఎయిర్‌పోర్టులో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ప్రవాసభారతీయులు

# జాతీయ విపత్తు ప్రకటన సాధ్యంకాదు

>> కోరామన్నారు. ఇప్పటికే జూన్ 1వ తేదిన కేంద్రం రూ.208కోట్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో అకౌంట్ జనరల్ నివేదిక ప్రకారం తెలంగాణ ఎస్‌డిఆర్ఎఫ్ అకౌంట్‌లో రూ.1345.15కోట్లు ఉన్నాయన్నారు. వరదల కారణంగా మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రూ.4లక్షల నష్టపరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు 60శాతంపైబడిన వైకల్యానికి రూ.2.5లక్షలు, ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి వారాని కంటే ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉంటే రూ.16వేలు, వారం కంటే తక్కువగా ఉంటే రూ.5400 చొప్పున అందిస్తున్నారు. దుస్తులకు రూ.2500, వంట పాత్రలకు రూ.2500, పాడి,పశువులకు రూ.37500, గొర్రె,మేకలకు రూ.4000లు, ఎద్దుకు రూ.32000 చొప్పున కేంద్రం సాయం అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక సాయాన్ని బాధితులకు అందజేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంటు వ్యాధులు సోకకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. సెప్టెంబరు 17న ఈ సారి సైతం హైదరాబాద్ ముక్తి దివస్ పేరుతో అధికారిక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయన్నారు. తెలంగాణ గ్రామంలో మజ్లిస్‌కు భయపడి గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహించలేదన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని విమోచన వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ఈ సారి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9గంటలకు హైదరాబాద్ ముక్తిదివస్ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు.

# క్రమక్రమంగా పెరుగుతున్న గోదావరి

**ఎడతెరిపి లేకుండా గోదావరి ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు**

## అప్రమత్తమైన అధికార యంత్రాంగం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం మంగళవారం క్రమక్రమంగా పెరుగుతూ అర్ధరాత్రికి మొదటి ప్రమాద హెచ్చరికను చేరుకొయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. మహారాష్ట్రలోని నాందేడ్, లాతూర్, బీదర్, ఉస్మానాబాద్, వర్ధాని, తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాలలో విస్తారంగా వర్షాలు కురవడంతో గోదావరి ఉపనదులైన మంజీరా, పెన్‌గంగా నదుల నుంచి భారీగా గోదావరిలోకి వరద నీరు చేరుతుంది. అదేవిధంగా మంచిర్యాల వద్ద కడెం ప్రాజెక్టు, లక్ష్మీబ్యారేజీ, సరస్వతి బ్యారేజీ, మేడిగడ్డ ప్రాజెక్టులకు వరద నీరు భారీ స్థాయిలో చేరుకోవడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన గల గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. దీంతో భద్రాచలం వద్ద నిలకడగా ఉన్న గోదావరి మంగళవారం ఉదయం 28.3 అడుగులకు చేరుకొగా క్రమంగా పెరుగుతూ మంగళవారం రాత్రి 9 గంటలకు 40.50 అడుగులకు చేరింది. గోదావరి పరివాహక ప్రాంతాలలో పర్యటిస్తూ సిబ్బందికి, ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గోదావరి మరింత పెరిగే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజులు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. గోదావరి ముంపు గురయ్యే కాలనీలలో మోటార్లను సిద్ధం చేశారు. స్లూయిస్‌లు పటిష్ఠ పరచాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. భద్రాచలం పట్టణంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు ఐటిడిఏ పీఓ బి.రాహుల్ తెలియజేశారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని, అలాగే గ్రామాలలోని ప్రజ లు జిల్లా కలెక్టర్ కార్యాలయం భద్రాద్రికొత్తగూడెం 9392919743, భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743232444, 7981219425 వరదల కంట్రోల్ రూం నెంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
పాడ్యమి ఉ.9.47
ఉత్తర పూర్తి
వర్జ్యం ఉ.11.17-1.05
దు.ఉ.11.50-12.40
శుభసమయం : ఉ.6.00-7.00,
రా.10.00-11.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్షాఫలం

**మేషం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.

**వృషభం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. స్వల్ప ధనలాభం.

**మిథునం :** ముఖ్యమైన కార్యక్రమాలు సజావుగా పూర్తిచేస్తారు. ఆర్థిక ఇబ్బందులనుండి బయటపడతారు.

**కర్కాటకం :** అనుకోని ఉద్యోగ, విద్యావకాశాలు లభిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు.

**కన్య :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** సన్నిహితులను కలిసి మంచి, చెడు పంచుకుంటారు. వృత్తి-వ్యాపారాలు లాభిస్తాయి.

**వృశ్చికం :** వివాదాలకు దూరంగా వుండండి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మకరం :** ప్రముఖుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కుంభం :** ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి.

**మీనం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అధైర్యపడొద్దు

>> కాలనీవాసులు ఆయనకు విన్నవించారు. అనంతరం పండ్రిగూడెపల్లిలో మున్నేరు కరకట్ట తెగి ఇండ్లలోకి నీరు వచ్చి డబుల్‌బెడ్ రూమ్ కాలనీని సందర్శించారు. వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన పత్తిపాక రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు మనోధైర్యం కల్పించారు. కరకట్ట తెగి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి రూతులకు నేనున్నానంటూ అభయమిచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులను పంపించి ప్రాథమికంగా పంట నష్టం అంచనా వేసిన తరువాత పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. పండ్రిగూడెపల్లిలోని వరదకు కూలిపోయిన 132కెవి హై టెన్షన్ టవర్‌ను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మ త్తులు చేయాలని ఏడిఇ బాబునాయక్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు నిత్యావసర సరుకులను అందచేయాలని తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి కి సూచించారు. నీట మునిగిన పంట పొలాల వివరాలు నష్టం అంచనాలు వెంటనే తయారుచేసి ప్రాథమిక నివేదిక పంపించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పోట్ల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ముదిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బి ఇఎన్‌సి గణపతిరెడ్డి రాజీనామా

>> కాంగ్రెస్ సర్కార్ కూడా తొమ్మిదినెలలుగా అదే స్థానంలో కొనసాగించింది. రీజినల్ రింగ్‌రోడ్ బాధ్యతలు కూడా గణపతిరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రీజినల్ రింగ్‌రోడ్‌కు నెంబర్ కేటాయింపు, కేంద్రప్రభుత్వంతో సంప్రదింపుల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. గణపతిరెడ్డి ఇఎన్‌సిగా ఆర్‌అండ్‌బి పగ్గాలు పట్టుకొన్న సమయంలోనే కొత్త సెక్రటేరియట్, ప్రగతిభవన్, పోలీసుకమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లా కలెక్టరేట్లు, సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న అమరజ్యోతి, అంబేద్కర్ విగ్రహం,జిల్లాలలో మెడికల కాలేజీలు నిర్మించారు. వరంగల్ మల్టీసూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి హైదరాబాద్ టిమ్స్ ఆసుపత్రుల అంచనాలు పెంపుపై విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న కీలక దశలో గణపతిరెడ్డి రాజీనామా చేయడం పలు అనుమానాలకు కూడిన చర్చకు దారితీసింది.


**THE GOVERNMENT OF BODOLAND**
Results of 03/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 965164
2nd Prize Rs.7000/- 72304
3rd Prize Rs.3500/-
09012 17496 26907 33917 48461
51238 68728 79474 86617 92861
4th Prize Rs.200/-
0329 1613 1841 3699 5192
5604 7087 7432 8132 8783
5th Prize Rs.100/-
0282 2613 2949 4332 5898
6086 7133 7334 8341 8822
6th Prize Rs.50/-
0024 1964 4026 5037 6527 8284
0171 1968 4086 5052 6563 8360
0339 1988 4124 5094 6833 8389
0495 2056 4174 5144 6941 8563
0678 2430 4199 5382 7076 8573
0715 2521 4386 5449 7188 8752
0768 2731 4439 5629 7355 8778
0796 2798 4486 5780 7579 9065
1112 3044 4720 5922 7625 9409
1115 3047 4721 5981 7687 9601
1296 3137 4725 6032 7695 9621
1331 3374 4726 6059 7935 9745
1377 3666 4778 6077 8058 9753
1670 3702 4786 6144 8181 9791
1688 3706 4906 6192 8211 9921
1936 3859 4941 6483 8247
1951 3887 4952 6511 8270

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 448678
2nd Prize Rs.7000/- 05011
3rd Prize Rs.3500/-
00047 06243 08790 20618 30752
35340 41215 56731 64533 74736
4th Prize Rs.200/-
0566 1679 2617 2731 3525
4583 5666 6859 6896 9564
5th Prize Rs.100/-
0471 0953 2021 3013 5520
5946 6334 6503 7305 9396
6th Prize Rs.50/-
0023 2147 3686 5390 6488 8143
0090 2279 3743 5477 6495 8209
0233 2407 3823 5582 6652 8330
0336 2441 3853 5629 6666 8425
0341 2721 3873 5630 6760 8517
0517 2756 3969 5714 7084 8953
0673 2828 4228 5846 7151 9102
0847 3048 4440 5855 7237 9118
0916 3075 4568 5882 7622 9154
0990 3090 4759 5927 7767 9350
1143 3175 4760 6025 7848 9401
1327 3255 4779 6065 7876 9488
1525 3309 4806 6083 7948 9770
1761 3381 4936 6089 7969 9825
1926 3382 4939 6100 8001 9850
1990 3413 5080 6133 8003
2108 3536 5279 6258 8088

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 903729
2nd Prize Rs.7000/- 54558
3rd Prize Rs.3500/-
29548 31294 31910 36482 47134
51320 53273 81702 83104 85605
4th Prize Rs.200/-
0715 1771 2512 2601 4326
5731 6701 7177 8480 8637
5th Prize Rs.100/-
0231 1108 1151 1375 3026
3703 4007 7104 8121 8454
6th Prize Rs.50/-
0131 1421 2752 4438 5915 8201
0137 1550 2773 4515 6295 8376
0204 1625 2775 4566 6309 8392
0229 1637 3006 4640 6364 8441
0232 1656 3130 4716 6419 8860
0270 1760 3186 5052 6422 8866
0523 1781 3200 5152 6505 8880
0551 1894 3496 5260 6523 9016
0591 2081 3743 5262 6702 9058
0832 2278 3827 5640 6928 9171
0862 2353 3860 5713 7306 9186
1018 2582 3982 5740 7366 9260
1087 2587 4139 5750 7479 9481
1175 2595 4161 5753 7710 9482
1185 2596 4239 5767 7833 9716
1298 2609 4373 5801 7852
1326 2728 4432 5856 8088

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 469133
2nd Prize Rs.7000/- 04255
3rd Prize Rs.3500/-
28893 43114 65881 68974 69982
74692 74695 80895 88927 97895
4th Prize Rs.200/-
0003 1557 2263 2344 2492
3091 5961 6581 7524 9725
5th Prize Rs.100/-
0115 1726 1783 2828 3338
4432 4519 4990 8355 8790
6th Prize Rs.50/-
0092 1705 2830 4650 6040 8359
0225 1740 3012 4676 6082 8372
0501 1826 3054 4705 6152 8606
0527 1892 3115 4719 6264 8639
0669 2016 3149 4762 6433 8641
0694 2176 3402 4777 6493 8679
0850 2202 3508 4842 6516 9036
0886 2322 3582 4885 6968 9063
0940 2336 3996 4989 7103 9261
1025 2420 4012 5129 7319 9440
1136 2446 4039 5193 7343 9517
1172 2617 4109 5231 7442 9667
1180 2645 4383 5247 7509 9847
1243 2670 4442 5491 7538 9927
1320 2698 4524 5784 7753 9967
1492 2725 4562 5793 7776
1654 2816 4595 5856 7956

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 576599
2nd Prize Rs.7000/- 64695
3rd Prize Rs.3500/-
06213 27951 59332 64470 75430
84187 87040 96087 97149 98715
4th Prize Rs.200/-
0108 1837 2780 3562 4376
6863 7158 7705 9435 9581
5th Prize Rs.100/-
1851 2461 2541 2546 3107
5978 6115 7137 8611 9231
6th Prize Rs.50/-
0177 1876 3635 5100 6374 8163
0239 1897 3648 5267 6496 8195
0256 2086 3667 5274 6566 8594
0431 2158 3681 5291 6752 8598
0703 2169 3689 5314 6783 8701
0954 2297 3717 5341 6822 8713
0994 2316 3857 5429 6846 8882
1077 2317 3881 5440 6859 9150
1157 2379 3958 5443 6977 9218
1258 2469 4036 5512 7174 9240
1261 2495 4121 5571 7197 9299
1401 3328 4148 5807 7213 9384
1506 3426 4156 5865 7251 9403
1671 3503 4257 5918 7860 9454
1677 3564 4922 6010 7930 9647
1703 3583 4981 6083 7993
1839 3611 5078 6212 8160

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 885715
2nd Prize Rs.7000/- 74472
3rd Prize Rs.3500/-
01105 01255 09423 17853 27337
44830 49734 65187 65437 70614
4th Prize Rs.200/-
0023 0775 0922 1655 2000
2623 6805 6908 6972 7657
5th Prize Rs.100/-
2675 2991 3690 5061 5452
6311 6586 7205 7414 7953
6th Prize Rs.50/-
0321 1469 3847 5059 6435 8101
0421 1531 3923 5064 6452 8172
0438 1760 3956 5167 6686 8295
0460 2310 4022 5370 6747 8376
0546 2597 4195 5451 6868 8478
0572 2823 4211 5513 6970 8654
0615 2827 4264 5559 7033 8833
0623 2961 4288 5565 7216 8935
0631 2997 4299 5660 7288 9081
0907 3014 4600 5751 7291 9112
0950 3030 4660 5760 7373 9156
1134 3106 4673 6007 7537 9488
1170 3206 4692 6065 7725 9739
1280 3259 4877 6073 7779 9927
1392 3407 4959 6208 7802 9929
1395 3627 5012 6257 7807
1402 3676 5054 6300 8067

**THE GOVERNMENT OF BODOLAND**
Results of 03/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 661846
2nd Prize Rs.7000/- 38930
3rd Prize Rs.3500/-
28072 29490 33419 38511 44245
54627 65264 67539 74998 83563
4th Prize Rs.200/-
2102 2942 3064 3394 4403
4884 6107 6736 6853 8146
5th Prize Rs.100/-
0585 0622 1795 3005 3507
4296 5140 6573 8436 8497
6th Prize Rs.50/-
0025 2108 3411 5490 7242 9012
0034 2173 3622 5560 7253 9073
0153 2275 3723 5794 7287 9146
0373 2280 3741 5879 7461 9173
0473 2341 4016 6039 7512 9342
0547 2385 4199 6134 7547 9358
0761 2817 4462 6203 7744 9392
0764 2867 4553 6329 7879 9437
0778 2967 4687 6346 7888 9512
0822 3006 4692 6418 7893 9637
1162 3040 4809 6566 7931 9677
1176 3060 4967 6587 8134 9724
1194 3103 5150 6604 8465 9838
1663 3155 5216 6774 8635 9843
1779 3223 5241 6806 8771 9986
1783 3275 5270 6844 8928
1845 3327 5412 6994 8995

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 919347
2nd Prize Rs.7000/- 28566
3rd Prize Rs.3500/-
28257 28821 29304 34469 50075
67753 70830 81421 91073 94169
4th Prize Rs.200/-
0243 0939 1840 4434 6578
8058 8358 8812 9018 9254
5th Prize Rs.100/-
1272 1864 3396 3548 5468
5764 6564 7325 7447 8778
6th Prize Rs.50/-
0046 1843 3453 5396 6677 7912
0050 2137 3825 5474 6690 8063
0184 2154 3940 5720 6741 8254
0349 2191 4023 5825 6776 8292
0467 2219 4110 5960 6785 8528
0527 2383 4121 5972 6829 8691
0557 2470 4123 6120 7028 8772
0848 2499 4237 6133 7126 8897
1068 2529 4246 6138 7211 9006
1083 2670 4400 6162 7212 9044
1112 2887 4456 6223 7277 9322
1239 3046 4765 6266 7310 9559
1289 3182 4888 6423 7470 9637
1350 3210 5017 6440 7484 9845
1583 3272 5228 6547 7638 9987
1761 3360 5332 6557 7660
1769 3365 5390 6670 7726

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 884349
2nd Prize Rs.7000/- 81687
3rd Prize Rs.3500/-
01677 14098 14902 26729 42848
50937 57416 75451 86226 88911
4th Prize Rs.200/-
3512 3536 3558 4169 5146
5467 6786 7291 7482 9520
5th Prize Rs.100/-
0299 0431 0666 1795 2666
3138 3712 4265 8216 8693
6th Prize Rs.50/-
0063 1866 4253 5924 7775 9077
0173 2244 4353 5957 7881 9089
0271 2331 4449 6104 7899 9206
0501 2545 4615 6139 7947 9345
0506 2678 4633 6264 7953 9374
0537 2728 4655 6446 7968 9410
0618 2783 4777 6510 7979 9417
0671 2993 4836 6589 8029 9449
0705 3030 4958 6940 8058 9540
0735 3366 5115 7120 8060 9662
0786 3391 5160 7252 8150 9676
0845 3521 5228 7298 8163 9854
1063 3847 5312 7319 8390 9863
1405 3874 5360 7440 8407 9884
1416 3897 5529 7490 8459 9891
1562 4059 5700 7621 8632
1654 4141 5824 7706 8835

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 638884
2nd Prize Rs.7000/- 62596
3rd Prize Rs.3500/-
16833 27907 38638 49443 51281
62235 73512 84213 95156 95602
4th Prize Rs.200/-
0639 1232 2321 6536 7145
7188 7329 7979 8860 9824
5th Prize Rs.100/-
0332 1811 2041 3502 4147
4190 4902 7133 9062 9662
6th Prize Rs.50/-
0243 1412 3469 4821 6462 8208
0386 1424 3568 4843 6676 8226
0465 1547 3580 4982 6690 8518
0528 1601 3606 5132 6747 8603
0530 1731 3608 5140 6827 9122
0612 1880 3783 5244 6939 9133
0706 2010 3833 5316 6998 9189
1077 2064 3884 5411 7123 9193
1123 2214 3951 5511 7142 9659
1132 2394 3980 5584 7410 9686
1140 2547 3988 5720 7490 9713
1160 2665 4050 5809 7528 9763
1246 2749 4220 6017 7799 9839
1289 2941 4346 6243 7942 9849
1315 2972 4538 6295 8161 9872
1344 3190 4716 6306 8165
1380 3250 4800 6424 8175

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 494528
2nd Prize Rs.7000/- 83924
3rd Prize Rs.3500/-
15445 26264 37330 37906 48481
59267 61499 72154 72652 83246
4th Prize Rs.200/-
0874 1235 1320 1684 3229
3618 4459 7336 8233 8747
5th Prize Rs.100/-
1302 3155 3652 3753 4477
4550 6170 7323 8447 9458
6th Prize Rs.50/-
0090 1695 4246 5560 7139 8678
0164 1954 4314 5564 7148 8859
0287 2009 4371 5742 7211 8869
0316 2036 4451 5808 7348 8924
0399 2164 4475 5812 7630 8976
0468 2310 4493 6047 7934 9015
0618 2371 4763 6119 7951 9331
0749 3069 4797 6191 7969 9352
0765 3076 5094 6234 8010 9598
0824 3163 5138 6257 8331 9642
0886 3294 5158 6430 8351 9666
0924 3594 5186 6492 8459 9751
0947 3674 5314 6578 8487 9755
0995 3950 5474 6711 8489 9843
1044 4002 5476 6762 8549 9915
1329 4232 5489 6916 8614
1598 4245 5552 7036 8639

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 135706
2nd Prize Rs.7000/- 21858
3rd Prize Rs.3500/-
12601 15160 23108 24220 46551
55499 58434 71904 80981 82340
4th Prize Rs.200/-
0527 2962 4411 4684 6073
7238 8163 8936 9270 9336
5th Prize Rs.100/-
0190 1155 2458 3084 3399
6054 6674 7318 9239 9934
6th Prize Rs.50/-
0365 2206 4127 5771 7384 8999
0532 2305 4344 5859 7447 9030
0680 2465 4541 6074 7492 9093
0776 2625 4586 6101 7661 9175
0803 2789 4834 6241 8013 9229
1124 2806 5056 6439 8017 9311
1150 2819 5114 6645 8128 9384
1196 2863 5222 6722 8134 9401
1203 2886 5260 6778 8283 9623
1397 3018 5312 6791 8395 9757
1533 3416 5315 7032 8506 9780
1596 3580 5326 7083 8590 9801
1651 3667 5446 7107 8594 9863
1721 3853 5578 7233 8622 9908
1861 3877 5623 7320 8630 9946
2019 4111 5673 7365 8664
2099 4113 5760 7373 8898

# వరదల్లో చిక్కుకున్న చెంచు గిరిజనులను రక్షించిన పోలీసులకు డిజిపి అభినందన

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు పొంగిపొర్లిన డిండి నది ప్రవాహంలో చిక్కుకున్న పది మంది చెంచు గిరిజనులను రక్షిం చిన నాగర్ కర్నూలు, నల్లగొండ జిల్లా పోలీసులను డిజిపి జితేందర్ అభినందించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిండి మండల ం గోనబోయినపల్లి గ్రామంలో వరదల్లో చిక్కుకున్న పది మంది చెంచులను రెండు జిల్లాల పోలీసులు అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని ధైర్యంగా వె ళ్లి రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలించి వైద్య సేవలు అందించి, అవసరమైన వస్తువులు అందించడాన్ని డిజిపి కొనియాడారు. కుండపోత వర్షాల కారణంగా రాష్ట్రంలో అనేకచోట్ల పౌరులు చిక్కుకు పోయారని, పలుచోట్ల పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సమన్వయం చేసుకుని బాధితులను రక్షించారని డిజిపి తెలిపారు. రాష్ట్రంలో ఇంకా వర్షాలు తగ్గుముఖం పట్టనందున జిల్లాల పోలీసు యంత్రాంగాలు నిరంతరం అప్రమత్తంగా వుండాలని, ఎక్కడైనా బాధితులు వుంటే వారిని రక్షించేందుకు సిద్ధం గా వుండాలని డిజిపి సూచించారు.

**మెదక్ క్యూఆర్‌టి సిబ్బందికి డిజిపి అభినందన**

కాగా మెదక్ జిల్లా టెక్మాల్ మండలం గుండు వాగులో వరదల్లో చిక్కుకుని కొట్టుకుపోతున్న నందు అనే వ్యక్తిని అక్కడే విధుల్లో వున్న క్విక్ రెస్పాన్స్ టీం (క్యూఆర్ టి)తో పాటు స్థానిక యువకులు ధైర్యం చేసి కాపాడడాన్ని కూడా డిజిపి అభినందించారు. మంగళవారం ఉదయం ఈ ఘటన జరగగా వెంటనే పోలీసులు స్థానికులతో కలిసి బాధితుడిని రక్షించారని డిజిపి తెలిపార్చుంచారని డిజిపి తెలిపారు.

### అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లండి..

# కేంద్రాన్ని నిలదీద్దాం

### ప్రభుత్వానికి మాజీమంత్రి హరీశ్‌రావు సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** తెలంగాణలో భారీ వర్షాలు,వరదల కారణంగా భారీగా ఆస్తి,ప్రాణ నష్టం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అందరం కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని సాయంపై నిలదీద్దామని సూచించారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో బిఆర్‌ఎస్ నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ వర్షాలు,వరదలతో 30 మంది చనిపోతే రాష్ట్ర ప్రభుత్వం 15 అని చెబుతోందని మండిపడ్డారు. చనిపోయిన వారి సంఖ్యను కూడా తక్కువ చూపిస్తోన్నారని ఆరోపించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల సాగర్ ఎడమ కాలువకు గండి పడిందన్నారు. వేలాదిఎకరాలు నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులు కన్నీరుమున్నీరు అవుతు న్నార న్నారు. నితావస రాలు, వివిధ డాక్యు మెంట్లు,పుస్తకాలు కొట్టుకు పోయాయని తెలిపారు. వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, కేంద్రం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఎందు కు పంపించలేదో చెప్పాలని నిల దీశారు. రాష్ట్రాన్ని ఆదుకోవడం కేంద్రం విఫలమైందని విమర్శిం చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఖమ్మం, మహబూ బాబాద్ ప్రజలు బలయ్యారని పేర్కొన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 25లక్షల పరి హారం ప్రకటించాలని డి మాండ్ చేశారు. నష్టపోయిన వారికి తక్షణమే రూ. 2లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షం తగ్గి రెండు రోజులు అయినా విద్యుత్ సరఫరా పున రుద్ధరించలేద న్నారు. మంచినీరు, ఆహారం కూడా సరఫరా చేయ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (TGIRD)
రాజేంద్రనగర్, హైదరాబాద్-500 030

TGIRD వద్ద "కేటరింగ్ సర్వీస్ ఏర్పాటు"కు ఇ-టెండర్ ప్రకటన
వివరాలకు దయచేసి సంప్రదించండి:
040-24015337/5959/4027
www.tgird.telangana.gov.in దర్శించండి
టెండర్ ID: 540685 ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై.
సం/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి
DIPR.No.3665-PP/CL/Advt/1/2024-25, తేది: 03.09.2024



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD
O.A. No. 124 of 2024

ICICI BANK LIMITED ...Applicant
AND
AMBA BHAVANI HOTEL AND ANOTHER ...Defendant(s)

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. AMBA Bhavani Hotels
Rep. by its Proprietor, Mr. Dilip Kattam, 3-4-47/B, Usha Mallapudi Road, Kukatpally, Hyderabad-500054, Telangana State.
...Defendant No. 1
2. Mr. Dilip Kattam,
S/o. Kattam Thirupathi,
Age : 30 years, Occ : Business,
3-4-47/B, Usha Mallapudi Road, Kukatpally, Hyderabad- 500054, Telangana State.
...Defendant No. 2

Please take the summons in the above OA/124/2024 filed by the Applicant for Recovery of money of Rs. 33,08,656.81Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA", Telugu Daily, Hyderabad District Edition newspaper and posted the matter to 03.10.2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 03.10.2024 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 22nd day of August, 2024.

(By order of the Court)
Asst Registrar.
Debts Recovery Tribunal-II,
Hyderabad.


# అమీన్‌పూర్‌లో అక్రమ కట్టడాలు కూల్చివేత

### ఐలాపూర్ తండాలో 20 ఎకరాల్లో ఫ్లాట్ హద్దురాళ్లను తొలగించిన అధికారులు

### 20 ఎకరాల భూమి స్వాధీనం

### ఫ్యూజన్ ఇంటర్నేషనల్ ఆవరణలో నిర్మాణాల తొలగింపు

### హైడ్రా ఆదేశాల మేరకే కూల్చివేశామన్న రెవెన్యూ అధికారులు




**అమీన్‌పూర్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారులో అక్రమాల కూల్చివేతల పర్వం కొనసాగు తుంది. హైడ్రా బిల్డర్లకు, నాయకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంటే మరోవైపు రెవెన్యూ అధికారులు సైతం కూల్చివేతలు చేపట్టడం జరుగుతుంది. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ తండాలోని సర్వే నెంబర్ 119లో 20 ఎకరాల ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్థానికుల ఫిర్యాదుతో మంగళవారం హైడ్రా ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న రెవెనూనయ అధికారులు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ తండాలో సర్వే నెంబర్ 119లో గుర్తు తెలియని వ్యక్తులు 20 ఎకరాల భూమిలో నిర్మించిన కట్టడం, ప్లాట్లకు ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను పోలీసుల సహకారంతో తహశీల్దార్ రాధా ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తొలగించడం జరిగింది. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం మున్సిపల్ పరిధిలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సర్వే నెంబర్ 462లో ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమన్యాం 17 గుంటలు ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించి పోలీస్ పహారాలో భారీ బందోబస్తు మధ్య స్కూల్ ఆవరణలో జేసీబీలతో కూల్చివేతలు చేపట్టారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ దుకాణ సముదాయం కూల్చడానికి ప్రయత్నించడంతో కొద్దిపాటిగా అధికారులు, మున్సిపల్ చైర్మన్‌కు వాగ్వాధం చోటుచేసుకుంది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అధికారులు ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా కూల్చివేత్తలు చేపట్టారు.

**అక్రమ కట్టడాల కూల్చివేత నిరంతరం ప్రక్రియ.. తహశీల్దార్ రాధ**

అక్రమ కట్టడాల కూల్చివేత నిరంతర ప్రక్రియ అని మండల తహశీల్దార్ రాధా తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాధ మాట్లాడుతూ స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రా సూచనలతో పోలీసుల సహకారంతో ఐలాపూర్ తండాలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించడం జరిగిందని ఆమె తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 462 సర్వే నెంబర్‌లో 2 ఎకరాల 16 గుంటల పంపామని తెలిపారు.

38 గుంటల్లో 17 గుంటలు ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్ కబ్జా చేసినట్లు గుర్తించి కూల్చివేత చేపట్టామని, అదేవిధంగా దుకాణ సముదాయాలు నిర్మించడం జరిగిందని, వాటిని పూర్తిగా కూల్చివేసి ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తహశీల్దార్ చెప్పుకొచ్చారు.

స్థానిక ఫిర్యాదు మేరకు తమ దృష్టికి, హైడ్రా దృష్టికి రావడంతో సర్వే చేయించి ప్రభుత్వ భూమిగా గుర్తించి కూల్చివేయడం జరిగిందని తెలిపారు. అమీన్‌పూర్ మండలంలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండటంతో వాటి మీద దృష్టి పెట్టి సర్వే చేయించి ప్రభుత్వ భూమి అని నిర్ధారణకు వచ్చిన తరువాతనే కూల్చివేతలు చేపడ తామని, ఎఫ్‌డీఎల్, బఫర్ విలువైన భూమి లో 38 గుంటల భూమిలో నిర్మా ణాలు చేపట్టా రని, ఏడీ ఆదే శాల మేరకే సర్వే చేసి 38 గుం టలు కబ్జా అయి నట్లు గుర్తించి ఏడీకి నివేదిక జోన్‌లో ఇరిగేషన్ అధికారులు గుర్తించడం జరుగుతుందని, త్వరలో వాటిపై చర్యలు ఉంటాయనఇ తెలిపారు. కూల్చివేతలు నిరంతర ప్రక్రియ అని, ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కడితే ఉపేక్షించేది లేదని, ఖచ్చితంగా వాటిమీద చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు.

ఈ కూల్చివేతల్లో నియోజకవర్గానికి సంబంధించిన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొన్నారు.


STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED
3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad-500063
Contact No. : 040-23295940, Email Id: stars.mpcsl@starsmcsl.in (Regd. No. MSCS/CR/940/2014)

NOTICE

THE 11TH ANNUAL GENERAL MEETING OF THE MEMBERS OF STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED IS SCHEDULED TO BE HELD ON 27TH DAY OF SEPTEMBER, 2024 ON FRIDAY AT 11:00 A.M. AT ITS REGISTERED OFFICE.

AGENDA
1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2023-24.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2023-24.
4. To consider and approve the Audit Compliance Report.
5. To consider and approve the disposal of net profit.
6. To consider and approve the creation of specific reserve and other funds and their actual utilization.
7. To consider and approve the annual budget for the Financial Year 2025-26.
8. To consider and approve the annual action plan for the Financial Year 2025-26.
9. To apprise the list of employees who are relatives of members of the Board or of the Managing Director, if any.
10. To consider and approve the amendments of Bye-Laws, due to the MSCS (Amendment), Act 2023.
11. To apprise the formulation of Code of Conduct for the members of the Board.
12. To apprise the members about the re-conduct of elections of Board by Cooperative Election Authority.
13. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2024-25.
14. To brief the members about the status of payment made through "CRCS Sahara Refund" Portal, till 31.03.2024, in compliance to the order of Hon'ble Supreme Court Dated-29.03.2023.
15. Any other item, if any, with the permission of Chairman.

Place : Hyderabad
Date : 29th August, 2024
By order of the Board
For Stars Multipurpose Co-operative Society Limited
Managing Director

Note :
In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 12:00 p.m. on the same day i.e. 27/09/2024 and that no quorum shall be necessary in the adjourned meeting.


# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిఎం

### మృతి చెందిన అశ్విని సోదరుడికి ఉద్యోగం

### కుటుంబానికి ఇల్లు, ఆర్థికంగా చేయూత

### కుటుంబానికి అండగా ప్రభుత్వం: సిఎం రేవంత్‌రెడ్డి



యువ సైంటిస్ట్ అశ్విని, తండ్రి మోతీలాల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి తదితరులు

**కారేపల్లి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మృతి చెందిన యువ సైంటిస్ట్ అశ్విని సోదరుడికి ఉద్యోగం కుటుంబానికి ఇల్లు సమకూరుస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి అన్నారు ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గంగారాం తండాలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలపురుషోత్తయగూడెం సమీపంలోని ఆకేరువాగు మృతులైన అశ్విని కుటుంబమాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. యువ శాస్త్రవేత్త అశ్విని ఆమే తండ్రి మోతిలాల్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా కల్పించారు. దశదిన కర్మ అనంతరం సీఎంఒ కార్యాలయానికి రావాలని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు ప్రభుత్వం తరఫున అందాల్సిన సహాయ సహకారాలు ఉంటాయన్నారు అశ్విని శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సంస్థ నుండి సంబంధిత పత్రాలను తీసుకోరావాలని వాటిని పరిశీలించిన తర్వాత అందుకు సమానమైన ఉద్యోగాన్ని కుటుంబంలో ఒకరికి అందించేందుకు ప్రభుత్వం పరిశీలన చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనకు విచారణ వ్యక్తం చేస్తున్నానని ప్రభుత్వపరంగా ప్రమాద బాధితులకు అందించే సహాయాన్ని త్వరితగతిన కుటుంబానికి అందజేస్తామని తెలిపారు ఈ కార్య క్రమంలో రాష్ట్ర సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా, ఇల్లందు, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య, రామచంద్రనాయక్, మహ బూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ప్రభుత్వ సలహాదారు, వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

(12-09-24) బాన్స్‌వాడా - బస్ స్టాండ్; PCV9SGL8337701, 8344794, 8413242, 8520023. గజ్వేల్ - పీడ్బ్రేడ్; PEJ6SGL8185425, 8223780, 8311777, 8325521, 8359405, 8388549, 8395885, 8439770, 8520297. హుస్నాబాద్ - అక్కన్నపేట్ చౌరాస్తా; P59MSGL8133505, 8144655, 8187113, 8210618, 8291807, 8488656. ఖమ్మం - గాంధి చౌక్; PB54SGL8198989, 8246372, 8331022, 8343710, 8412272. కోరుట్ల; PV44SGL8203464, 8224738, 8247129, 8354039, 8380102, 8461968, 8473064. కొత్తగూడెం - మధుర బస్తి; P7B6SGL7019689, 7720544, 8235094, 8325929, 8425059. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL8217309, 8333029, 8490095. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL8308314, 8332213, 8521778. నల్గొండ; P558SGL8287011. పట్టన్‌చెరు; PY29SGL8325763, 8447476. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL8264506, 8472138. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL8278039, 8368084. వరంగల్ - సూబేదారీ; PB55SGL8188736, 8198275, 8199838, 8224916, 8251765, 8252052, 8365733, 8518549. (13-09-24) ఆర్మూర్ - అంబేద్కర్ చౌరాస్తా; PB56SGL8323907, 8334278, 8440562, 8475742, 8516597. చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా; P56MSGL8320792, 8490081. ఇబ్రాహింపట్నం; P19WSGL8198660, 8203353, 8379322, 8396838, 8477274, 8494772. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL8197574, 8216814, 8247090, 8353222, 8395491, 8421481, 8423908, 8449106, 8474456, 8506575. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; P23DSGL7864235, 8238433, 8251732, 8371345, 8410790, 8449286, 8464464, 8461708, 8490348, 8513165. నిజామాబాద్ - వినాయక్ నగర్; PCX5SGL8215960, 8227386, 8236221, 8298535, 8302722, 8313660, 8335540, 8382473, 8408430, 8450434, 8462812, 8477369, 8487705, 8519105. పెద్దపల్లి - సుభాష్ నగర్; PZ33SGL8186184, 8269030, 8337941, 8365641, 8393846. శంషాబాద్; PY30SGL8202488, 8203894, 8202707, 8237946, 8380620, 8492180, 8501751. వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL7899576, 8190689, 8410935, 8406273, 8449922. యెల్లందు - బుగ్గ వాగు; P20QSGL8225201, 8261357, 8268808, 8275577, 8356223, 8396436. జహీరాబాద్ - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PER4SGL8382233, 8454082, 8479949, 8493744, 8502742. (14-09-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL8183469, 8246809, 8311989, 8341631, 8435947, 8456512, 8463569, 8462152, 8476926. భోంగీర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL8325032, 8411449, 8505067, 8513462. NAGAR; గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL8214888, 8236748, 8266128, 8386308, 8506432. జగిత్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL8184159, 8203622, 8242895, 8371482, 8380750, 8385585. జనగాం - బాలాజీ నగర్; PCW7SGL8248231, 8293011. సత్తుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL7771433, 8215656, 8216053, 8213948, 8334250, 8369084, 8441393, 8452071, 8459977, 8489719, 8503588. (17-09-24) హాలియా - దేవరకొండ మైన్ రోడ్; P96USGL8189260, 8198551, 8214851, 8247498, 8338264, 8381909, 8415200, 8415792, 8428891, 8464397, 8493415, 8519036. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL8191546, 8204229, 8241287, 8277421, 8288130, 8336484, 8373269, 8369286, 8385710, 8384689, 8429551, 8449480, 8464661, 8473267, 8492762. (18-09-24) కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; PCW8SGL8197232, 8225964, 8263757, 8275903, 8324588, 8320386, 8347173, 8414315, 8478828. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7789210, 7940575, 8160722, 8167487, 8227828, 8236791, 8323463, 8325345, 8382580, 8382957, 8381520, 8410695, 8409349, 8449167, 8447672, 8494205. మిర్యాలగూడ; P7B7SGL7772667, 8158580, 8185594, 8199727, 8269010, 8263897, 8309182, 8314651, 8380722, 8423325, 8505107. నాగర్‌కర్నూల్; P21DSGL8184683, 8202483, 8352301, 8356328, 8472526. నిజామాబాద్ - కపిల హోటెల్ రోడ్; PB94SGL8241130, 8249319, 8356288, 8466424, 8477198, 8518808. సదాశివపేట్ - రాచయ్య నగర్; P91HSGL7888320, 8211115, 8221927, 8250192, 8268500, 8307877, 8335522, 8347171, 8345128, 8346390, 8355412, 8448223, 8478997, 8513007. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PU57SGL8227343, 8269922, 8267731, 8301989, 8333068, 8409974, 8466997, 8515527. (19-09-24) భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PEK5SGL8186543, 8237124, 8289163, 8424527, 8441327, 8447973. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL8188903, 8240170, 8250095, 8356224, 8385649, 8437691, 8451082, 8465598. సంగారెడ్డి; P4D3SGL7991338, 8202009, 8223038, 8322578, 8324079, 8337176, 8332761, 8365765, 8408108, 8469797, 8517813. సిరిసిల్ల - మైన్ రోడ్; PB66SGL8215931, 8266176, 8286393, 8334869, 8358632, 8386799, 8399089, 8434917, 8464358, 8460627, 8475501, 8488095, 8505796. (20-09-24) భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; PEJ7SGL7832213, 8077733, 8186641, 8213474, 8298994, 8307732, 8346802, 8344662, 8354207, 8367887, 8368288, 8412305, 8449538, 8464123, 8474477, 8486916, 8517035. గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL7464924, 7540154, 7626975, 7659936, 7731185, 7794375, 7969240, 8022736, 8055454, 8192907, 8253478, 8265782, 8263029, 8292017, 8300869, 8342292, 8343439, 8386132, 8406466, 8427711, 8435845, 8463570, 8494277, 8501895, 8507236. మెట్‌పల్లి - మేన్ రోడ్; PEF7SGL8265728, 8265044. సహదేవ్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; PCX7SGL7794617, 7806925, 7800774, 8203826, 8236167, 8249064, 8249345, 8265700, 8396070, 8410584, 8479524, 8520640. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL7728444, 7956787, 7980232, 8118793, 8235483, 8268521, 8338437, 8335259, 8428364, 8438771, 8491442. (21-09-24) భూపాలపల్లి - మైన్ రోడ్; PCW2SGL8242062, 8241333, 8237807, 8279401, 8289404, 8421856, 8421429, 8421862, 8452204, 8461869, 8462430, 8493103, 8515755. కామరెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL7993294, 8192813, 8193526, 8203325, 8203734, 8237052, 8246515, 8249045, 8270021, 8264138, 8291348, 8300954, 8310899, 8307936, 8338213, 8330465, 8329866, 8342978, 8352567, 8354067, 8358488, 8372981, 8366936, 8381535, 8399797, 8394241, 8414734, 8422926, 8424883, 8422441, 8427077, 8453321, 8453593, 8453922, 8489311, 8504403, 8516260.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# మోమిన్‌పేటలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పర్యటన

### నష్టపోయినవారిని అన్నివిధాలుగా ఆదుకుంటాం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలంలో రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పర్యటించారు. కాసులాబాద్ చెరువు వాగుపై ఉన్న బ్రిడ్జిని, మల్‌రెడ్డి గూడలో కూలిన ఇంటిని పరిశీలించారు. రామనాథ గూడ పల్లిలో నీటితో నిండిన రైల్వే అండర్ బ్రిడ్జిని, పొలాలకు వెళ్లే రోడ్డును, వెలిచాల్ గ్రామంలో కూలిన ఇంటిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పరిశీలించారు. గ్రామస్థులు, రైతులు, మహిళలతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...తుఫాను ప్రభావంతో రెండు రోజులు కురిసిన వర్షాలకు రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని, వికారాబాద్ జిల్లాలో తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో నష్టం జరిగిందని అదృష్టవశాత్తు వికారాబాద్ నియోజకవర్గంలో ఆస్థి, ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. వర్ష ప్రభావంతో కేవలం ఆరు ఇండ్లో కూలీపోయాయి.

వాటిని అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని ప్రభుత్వ పరంగా కూలిపోయిన ఒక్కో ఇంటికి రూ. 3లక్షల చెక్కులను అందజేస్తామని అన్నారు. నాలుగు పశువులు చనిపోయినట్లు వెటర్నరీ అధికారులకు సమాచారం వచ్చింది. నష్టపోయిన యజ మానులకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఇవ్వడం జరుగు తుంది. స్వల్ప నష్టం జరిగిన గ్రామాల పరిధిలో స్వయంగా పర్యటించి ప్రజలతో మాట్లాడాను అన్నారు. రామనాథగుడి పల్లి, మల్ రెడ్డి గూడ ,గోవిందాపురం గ్రామాల పరిధిలో రైల్వే అండర్ బ్రిడ్జి ,పొలాలకు వెళ్లే రోడ్లపై వర్షం నీరు నిల్వకుండా వాగులపై కత్వల సమస్యను రెండు మూడు నెలలలో పరిష్కారిస్తామని భవిష్యత్తులో ప్రజలకు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గత రెండు రోజులుగా సిఎం రేవంత్ రెడ్డి వర్షాలకు దెబ్బతిన్న సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులు కూడా వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటిస్తూ స్వయంగా సహాయక చర్యలలో పాల్గొంటున్నా రన్నారు. రాష్ట్రంలో వర్షాలతో నష్టపోయిన ప్రజలను, రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డిఒ వాసుచంద్ర, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తుఫాను ప్రభావ ప్రాంతాల్లో పర్యటిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్


హోమి భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్
టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్
జాతీయ స్థాయి ఒలింపియాడ్ ప్రోగ్రామ్ 2024-2025
ఖగోళశాస్త్రం, జీవశాస్త్రం, రసాయనశాస్త్రం, భౌతికశాస్త్రం జూనియర్ సైన్స్‌లో

ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొనే ఆసక్తిగల విద్యార్థులు అందరూ ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT)చే నవంబరు 23 మరియు 24, 2024న నిర్వహించబడే సంబంధిత నేషనల్ స్టాండర్డ్ పరీక్షలు (NSEs) (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు) కరెస్పాండింగ్‌లో తప్పక హాజరు కావలెను.
2025 యొక్క అంతర్జాతీయ ఒలింపియాడ్స్ కరెస్పాండింగ్‌లో పాల్గొనడానికి NSEలో అర్హత పొందడం మొదటి మెట్టు అయి ఉన్నది.
ప్రవేశం కొరకు:
NSEs: https://www.iapt.org.in (ఆగస్టు 21-సెప్టెంబరు 14, 2024)
మరిన్ని ఎక్కువ వివరాలకు: https://olympiads.hbcse.tifr.res.in
https://www.iapt.org.in
CBC 48143/12/0006/2425


# బిఆర్‌ఎస్ మాజీ ఎంపి నామాకు ఇడి కోర్టు ఝులక్

### ఇడి ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం

### జార్ఖండ్‌లో రూ. 1000 కోట్ల రోడ్డు నిర్మాణ పనుల్లో గోల్‌మాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ మాజీ ఎంపి నామా నాగేశ్వర రావుకు నాంపల్లిలోని ఈడీ కోర్టు ఝులక్ ఇచ్చింది. ఝూర్ఖండ్ రాష్ట్రంలో రోడ్డు ని ర్మాణ పనుల్లో జరిగిన భారీ అవకతవకలకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను నాంపల్లిలోని ఈడీ కోర్టు పరిగణలోకి తీసుకుంది. హైదరాబాద్ ఈడీ జోనల్ అధికారులు ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఝూర్ఖండ్‌లోని రాంచి ప్రాంతంలో రహదారి నిర్మాణం కోసం రాంచి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, మధుకాన్ ప్రాజెక్ట్స్ సంస్థలు పలు జాతీయ బ్యాంకుల నుంచి 1064 కోట్ల రూపాయల రుణం తీసుకున్నాయి. అయితే ఈ నిధులను రాంచి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, మధుకాన్ ప్రాజెక్ట్స్ సంస్థలు పక్కదారి పట్టించాయని సిబిఐ, ఈడీ తే ల్చాయి. ఈ రెండు కంపెనీలు మాజీ ఎంపి నామా నాగేశ్వరరావుకు చెందినవి. రాంచి నుంచి జంషెడ్‌పూర్‌ల మధ్య నాలుగు లేన్ల హైవే నిర్మాణం బ్యాంకుల నుంచి రాంచి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, మధుకాన్ ప్రాజెక్ట్స్ సంస్థలు రుణంగా పొందాయి. రహదారి నిర్మాణం కోసం జాతీయ బ్యాం కుల నుంచి రూ. 1,040 కోట్ల పూర్తి రుణం పొంది తన షెల్ కంపెనీలకు నామా నాగేశ్వరరావు మళ్లించారని ఇడి, సిబిఐ తేల్చాయి. రూ. 365.78 కోట్ల మనీలాం డరింగ్ ద్వారా మళ్లించినట్లు తేల్చాయి. రాంచి నుంచి జంషెడ్‌పూర్‌ల మధ్య నాలుగు లేన్ల హైవే నిర్మా ణం ఆగి పోయింది. గతంలో మధుకాన్ కంపెనీతోపాటు నామా ఇతర సంస్థలపై సోదాలు నిర్వహించి 34 లక్షల రూపా యల నగదుతోపాటు 105 ఆస్తులను జప్తు చేసింది. మధుకాన్‌కు చెందిన రూ. 96.21 కోట్లను జప్తు చేసింది.

వార్త

ఇరవైయేళ్ల వయసునుంచే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.

-థామస్ ఫుల్లర్

# విస్తరిస్తున్న అవయవ వ్యాపారం!

ఆశయం జీవితానికి విలువ నేర్పుతుంది. ఆశ ఆటపట్టిస్తుంది. అదే ఆశ మరో ఆడుగు ముందుకువేసి అత్యాశగా మారి దురాశగా రూపాంతరంచెందితే సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుంది. కష్టపడకుండా తెల్లవారేసరికి లక్ష్మీపుత్రులు కావాలనే దురాశతో కొందరు చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. ఈ డబ్బు సంపాదనలో మంచి, చెడు ఆలోచించడం లేదు. ఏమైనా డబ్బు సంపాదించాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఇది అదిఅని కాదు ఎక్కడబడితే అక్కడ డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు చేయరాని, చేయకూడని పనులు చేయడానికి వెనుకాడడంలేదు. మానవ అవయవాలు, జీవితాలతో వ్యాపారం చేసే దుస్సంప్రదాయానికి తెగపడుతున్నారు. ఈ డబ్బు సంపాదన ఆరాటంలో రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఏకంగా ఇన్సూరెన్స్ చేయించి ఆ తర్వాత వ్యక్తులను హతమార్చి డబ్బు ఖాజేసే కార్యక్రమం గూర్చివింటుంటే ఆవేదన కల్గుతుంది. అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడుతున్నారు. కేసులు నమోదవుతున్నా ఇవేమీ వాటిని ఆపలేకపోతున్నాయి. మనుషుల ప్రాణాలు అత్యంత కిరాతకంగా తీసిదాన్ని డబ్బుగా మార్చుకోవడం కంటే మరొకటి ఉండదేమో. ఇక మానవ అవయవాల వ్యాపారం కూడా తెలంగాణలోఅటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతున్నాయి. అప్పుడప్పుడు ఈ వ్యవహారం పోలీసుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన చర్యలు తీసుకొని చరమగీతం పాడలేకపోతున్నారు. ఎందరో అమాయకులు ముఖ్యంగా యువకులు బలైపోతున్నారు. శ్రీలంక రాజధాని కొలంబో కేంద్రంగా ఈ రాకెట్ కొనసాగుతున్న విషయం గతంలో బయటపడింది. విజయవాడ ప్రాంతంలో కూడా మరొక ముఠా పోలీసులు పట్టుకున్నారు. రోగికి అవసరమైన కిడ్నీ ఇచ్చే దాతలను రోగికి దగ్గర బంధువులు అంటూ నకిలీపత్రాలు సృష్టించి సంబంధిత అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి కిడ్నీలు అమ్మే ఇద్దరు వ్యక్తులను గతంలో పోలీసులు పట్టుకున్నారు. తాజాగా వెలుగుచూసిన అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన ఒక వైద్యుడుగా కేరళ పోలీసులు గుర్తించారు. కొచ్చి విమానాశ్రయంలో పట్టుబడిన సబిత్ నాసిర్ ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం హైదరాబాద్‌కు చెందిన ముగ్గురి ముఠా ఈ కిడ్నీవ్యాపారంలో పాలుపంచుకోగా అందులో ఒక వైద్యుడు ఉన్నట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. అటు కర్ణాటక ఇటు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పేద యువకులను ఇరాన్‌కు తీసుకువెళ్లి అక్కడవారి కిడ్నీలను అమ్ముతున్నారు. ముఖ్యంగా డబ్బు అవసరం ఉన్న పేదయువ కులను గుర్తించి వారికి డబ్బు ఆశచూపి, వారికి కావా ల్సిన పాస్‌పోర్టు, వీసాలు దళారులే సమకూర్చి ఇరాన్‌కు తరలిస్తున్నారు. ఎవరి కిడ్నీ ఏ గ్రహీతకు సరిపోతుందో మెడికల్‌గా నిర్ధారించుకొన్న తరువాత ఈ మార్పిడి కార్యక్రమం చేయిస్తున్నారు. ఆ తరువాత దాతను ఒక ప్రైవేటు అపార్ట్‌మెంట్లో మూడువారాలు పైగా ఉంచి పూర్తిగా కోలుకొన్న తరువాత స్వస్థలాలకు తరలిస్తున్నారు. అయితే బాధిత యువకుడు ఒకరు మరణించడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కూపీలాగుతున్నారు. వీటి వెనుక ఉన్న సూత్రధారులను వెలికి తీసేందుకు అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల పాత్ర ఉన్నట్లు ఆరోణలు వస్తున్నాయి. మారిన ఆహార అలవాట్లతో కిడ్నీ వ్యాధి దేశవ్యాప్తంగా తెలుగురాష్ట్రాల్లో బాగా పెరిగిపోయాయి. కొన్ని సందర్భాల్లో కిడ్నీ నలభై నుండి యాభైలక్షలు చెల్లించేవారు ఉన్నారు. వ్యవసాయరంగంలోపెరుగుతున్న క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులు, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దీనికితోడు వాతావరణ కాలుష్యం, జీవన విధానంలో మార్పులు కారణంగా మూత్రపిండాలు, కాలేయ వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోటి మందికిపైగా మూత్ర పిండాలకు సంబంధించిన దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారు. దాదాపు పదిలక్షల వరకు మూత్ర పిండాల మార్పిడి చికిత్స చేయాల్సిన అవసరం ఉందంటున్నారు. అవసరం మేరకు మూత్రపిండాలు ఇచ్చేదాతలు ముందుకు రావడంలేదు. ఒక్క తెలుగురాష్ట్రాల్లోనేదాదాపు లక్షన్నర మందికిపైగా మూత్రపిండాలు పనిచేయక డయాల్సిస్‌తో జీవనం సాగిస్తున్నారు. వీరికి మార్పిడి చికిత్స ఒక్కటే పరిష్కారం. అయితే ఇందుకు నలభై, యాభై లక్షలరూపాయల వరకు వ్యయం చేయాల్సిఉంటుంది. నిరుపేదలు అంతటి ఖర్చును పెట్టుకునే పరిస్థితుల్లోలేరు. మరొకపక్క ప్రభుత్వం నుండి ఈ విషయంలో పెద్దగా శ్రద్ధ కన్పించడం లేదు. ప్రమాదంలో బ్రెయిన్‌డెడ్ అయి కోమాలో ఉన్న వ్యక్తులనుంచి అవయవాలు సేకరించి 'జీవన్‌ధార్' పథకం కింద ముందుగా నమోదు చేయించుకున్నవారికిసీనియార్టీ బట్టి మార్పిడి చికిత్స చేస్తున్నారు. తెలంగాణలో, అటు ఆంధ్రప్రదేశ్‌లో డయాలసిస్ చేయిం చుకునే ఆర్థికస్తోమత లేక మంచానికే పరిమితమై రోజు రోజుకూ కృంగికృశించి అసువులు బాస్తున్నవేలాది కుటుంబాల వేదన వర్ణనాతీతంగా ఉంది. నరకయాతను అను భవిస్తూయమలోకానికి పయనం కడుతుంటే ఏమీ చేయలేని నిస్సహాయక స్థితిలోఉన్న కుటుంబసభ్యులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. తెలంగాణలో గత ప్రభుత్వం ఈడయాలసిస్ సెంటర్లు పెంచి పేదలకు ఉచితంగా చికిత్స అందించే ఏర్పాటు చేశారు. అది అవసరం మేరకు కిడ్నీ బాధితులందరికీ సరిపడే స్థాయిలో, అందుబాటులో లేవు. పాలకులు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని అటు కిడ్నీల వ్యాపారానికి ఫుల్‌స్టాప్ పెట్టించడమే కాక ఇటు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొని మార్పిడి చికిత్ససామాన్యులకు అందుబాటులోకి వచ్చేలా చేయాల్సిన అవసరం ఉంది.

అదును తెలిసి వ్యవహరించడమంటే ఎంతో శ్రమను, సమయాన్ని, వ్యయాన్ని ఆదా చేయటమే.



ఆస్కార్‌వైల్డ్

ఆత్మవిశ్వాసం, స్వయం పోషకత్వం ఉత్తమ స్వభావానికి మూలస్తంభాలు వంటివి.



వినోబా బావే

# ప్రజావాక్కు



### అధికారుల అవినీతే కారణం

వరదలు వస్తేప్రకృతి కోపాగ్ని, గట్టిగావానలు వస్తే ప్రకృతి మీద పడి అర్థం, పర్థం లేని వంకలు పెట్టడం అధికారుల ప్రభుత్వాల పని అవుతోంది. ఆయకట్టల మీద, బిల్డింగుల చెరువులను కబ్జాచేసేసి, డ్రైనేజీ సిస్టమ్లను అధ్వాన్నంగా చేసి రోడ్లు మునిగిపోయి ఇళ్లలోకి వరద వచ్చేసి అల్లకల్లోమైన జనాలను చూపించి ఫండ్స్‌ను లాక్కొని దాని అతీగతీ లేకఎక్కడకు పోతున్నాయి దేవుడికే ఎరుక. మళ్లీతరువాయి సంవత్సరం సంగతి షరా మామూలే. అర్బన్ డెవలప్మెంట్ బోర్డులు, సీవేజ్ బోర్డులు, టౌన్ ప్లానింగ్ బోర్డులు, చెరువులు కాల్వల పరిరక్షణ బోర్డులు అన్ని ఏమి చేస్తున్నాయో దేవుడికే ఎరుక. మానవుడు చేయవలసినప్రయత్నం చేయకుండా ప్రకృతికివదిలేస్తే గుంటూరు, విజయవాడ మునకలాగే అన్నీ తయారవుతాయి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మనరాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమే ఉన్నవి. యేటారిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శివారి కృషి, సంఘంప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి. ప్రజాప్రతినిధులు కూడా ఆయా మంత్రిత్వశాఖలతో సంప్రదిస్తే సమస్యలు పరిష్కారం త్వరలో జరుగుతుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవక ముందే మరో పేలుడు సంభవించింది. ఇదిముమ్మాటికీ ఫ్యాక్టరీ యజమానుల నిర్లక్ష్యమే. ప్రభుత్వం అన్ని పరిశ్రమలలో ముమ్మర తనిఖీలు చేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అని భావించే ఏరాష్ట్రంలో అయినా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గవర్నర్ జోక్యం చేసుకోవాలి

గతనెల ఆగస్టు 30వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం క్రిష్ణాజిల్లా గుడ్లవెల్లూరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థినుల వసతి గృహంలో స్నానాల గదుల్లో రహస్య కెమెరాలుపెట్టివీడియోలు చిత్రీకరిస్తున్నట్లు వార్తవ్యాపించిన దృష్ట్యా తీవ్ర ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో కళాశాల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు తీవ్రమైన సంఘర్షణకు లోనై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైన విచారణ చేపట్టారు. బాలికల వ్యక్తిగత, సామాజిక భద్రతకు విఘాతం కలిగించేలా జరుగుతున్న ఇలాంటిసంఘటనలు వారి భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గవర్నర్ జరిగిన సంఘటనపై స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిగి బాధితులకు న్యాయం జరిగేలా హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### బిఎస్ఎన్ఎల్ మరింత విస్తరించాలి

రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వాడోఫోన్, ఐడియాతో సహా భారతదేశంలోని ప్రైవేట్ టెలికాం కంపెనీలు గత నెలలో తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీచార్జ్‌ల ప్లాన్‌ల ధరలను భారీగా పెంచాయి. టారిఫ్ ధరలు పెంచడంతో ఇప్పుడు చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు మళ్లుతున్నారు. ఇతర టెలికాం కంపెనీలు ధరలు పెంచినా బిఎస్ఎన్ఎల్ మాత్రం ఎలాంటి రీఛార్జ్ ధరలను పెంచలేదు. ఇప్పటికే చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు వెళ్లిపోయారు. కావున కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ఎపిలో కృష్ణానది ఉగ్రరూపం దాల్చడం, బుడమేరు ఉధృతితో ఏర్పడిన విజయవాడ వరద ముంపును జాతీయ విపత్తుగా ప్రకటించాలి. శతాబ్దకాలంలో ఎన్నడూ లేని విధంగా ప్రకాశం బ్యారేజీకి 11.43 లక్షల క్యూసెక్కుల వరద చేరడంతో విజయవాడ లోతట్టు ప్రాంతాలు గడిచిన మూడు రోజులుగా నీట మునిగే ఉన్నాయి. 3.5 లక్షల మంది బాధితులుగా మారారు. ఇల్లు నీటమునగడం, తాగేందుకు మంచినీరు, ఆహారం, పాలు వంటివి అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరదలు వచ్చినప్పుడు ఇసుక బస్తాలతో నీటికి అడ్డుకట్ట వేయాలనుకునే వైఖరి మారాలి. విజయవాడ కరకట్టను పటిష్టం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# హైదరాబాద్ పునర్నిర్మాణ దిశగా అడుగులు

**చెరువుల మొత్తం విస్తీర్ణం 10వేల ఎకరాలు కాగా, అందులో ఆరువేల ఎకరాల్లో జనావాసాలువెలిశాయి. కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ ఎస్ఆర్ఎస్సీ ఇటీవల చేసిన అధ్య యనంలో వెల్లడైంది. మనిషి తనస్వార్థం కోసం ప్రకృతిని బలిచేయడంతో జరిగిన విపత్తుకు నిదర్శనాలివి. మనం ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది. మనం ప్రకృతిని నాశనం చేస్తే అది ప్రకోపించి మనలను నాశనం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్‌లలో ప్రకృతి విపత్తులు దీనిని రుజువు చేస్తున్నాయి. కనుక మన భవిష్యత్ తరాలకోసం సహజ సిద్ధంగా ఏర్పడిన చెరువులను, నదులను, అడవులను పర్యావరణాన్ని రక్షించడానికి చర్యలు తీసుకోవాలి.**



బోరెడ్డి అయోధ్యరెడ్డి

ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా హైడ్రాపైన చర్చలు నడుస్తున్నాయి. సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు ఎవరి నోట విన్నా హైడ్రా గురించే చర్చ సాగుతున్నది. రాష్ట్రంలో హైడ్రా చుట్టూనే రాజకీయం నడుస్తున్నది. ఈ సంస్థ హైదరాబాద్ నగరంలో చెరువులను ఆక్రమించి నిర్మించిన భవనాలను నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేస్తున్నది. బడాబాబులకు చెందిన ఫామ్‌హౌస్‌లను కూల్చివేస్తున్నది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపించడంతో అక్రమార్కుల వెన్నులో వణుకుపుడుతున్నది. గతంలో ఎవరూ చేయని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవిషయంలో చేస్తున్నారని చెప్పాలి. ఎటువంటి రాజకీయ ఒత్తిడులకు తలొగ్గకుండా, పక్షపాతం లేకుండా అక్రమ భవనాలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో హైడ్రా నగర ప్రక్షాళనే ధ్యేయంగా ముందుకు కదులుతోంది. హైదరాబాద్ పునర్‌నిర్మాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేయటాన్ని రాష్ట్రప్రజలందరూ హర్షిస్తున్నారు. 1970–2021 మధ్యకాలంలో దేశంలో సంభవించిన దాదాపు600 ప్రకృతి వైపరీత్యాలు 1.38 లక్షల మందిని బలిగొన్నాయి. సురక్షిత వాతావరణంలో జీవనాన్ని సాగించడం 21వ రాజ్యాంగ అధికరణ హామీఇస్తున్న జీవించే హక్కులో అంతర్భాగం. కనుక ఇందుకు అనుగుణంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈసీ, మూసీ నదికి 1908లో సెప్టెంబరు28న హైదరాబాద్ నగరాన్ని గడగడలాడించింది. ఈ వరదలు 15 వేల మందిని బలితీసుకున్నాయి. 50వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలన్న 7వ నిజాం ఉస్మాన్ అలీఖాన్ ప్రఖ్యాత ఇంజినీరింగ్ నిపుణుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆధ్వర్యంలో వరద నివారణోపాటు ఆధునిక నీటిపారుదలకు రూపకల్పన చేయించారు. అందులో భాగంగానే ఎగువ భాగాన మూసీ నదిపై ఉస్మాన్‌సాగర్, ఈసీ నదిపై హిమాయత్‌సాగర్‌ల నిర్మాణంతోపాటు 24 గంటల్లో 24 సెంటిమీటర్ల వర్షం, వరదను తట్టుకునేలా విశ్వేశ్వరయ్య 100యేళ్ల ముందుచూపుతో హైదరాబాద్‌ను పునర్‌నిర్మించారు. కానీ 1990 తర్వాత నగరంలో చెరువుల ఆక్రమణలు తీవ్రమై హైదరాబాద్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీరింగ్ నిపుణులు, ఉస్మాన్ అలీఖాన్ వంటి పాలకులు ముందుచూపుతో హైదరాబాద్ నగరానికి ముంపు నివారణ చర్యలు చేపడితే ఈ రోజు దానిని కబ్జాలపాలు చేసి మన నగరాన్ని మనమే ధ్వంసం చేసి, మన భవిష్యత్తును మనమే కాలరాసుకునే పరిస్థితిని నివారించడానికి నేటి ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. నగరం నాశనమైతే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు. దీనిని దృష్టిలో ఉంచుకొని కబ్జాలతో, వరదలతో నగరం ధ్వంసం కాకుండా పునరుద్ధరణ చర్యలకు ముఖ్యమంత్రి సాహసోపేతమైన కార్యానికి దిగారు. దీనిని ప్రజలంతా స్వాగతిస్తూ జిల్లాలకు సైతం హైడ్రాను విస్తరింపచేయాలని కోరుతున్నారు. రాజధానినగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలందించేలా, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్‌ను గత నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జిహెచ్ఎంసితోపాటు ఔటర్ పరిధి వరకు దాదాపు 2050 చదరపు కిలోమీటర్లు, 27మున్సిపాలిటీలు, 33 పంచాయతీలతోపాటు స్వయం ప్రతిపత్తితో హైడ్రా పేరిట మహానగరంలో కొత్త వ్యవస్థను ప్రభుత్వం తెచ్చింది. ఈసంస్థ కమిషనర్‌గా ఐజి స్థాయి అధికారి ఏవి రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. హైడ్రాను ఆక్రమణలపై ఉక్కుపాదం మోపేలా, ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, చెరువులను కాపాడేవిధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆస్తుల విషయం ఇష్టారాజ్యంగా వ్యవహరించేవారికి ఈ సంస్థ ముక్కుతాడు వేసే



విధంగా ఉండాలన్నారు. అందుకనుగుణంగానే ఈ సంస్థ పనిచేయడం ప్రారంభించింది. ప్రభుత్వ స్థలాలను ఇష్టానుసారంగా ఆక్రమించి కట్టిన కట్టడాలను నేలకూల్చడం ప్రారంభించింది. దీనితో అక్రమార్కుల గుండెల్లో దడ మొదలైంది. హైదరాబాద్ నగరంలో చినుకుపడిందంటే రోడ్లు చెరువుల మాదిరిగా తయారవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, నాలాలు ఆక్రమించి భవంతులు కట్టడంతో నీరు ప్రవహించే మార్గాలు మూసుకుపోయి రోడ్లపై నీరునిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. వర్షపునీరు ప్రవహించే దారులు మూసుకుపోవడంతో రోడ్లపై నీరు నిలిచిపోయి గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌అయ్యి నగరవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చెరువులు కబ్జాలకు గురైన ప్రాంతాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉన్నది. వరదలకు ఇండ్లు మునిగిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే నగరానికి భవిష్యత్తులో పెనుప్రమాదం తప్పదని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ బాధ తప్పాలంటే నగరంలో ఆక్రమణలకు గురైన నాలాలపై ఉన్న కట్టడాలను కూల్చివేసి వాటిని వెడల్పు చేయాలి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లను ఆక్రమించి కట్టిన కట్టడాలను సైతంకూల్చి, చెరువులను పునరుద్ధరిస్తే వర్షపు నీరు చెరువుల్లోకి చేరితే రోడ్లపై నీరు నిలిచే అవకాశం ఉండదు. హైదరాబాద్ నగరం ఐటి హబ్‌గా మారిపోయింది. వేలాది పరిశ్రమలు తరలివచ్చి నగరంమెట్రోపాలిటన్ సిటీగారూపాంతరం చెందింది. ఇటువంటి పరిస్థితుల్లో నగరాన్ని సుందరీకరణ చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సి ఉంది. కనుక ప్రభుత్వం అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురైతే హైడ్రాకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ కోరారు. ఇందుకోసం హెల్ప్‌లైన్ సైతం ఏర్పాటు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగి అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్నారు. ఇందులో మాజీ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వ్యాపారవేత్తలకు చెందిన భవనాలున్నాయి. ఇందులో ఎటువంటి పక్షపాతం లేకుండా అక్రమ భవనాలను కూల్చివేస్తున్నారు. రాజధాని పరిధిలో నాలాలు, లేక్‌లు, చెరువులను పూడ్చి నిర్మాణాలు చేస్తున్న దానిపై కోర్టు మొట్టికాయలు వేసినా, జాతీయ హరిత ట్రిబ్యునల్ చర్యలు కావాలన్నా పట్టీపట్టనట్లు ఉండటమే కాదు, ఆక్రమణదారులకు కొమ్ముకాస్తూ చూసీచూడనట్లు ఉండటం ఇన్నాళ్లు సర్వసాధారణంగా మారింది. దీనితో ఆక్రమణదారులు మరింతగా రెచ్చిపోయారు. వందలు, వేల ఎకరాలు భూములను ఆక్రమించి భవనాలు, విల్లాలు, అపార్ట్‌మెంట్లు, యూనివర్సిటీలు, కాలేజీలు ఇష్టానుసారం నిర్మించుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సిటీ చుట్టుపక్కల వేల ఎకరాల ప్రభుత్వ భూములను ఇష్టానుసారం ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ రాకతో పరిస్థితి మారిపోయింది. హైదరాబాద్‌లోని తమ్మిడికుంట చెరువు వద్ద ఉన్న సినీ నటుడు నాగార్జునకు చెందిన ఎన్-కన్వెన్షన్‌ను హైడ్రా కూల్చివేయడం సంచలనం కలిగించింది. ప్రముఖ నటుడు, ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తికి సంబంధించిన అక్రమ కట్టడాన్ని కూల్చివేయడం ద్వారా తాము ఎటువంటి పక్షపాత ధోరణి ఈవిషయంలో ప్రదర్శించడం లేదని ప్రభుత్వం నిరూపించింది. ఇదేగాక, సిటీ చుట్టుపక్కల చెరువులను ఆక్రమించి నిర్మించిన బడాబాబులకు చెందిన విల్లాలను హైడ్రా కూల్చివేస్తున్నది. మన హైదరాబాద్ నగరం లేక్‌సిటీగా కూడా గతంలో దీనికి పేరుంది. నగరం మొత్తంభవనాలు నిర్మించడంతో, కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయింది. పార్కులు కబ్జాచేయడంతో పచ్చదనం కనుమరుగైంది. హుస్సేన్‌సాగర్ 310ఎకరాల మేర 21శాతం ఆక్రమణలకుగురైంది. సరూర్‌నగర్ చెరువు 56శాతం, మిర్యాలగూడ చెరువు 90శాతంమేర కబ్జాలపాలయ్యాయి. జిహెచ్‌ఎంసి పరిధిలో మొత్తం920 చెరువులుండగా, వీటిలో 491 చెరువులు కబ్జాకు గురయ్యాయి. ఇందులో 292 చెరువులు పూర్తిగా మాయం కాగా మరో 209చెరువుల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయంటే చెరువుల పరిస్థితి ఎంత దయనీయంగా తయారైందో అర్థమవుతున్నది. 44యేళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను ప్రస్తుత చిత్రాలను బేరీజు వేసుకోగా, ఎంపిక చేసుకున్న 56 చెరువుల్లో ఆక్రమణల విస్తీర్ణంపై ఒక స్పష్టత వచ్చింది. చెరువుల మొత్తం విస్తీర్ణం 10వేల ఎకరాలు కాగా, అందులో ఆరువేల ఎకరాల్లో జనావాసాలువెలిశాయి. కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ ఎస్ఆర్ఎస్సీ ఇటీవల చేసిన అధ్యయనంలో వెల్లడైంది. మనిషి తనస్వార్థం కోసం ప్రకృతిని బలిచేయడంతో జరిగిన విపత్తుకు నిదర్శనాలివి. మనం ప్రకృతిని రక్షిస్తే అది మనలను రక్షిస్తుంది. మనం ప్రకృతిని నాశనం చేస్తే అది ప్రకోపించి మనలను నాశనం చేస్తుందని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్‌లలో ప్రకృతి విపత్తులు దీనిని రుజువు చేస్తున్నాయి. కనుక మన భవిష్యత్ తరాలకోసం సహజ సిద్ధంగా ఏర్పడిన చెరువులను, నదులను, అడవులను పర్యావరణాన్ని రక్షించడానికి చర్యలు తీసుకోవాలి. •

# ఒకపక్క నీటి వృధా.. మరోపక్క కన్నీటి వ్యథ

జోస్యుల వేణుగోపాల్

తుఫానువల్ల అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాల నేటి పరిస్థితి ఇది. అతివృష్టి, అనావృష్టి ఏదైనా ప్రాణాలకు ముప్పు కలిగించే స్థాయిలో ఉంటోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వల్ల మన రాష్ట్రం మీదుగా తీరం దాటిన తుఫానువల్ల శ్రీశైలం, నాగార్జున సాగర్ వద్ద గేట్లు ఎత్తేయడంతో కృష్ణమ్మ ఉగ్రరూపమై ఊళ్లను ముంచేసింది. తెలంగాణలోని అనేక ప్రాంతాలతోపాటు ఖమ్మం జిల్లా పూర్తిగా జలమయమైంది. రెండురాష్ట్రాల్లో అనేక లక్షలమంది కష్టాల, నష్టాల పాలయ్యారు. ప్రకృతి వైపరీత్యాలు సహజమైనా వాటిని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన కార్యాచరణకోసం సంవత్సరాలు గడుస్తున్నాయి. నదుల అనుసంధానం జరగక, కొత్తచెరువులు, కుంటలు నిర్మాణాలు లేక, పాత వాటికి పూడికతీతలు ఆగిపోయి, చెరువుల ఆక్రమణలు, పోలవరం లాంటి ప్రాజెక్టులన్నీ నిర్మాణానికి కాలయాపన జరుగుతూ వర్షాకాలంలో పుష్కలంగా లభ్యమయ్యే నీటివనరులన్నీ సముద్రాల పాలవుతూ ఎండకాలం వచ్చిందంటే తాగునీటి కోసం, సాగునీటి కోసం రాష్ట్రాల మధ్య తగాదాలు తలెత్తుతూ పరిష్కారం కాని సమస్యలుగా మిగులుతున్నాయి. వివాదాలతోనే సరిపోతూ కనీసం వినియోగంలో ఉన్న ప్రాజెక్టుల నాణ్యత గురించి కూడా పట్టించుకోక మధ్యలో గేట్లు ఊడిపోయిన సందర్భంలో దాని ఏర్పాటు లోపలే వేలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. నాణ్యతపై పర్య వేక్షణ కొరవడి, వాతావరణ ఉపద్రవాలను అడ్డుకునే కొండ లన్నీ చిన్న చిన్నబండలుగా మారి, మనకు గుదిబండలవు తున్నాయి. వరద ఉధృతికి తట్టుకోలేక కృష్ణానది పాయ బుడమేరు కట్టతెగి విజయవాడ నగరాన్ని



నీటితో నిలువునా ముంచేసి లక్షలాది మంది ప్రజలను నిరాశ్రయులనుచేసింది. నగరాల పరిధిలో డ్రైనేజీ పూడికల సమస్య కూడా విజయ వాడ నగరాన్ని నీటితో నిలువునా ముంచేసి లక్షలాదిమంది ప్రజలను నిరాశ్రయులనుచేసింది. నగరాల పరిధిలో డ్రైనేజీ పూడికల సమస్య కూడా విజయవాడ, హైదరాబాద్‌లలో లోతట్టు ప్రాంతాల ముంపునకు ముఖ్య కారణం. ఒకవైపు కృష్ణా బ్యారేజీ డెబ్బై గేట్లు ఎత్తడంవల్ల లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తోంది. పై నుంచి వస్తున్న వరదలు ఆగకపోవడంవల్ల విజయవాడ నగరంలో భాగమై రాజధానిగా నామకరణం చేసుకున్న అమరావతిలో ముఖ్యమంత్రి నివాసంతోపాటు అజిత్ సింగ్ నగర్, భవానీపురం, గొల్లపూడి, అయోధ్యనగర్, రాజరాజేశ్వరి పేట ప్రాంతాలు జలమయమై రెండు రోజులుగా చుట్టూ నీరున్నా తాగడానికి మంచినీరు దొరకక, కరెంటు లేక, పసిపిల్లలకు పాలు, ఆహారం దొరకక ప్రజలు భయాందోళన గుప్పిట్లో బతుకుతున్నారు. నీటి ప్రవాహంతోపాటు నీటిలోవిషపురుగులు, తేళ్లు, జెర్రులు, పాములు సంచరిస్తూ కనపడుతూ ప్రాణభయంతో ఉన్నారు ప్రజలు. హైవేలకు గండిపడి అనేక ప్రాంతాలకు మధ్య రాకపోకలు ఆగిపోయి ఆందోళన చెందుతున్నారు. కొండచరియలు విరిగిపడి, నీటిలో కొట్టుకుపోయినవారి ప్రాణనష్టంతోపాటు ఎంతో ఆస్తి నీటిపాలై బతుకులు కన్నీటి పాలయ్యాయాయి. ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలకు పూనుకున్న ప్రభుత్వం మరో తుఫాను గుర్తురానట్టు ఉపద్రవం సమయంలో చేష్టలుడుగుతున్న కార్యాచరణలు ప్రజలకు మానసిక వ్యధను కలిగిస్తున్నాయి. పూర్తిగా ప్రభుత్వాలపైనే ఆధారపడకుండా ముంపు ప్రాంతాల ప్రజలంతా ముందస్తు హెచ్చరికలను గమనిస్తూ ప్రభుత్వాలకు సహకరిస్తే ప్రమాద తీవ్రతలో కొంత ఉపశమనం కలుగుతుంది. •

# వాణిజ్య ముసుగులో అమెరికా రాజకీయాలు

బి.లలితానంద ప్రసాద్

వాణిజ్య రహిత మానవాళి ప్రస్తుత అస్తిత్వం ప్రశ్నార్థకం. దేశీయంగాను, అంతర్జాతీయంగానూ మనిషి అవసరాలు, సదుపాయాలతోపాటు అనేకానేకం సమకూరుస్తుంది వాణిజ్యం. ఈ ప్రక్రియలో స్థల, కాలాలకు వారధి అవుతుంది. భౌగోళికంగా సంబంధించిన శూన్యతను కొరతలను అధిగమిస్తుంది. మిగులు, కొరతల నడుమ సమతుల్యతకు నిరంతరం బాటలు పరుస్తుంది. వీటన్నింటిలో తనదైన మౌలిక పాత్రపోషిస్తుంది. సుదూర ఉత్పత్తి, వినిమయదారుల మధ్య అనుసంధానం ఏర్పరుస్తుంది. ఇంతటి విస్తృత పరిధి ప్రయోజనాలరీత్యానే కపట, వంచనా రాజకీయాలకు అన్నింటి దీనిని ఒక ముసుగుగా ఉపయోగించడం పరిపాటి అయింది. ఇందులోనూ అగ్రరాజ్యం అగ్రరాజ్యమే. అమెరికాకి సరైన వాణిజ్య విధానం లేదు. అక్కడ ఉన్నది రాజకీయ వ్యూహాలు మాత్రమే. అక్కడ ఏదైనా వాణిజ్యవిధానమంటూ ఉంటే అది చైనాను అంతం మొందించడమే. అయితే అదే రీతిలో చైనాకూడా ప్రతి స్పందిస్తుంది. ఈ రెండు అగ్రరాజ్యాలు ఇందులో భాగంగా అమెరికా జి7ను వాడుకుంటూ ఉండగా చైనా దక్షిణాసియా వైపుచూస్తోంది. డి–కప్లింగ్ పేరుతో వాణిజ్య సంబంధాలలో విడిపోవడం అనేది అమెరికాకు ఉన్న సమస్యల్లో స్వల్పమైనది. అమెరికా ప్రస్తుత, గత అధ్యక్షులు బిడెన్, ట్రంపు తమ దేశంలోని అవాంఛనీయ, దురదృష్టకర పరిస్థితులు అన్నింటికీ సహజకారణంగా చైనా పై వేలెత్తి చూపుతుంటారు. మొదట ట్రంప్ చైనా, అమెరికా వాణిజ్య యుద్ధానికి తెరలేపాడు. అదేదారిలో బైడన్ స్వీయ రక్షణకు వాటిని రెట్టింపు చేశాడు. అయినప్పటికీ ఇరువురి కారణంగా ఏర్పడ్డ సమస్యలు ఏవి తొలగిపోలేదు. దశాబ్దాల సుదీర్ఘకాల అపార్థాలు ఏవీ స్వేచ్ఛాఆర్థికంలోని, విదేశీ వాణిజ్యంలోవి ఏవి తొలగిపోలేదు. రాజకీయవేత్తలు ఎప్పుడూ వాణిజ్య ఫలితాలని తమదైన కోణంలో చూస్తారు. 2023లో అమెరికాలో దేశీయ పొదుపు రేటు తరుగుదల మొత్తం సవరించి, వ్యక్తి గత, వ్యాపార, ప్రభుత్వరంగం అన్నీకలిపి జాతీయ ఆదాయంతో పోల్చినప్పుడు 0.3శాతంప్రతికూలం. రెండో ప్రపంచ యుద్ధకాలం సగటు 6.4శాతం. ఇది ఇంతకు ముందు ఒకేసారి జరిగింది. అది 2008–09లో అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభాల కాలంలో. ఇవి వివిధ రూపాల్లో అమెరికా రాజకీయ ఆర్థికవాణిజ్యాలపై పలువిధాల ప్రభావం చూపించాయి. జాతీయ ఆదాయం, పొదుపు కొరతతో విపరీత విదేశీ లోటును ఎదుర్కొంది. 2023లో కరెంట్‌అకౌంట్



లోటు జిడిపిలో మూడుశాతం. వాణిజ్యలోటు 3.9శాతం జిడిపిలో. ఇది రెండోప్రపంచ యుద్ధానంతరం సగటు వరు సగా 1.3, 1.7 శాతం కన్నా రెట్టింపు పైగా ఎక్కువ. దీనికి ఇతరులను ఆరోపించడం అసహజం. దేశీయ పొదుపులో తరుగుదల లేకుంటే వాణిజ్యలోటు ఉండదు. ఈ తరుగు దల అధికంగా దేశానికి చెందినది. ఫలితంగా వ్యాకోచ ఫెడ రల్ బడ్జెట్ లోటు ప్రతికూల పొదుపు ఆదాయం కారణంగా జాతీయ ఆదాయంలో ఏర్పడింది. 1999 నుండి 2015 మధ్య సుంకాలు వేగంగా ట్రంప్‌ను అప్పట్లో గెలిపించాయి. ఒక స్థాయిలో ఈ వ్యూహం వలన సత్ఫలితాలు వచ్చినట్లు కనిపించింది. ఈ సుంకాలతో అమెరికా చైనాతో వాణిజ్య లోటు 138.8 బిలియన్ డాలర్లకు తగ్గింది. 2018 నుండి 2023 వరకు మధ్యకాలంలో అయితే ఇదే సమయంలో ఈ లోటు 181 బిలియన్ డాలర్లకు పెరిగింది. సంక్షిప్తంగా చెప్పాలంటే ఇలాంటిదే పొదుపు రేటు తగ్గినప్పుడు దేశంలో జరిగేది. చైనా మీద అమెరికా వర్తక వాణిజ్యలోటు 2018 నుండి 2023 మధ్య 319 బిలియన్ల డాలర్లకు పెరిగింది. ఇందుకు కారణం అమెరికా దిగుమతులు మెక్సికో, వియత్నం, కెనడా, దక్షిణ కొరియా, తైవాన్, ఇండియా, ఐర్లాండ్, జర్మనీ లాంటి దేశాల నుండి విపరీతంగా పెరగడమే కారణం. మరోవిధంగాచెప్పాలంటే రాజకీయ నాయకులు ఎంతగా చైనా బూచి చూపి ఓటర్లను నమ్మించాలన్నా ఇందులో డొల్లతనం తెలుస్తూనే ఉంటుంది. ఇది తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవటమే. చైనాని టార్గెట్ చేసి విదేశీ వాణిజ్యాన్ని దారి మళ్లించడం ద్వారా తక్కువధరలలో లభించే వాటినికాదని పెచ్చువ్యయంల వైపు చూడటం. వారిపై పెంచిన సుంకాల భారమంతా తిరిగి అమెరికా వినియోగదారునిపై పడుతుంది. అదే విధంగా చైనా వినియోగదారుని పైన ఇదే కారణంగా అదనపు భారం పడుతుంది. అదే సమయంలో అమెరికా విపరీత బడ్జెట్‌లోటులో మునిగి ఉంది. ఈ అదనపు భారం వలన దేశీయ పొదుపు మరింత పడిపోయింది. అన్నీకలిపి వాణిజ్య దిశను అధికంగా మార్చాయి. ఈ పరస్పర వాణిజ్య ఘర్షణ చైనాపై అమెరికా సంపూర్ణ రాజకీయ దాడికి దారి తీసింది. ఇది జాతీయ భద్రతపై ప్రభావం చూపుతుంది. సాంకేతిక దాడిగా పరిణమిస్తుంది. ఈ అతి చైనా ఊహాజనిత భయం సైబర్ వార్ ప్రమాదాలనీ పురికొల్పుతుంది. మరోమారు తాజాగా సెక్షన్ 31సుంకాలు చైనా వస్తువులపై గురి పెట్టింది. అనేక ప్రతికూల ప్రభావాలున్నప్పటికీ స్వేచ్ఛవాణిజ్యం, ప్రపంచీకరణలు ప్రపంచాన్ని ఒక స్థాయిలో మంచిగా పైన ఉంచాయి. ఇలాంటి నిర్ణయాలు ప్రపంచ యుద్ధానంతరం అంగీకారం పొందాయి. కానీ అది ఇప్పుడు స్థిరమైన అంగీకారంగా పరిగణించబడుతుంది. ఈఅహేతుక అమెరికా వాణిజ్య విధానం ద్వారా పొదుపుఆఖరి ప్రయత్నం అవు తుంది. లేకుంటే ఇది వాణిజ్యలోటు, జాతీయ భద్రత, నిరాధార, అనుమానాస్పద రక్షణలపైన క్రమేపీ ప్రభావం చూపుతుంది. •

# హర్యానాలో ఆమ్ ఆద్మీతో పొత్తుకే రాహుల్ ఆసక్తి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకోసం ప్రధాన రాజకీయ పార్టీలు పొత్తులకోసం వెంపర్లాడుతున్నాయి. ఈసారి అధికారంలోకి రావడం ఖాయం అన్న ధీమాతో కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగుతోంది. అయితే మరో ప్రాంతీయ పార్టీ రెండురాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీతోనే తలనొప్పులు ఎదురవుతున్నాయి 20 స్థానాలు కావాలని ఆప్ పట్టుబడుతోంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం ఆప్‌తో పొత్తులకు సుముఖంగానే ఉన్నారని తెలుస్తోంది. ఆదిశగానే పార్టీ నేతలకు సలహాలిస్తున్నట్లు కూడా పార్టీకేడర్ చెపుతోంది. మాజీ సీఎం భూపేందర్‌సింగ్ హూడా ఇప్పటికే తాము అధికారంలోకి వచ్చేస్తామని చెపుతూ వచ్చారు. అయితే పొత్తులపరంగా ఇప్పటివరకూ ఎలాంటి చర్చలు జరగలేదని, ప్రధానపోటీ కాంగ్రెస్, బిజెపి మధ్యనే ఉంటుందని ఆయన చెపుతున్నారు. ఈఏడాదిలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఐదుస్థానాలను గెలిచింది. 2019తోపోలిస్తే మెరుగుపడింది. బిజెపి 10 స్థానాల్లో గెలిస్తే ఆప్ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. పార్టీ ఎన్నికల కమిటీ సమావేశంలో రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్ల సలహాలను, అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు సమాచారం. మూడునాలుగు స్థానాలయితే ఇవ్వవచ్చని, 90 స్థానాల్లో పార్టీ మెజార్టీస్థానాలు కోరితే కష్టమని మాజీ సీఎం హూడా చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్‌పార్టీ 30 స్థానాలను ఖరారు చేసింది. నేడోరేపో అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేసింది. అయితే కాంగ్రెస్ మాత్రం అధికారికంగా ఆప్‌తో పొత్తులు ఉన్నట్లు ఎక్కడా చెప్పడంలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ స్థానాలు రాకపోవడం, ఈసారి ఇండియా కూటమి ఆధ్వర్యంలో హర్యానాలో కూడా పార్టీని గెలిపించుకునేందుకు సిద్ధం అవుతున్నట్లు చెపుతున్నారు. అందువల్లనే ప్రధానంగా సరిహద్దుల్లోనే ఉన్న ఆప్‌తో పొత్తులు పెట్టుకుంటే ఓటుబ్యాంకు మరింత పెరుగుతుందన్నది రాహుల్ వాదన. అయితే సీనియర్ ఆప్ నేత సంజయ్‌సింగ్ మాట్లాడుతూ గాంధీ పొత్తులైపు చూస్తుండటం మంచి పరిణామమని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను సంప్రదించిన తర్వాత తుదివిడత ఖరారు అవుతుందన్నారు. ఇదెంతో మంచి పరిణామం అని బిజెపిని ఓడించడమే మా లక్ష్యమని మా హర్యానా ఇన్‌ఛార్జి సందీప్‌పాఠక్, సుశీల్‌గుప్తాలు కూడా ఇందుకు సంబంధించి ఒక తుదినిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఆ తర్వాత అరవింద్‌కేజ్రీవాల్ పొత్తులపై తుదివిడత ప్రకటన చేస్తారన్నారు.

అయితే అంతకు ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ ఆప్ పార్టీ హర్యానాలోని 90సీట్లలోను పోటీచేస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. గత లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలో ఆప్, కాంగ్రెస్ పార్టీలు పది స్థానాల్లోను టైఅప్ పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ఐదుస్థానాల్లో గెలిచింది. చండీఘర్ సీటు కూడా గెలిచింది. అయితే ఆప్ ఈ పొత్తులవల్ల లాభపడలేకపోయింది. ఎన్నికల తర్వాత ఆప్‌లోని హర్యానా నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలుచేసారు. తమ అభ్యర్థి హర్యానాలోని కురుక్షేత్రలో సుశీల్‌గుప్తా ఓటమికి కాంగ్రెస్ పార్టీనేతలే కారణమని ఆరోపించారు. ఈ విమర్శల క్రమంలో ఇపుడు కొత్తగా పొత్తుల చర్చలు ఉంటాయా లేక మొత్తం స్థానాలకు ఆప్ పోటీ చేస్తుందా అనేది వేచిచూడాలి.

## కాంగోలో మకాలా సెంట్రల్ జైలు నుంచి ఖైదీలు తప్పించుకునే యత్నం

## తొక్కిసలాటలో 129 మంది మృత్యువాత



**కిన్షాసా, సెప్టెంబరు 3:** డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు అక్కడి ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. రాజధాని కిన్షాసాలోని మకాలా సెంట్రల్ జైలులోని ఖైదీలు మూకుమ్మడిగా తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో జైలును బద్దలుకొట్టే యత్నం చేశారు. అప్రమత్తమైన గార్డులు రంగంలోకి దిగి ఖైదీలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీనికి తోడు జైలు కిచెన్‌లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో మొత్తం 129 మంది ఖైదీలు ప్రాణాలు కోల్పోయారు. వారిలో 24 మంది మంటల్లో సజీవ దహనం అయినట్లు ఇంటీరియర్ మంత్రి షబాని లుకో వెల్లడించారు. మరో 59 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఘటన కాంగో వ్యాప్తంగా సంచలనంగా మారింది.

# బిజెపితో ఎలాంటి పొత్తుల్లేవ్: పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ



**శ్రీనగర్,సెప్టెంబరు 3:** జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రొగ్రెసివ్‌డెమొక్రటిక్ పార్టీ బిజెపితో ఎలాంటి టైఅప్ పెట్టుకోవడంలేదని పార్టీ అధినేత్రి మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ స్పష్టంచేసారు. జమ్ముకాశ్మీర్‌లోప్రభుత్వం ఏర్పడాలంటే ఎన్నికల తర్వాత అయినా తమ పార్టీ కీలకపాత్ర పోషిస్తుందని, ఎవ్వరైనా సరే పిడిపి వద్దకు రావాల్సిందేనని చెప్పారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీపై ధ్వజమెత్తిన పిడిపి అధినేత్రి ప్రభుత్వం ఏర్పాటుకోసమే ఆ పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని ఇది భ్రమల్లో కొనసాగుతోందని అన్నారు. 1947నుంచి ఆ పార్టీ అదేవిధంగా పనిచేస్తోందని, ప్రభుత్వం ఏర్పాటు లక్ష్యం మినహా ఆపార్టీకి మరే ఇతర లక్ష్యం లేదని వారు కూటములు కడతారని, కేవలం అధికారం కోసం పాకులాడతారని మంత్రిపదవుల కోసం ఎగబడుతుంటారని ఆమె పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ విమర్శలు కురిపించారు. ఇక ప్రత్యేకమైన అజెండాతో పార్టీ ఎన్నికల్లో పోటీచేస్తోందని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్నా మన పార్టీ లేనిదే ప్రభుత్వం ఏర్పాటు కానేకాదని ఆమె స్పష్టం చేసారు. కేవలం 16 మంది ఎమ్మెల్యేలతో 2002లో ప్రభుత్వం ఏర్పాటు చేసామని, దేవుడు కూడా ఈ సారి కరుణిస్తాడని, ఏ పార్టీ కూడా పిడిపి లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని అన్నారు. పిడిపి ప్రకటించిన నిర్దిష్టమైన అజెండాతోనే ముందుకువెళుతుందని ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందని ముఫ్తీ అన్నారు. 2015లో బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పిడిపి తర్వాత బిజెపి తన పొత్తునువిరమించుకోవడంతో ముఫ్తీ ప్రభుత్వం కుప్పకూలింది. కాశ్మీర్ సమస్య పరిష్కారం కోసమే తమ పార్టీ బిజెపితో చేతులు కలిపిందని, అయితే ఈరోజు బిజెపి అందుకు వ్యతిరేకంగా పనిచేస్తోందని అన్నారు. ఎన్సీ మాజీ నాయకుడు దేవేందర్ సింగ్ రాణా చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. 2014లో ఎన్సీ బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని భావించిందని చెప్పిన ముఫ్తీ తమ పార్టీ మాత్రం ఏదిచేసినా బహిరంగంగా, పారదర్శకంగానే చేసిందని, జమ్ముకాశ్మీర్ శ్రేయస్సు కోసం చేసిందని అన్నారు. రాం మాధవ్ ద్వారా తాము చర్చలు జరిపినపుడు అంతా బహిరంగమేనని పారదర్శకంగా జరిగాయన్నారు. ఒక అజెండాతో చర్చించి అమలు చేసామని ఒమర్ అబ్దుల్లా తరహాలో రహస్యంగా చేయమలేదని ఆమె ఎద్దేవా చేసారు. తమ పార్టీ బిజెపితో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని, బహుశా ఉండకపోవచ్చని కూడా అన్నారు. కొందరు పోలీసు అధికారులు ప్రజలను వేధిస్తున్నారని ఆమె హెచ్చరించారు. కొందరు పోలీస్ అధికారులు తమ పార్టీ కార్యకర్తలను అన్‌గ్రౌండ్‌వర్కర్లనే ముద్రవేసి వేధిస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికలనుంచి చూస్తే అనేకమందిని అరెస్టులు చేసారన్నారు. జమ్ముకాశ్మీర్‌లో నిష్పాక్షికంగా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేటట్లు చూడాలని ఆమె లెఫ్టినెంట్ గవర్నర్‌కు విజ్ఞప్తిచేసారు. ఎస్ఎస్‌పిలు, ఎస్‌హెచ్ఒలు ప్రజలను వేధించడం మానుకోవాలని, పోలీస్ స్టేషన్లకు పిలిపించి వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. జమ్ముకాశ్మీర్‌కు రాహుల్ గాంధీ రావడాన్ని ఆమె స్వాగతించారు. రాహుల్ తన పార్టీకి ప్రచారం కోసం జమ్ముకాశ్మీర్‌కు వస్తున్నారని ఆయనకు పూర్తి హక్కు ఉందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ అన్నారు.


## డెంగ్యూను మహమ్మారిగా ప్రకటించిన కర్ణాటక

**బెంగళూరు, సెప్టెంబరు 3:** కర్ణాటక ప్రభుత్వం డెంగ్యూకేసులు పెరుగుతుండటంతో ఆ వ్యాధిని మహమ్మారిగా ప్రకటించింది. అంతేకాకుండా కర్ణాటక మహమ్మారి అంటువ్యాధుల క్రమబద్ధీకరణ చట్టం 2020కి సవరణలు కూడా తెస్తున్నట్లు ప్రకటించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య



కార్యాచరణ ప్రణాళికను కూడా ప్రకటించారు. ఇప్పటివరకూ ఈ ఏడాదిలో 7362 డెంగ్యూ కేసులు రిజిస్టరు అయ్యాయని, 12 మంది చనిపోయారని, ప్రతి ఆసుపత్రిలో డెంగ్యూకేసులకోసం కనీసం పది పడకలను కేటాయించి సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మురికివాడల్లోని నివాసితులకు ఉచితంగా దోమతెరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేష్ గూండూరావు మాట్లాడుతూ అన్నిశాఖలకు ఖచ్చితమైన ఆదేశాలు జారీచేసామని, అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు తెలిపారు. జులైనుంచి ఎపిడమిక్ కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రభుత్వం డెంగ్యూ వార్‌రూమ్‌లను కూడా ఏర్పాటు చేసింది. డెంగ్యూకేసుల కట్టడి, పర్యవేక్షణకోసం ఈ వార్‌రూమ్‌లు పనిచేస్తున్నాయని ఆరోగ్యమంత్రి తెలిపారు. అంతేకాకుండా డెంగ్యూప్రభావం మరింత ప్రబలిపోకుండా కట్టడి చేయగలుగుతున్నామని దినేష్ గూండూరావు చెప్పారు.

## '2వేల' నోట్లు ఇంకా చెలామణిలో 7వేల కోట్లుపైనే: రిజర్వ్ బ్యాంక్ వెల్లడి



**ముంబయి, సెప్టెంబరు 3:** రిజర్వు బ్యాంకు చెలామణినుంచి ఉపసంహరించిన రెండువేల రూపాయల కరెన్సీ బ్యాంక్‌నోట్లలో మొత్తం 97.96 శాతం నోట్లు ఉపసంహరించుకున్నారని, కేవలం 7261కోట్లు మాత్రమే ఇంకా ప్రజల వద్దనే కొనసాగుతున్నట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గత ఏడాది మే 19వ తేదీ రిజర్వుబ్యాంకు 2వేల రూపాయల కరెన్సీ నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం రెండువేల రూపాయల బ్యాంకునోట్లు చెలామణిలో 3.56 లక్షలకోట్ల వరకూ ఉన్నాయి. ఉపసంహరణ నాటికి ఇపుడు కేవలం 7261 కోట్లుమాత్రమే చెలామణిలో ఉన్నట్లు తేలింది. గతనెల 30వ తేదీ విడుదలచేసిన నివేదికలో ఆర్‌బిఐ ప్రకటించింది. చెలామణిలో ఉండేనాటికి 97.96 శాతం నోట్లు వెనక్కివచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. మార్పిడికి గత ఏడాది అక్టోబరు ఏడోతేదీవరకూ మాత్రమే గడువు ఇచ్చింది.

## లాకమిషన్‌ను ఏర్పాటు చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** కేంద్ర ప్రభుత్వం 23వ లాకమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ మూడేళ్ల కాలపరిమితితో పనిచేస్తుంది. లాకమిషన్‌కు ఛైర్మన్; సభ్యులుగా సుప్రీంకోర్టు, హైకోర్టుల్లోపనిచేస్తున్న న్యాయమూర్తులను కూడా నియమించే వెసులుబాటు కేంద్రానికి ఉంది. ఈ ప్యానెల్‌ప్రభుత్వానికి సంక్లిష్టమైన న్యాయసమస్యలపై సలహాలు, సూచనలు చేస్తుంది. ఒకసారి కమిషన్ ఏర్పాటయిన తర్వాత ప్రభుత్వం లాకమిషన్ ఛైర్మన్; సభ్యులను నియమిస్తుంది. 22వ లాకమిషన్ కాలపరిమితి ఆగస్టు 31వ తేదీతో ముగుస్తుంది. కొత్త ప్యానెల్‌ను సెప్టెంబరు ఒకటవ తేదీ లోపు ఏర్పాటుచేయాలని న్యాయమంత్రిత్వశాఖ భావిస్తోంది. గతంలో లాకమిషన్ ఏర్పాటుకోసం నోటిఫికేషన్లు సెప్టెంబరు 2015, ఫిబ్రవరి 2020లలో చేసారు. ప్రస్తుతం పనిచేస్తున్న సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను ఛైర్‌పర్సన్లు, సభ్యులుగా నియమించేందుకు కేంద్రానికి అధికారాలు కల్పిస్తూ ఈనోటిఫికేషన్ జారీ చేస్తారు. గతంలో రిటైర్ అయిన టాప్ కోర్టుల్లోని న్యాయమూర్తుల, హైకోర్టుల్లో పనిచేసిన మాజీ చీఫ్‌జస్టిస్‌లను నియమించేవారు. ఆగస్టు 31వ తేదీ 22వ లాకమిషన్ పదవీకాలం ముగిసిపోయింది. ఉమ్మడి పౌర స్మృతిపై లాకమిషన్ ఇచ్చిన కీలక నివేదికతోనే ఆలాకమిషన్ పదవీకాలం పూర్తయింది. అలాగే లాకమిషన్ ఏకకాలంలో ఎన్నికలపైనా నివేదిక రూపొందించింది. అయితే న్యాయమంత్రిత్వ శాఖకు అందించలేదు. ఛైర్‌పర్సన్ లేకుండా ఈ నివేదికను న్యాయశాఖకే కాదు ఏశాఖకయినా అప్పగించే వీలులేదు. రిటైర్డ్ జడ్జి రితురాజ్ అవస్థి 22వ లాకమిషన్‌కు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన్ను లోక్‌పాల్‌కు కొద్దినెలలక్రితమే నియమించారు. మాజీ అధ్యక్షుడు రామ్‌నాథ్ కోవింద్ ఇటీవలే వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌పై గత మార్చిలో నివేదిక అందచేసారు. గత ఏడాది 22వ లాకమిషన్ యుసిసిపై తాజా సంప్రదింపులు కూడా నిర్వహిం చింది. లోక్‌పాల్‌కు జస్టిస్ రితురాజ్ నియామకం అయ్యేనాటికి యుసిసిపై ముసాయిదా రూపకల్పనలో లాకమిషన్ ఉంది. ఈసారి ప్యానెల్‌కు పూర్తికాలపు ఛైర్‌పర్సన్, నలుగురు పూర్తికాలపు సభ్యులను సభ్యకార్యదర్శిని కూడా నియమిస్తారని తేలింది. న్యాయశాఖ కార్యదర్శి, లేజిస్లేటివ్ శాఖ కార్యదర్శులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. కమిషన్‌లో ఐదుగురికి మించి తాత్కాలిక సభ్యులు ఉండకూడదని ఉత్తర్వుల్లో ఉంది. వీరికి జీతభత్యాలకింద ఛైర్‌పర్సన్, లేదా పూర్తికాలపు సభ్యులకు 2.50లక్షలు నెలసరి వేతనం ఉంటుంది. సభ్యులకు అయితే 2.25 లక్షలవరకూ అనుమతి ఉంది. రిటైర్ అయిన వారు అయితే వారికి 2.5లక్షలకు మించి ఉండదు. లేదా 2.25 లక్షల వరకూ ఇచ్చే అవకాశం ఉంది.

## పుతిన్‌పై ఐసిజె వారంట్ అమలుకు మంగోలియాపై ఒత్తిడి



**ఉలాన్‌బాతార్(మంగోలియా), సెప్టెంబరు 3:** ఉక్రెయిన్‌పై దండయాత్రలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ యుద్ధనేరాలకు పాల్పడ్డారన్న అభియోగాలపై అంతర్జాతీయ న్యాయస్థానం ఆయనపై వారంట్ జారీచేసిన సంగతి తెలిసిందే. అదే వారంట్ ఇపుడు పుతిన్ మంగోలియా పర్యటన సందర్భంగా అటు పుతిన్‌కు ఇటు మంగోలియాకు క్లిష్ట సమస్యలను తెచ్చిపెట్టింది. ఐసిజెలో మంగోలియా సభ్యదేశంగా ఉంది. 18 నెలలక్రితమే పుతిన్‌పై ఐసిజె వారంట్ జారీచేసింది. ఈ వారంట్ సందర్భంగానే ఉక్రెయిన్ ప్రకటన జారీచేసింది. తన దేశంలో పర్యటిస్తున్న పుతిన్‌ను వెంటనే హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి అప్పగించాలని ఒత్తిడి చేసింది. అలాగే యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా ఇపుడు మంగోలియా వైఖరిపైనే ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పుతిన్ సుదీర్ఘకాలం తర్వాత పర్యటిస్తుండటంతోఐసిజె వారంట్‌ను అమలుచేయకపోవచ్చని చెపుతున్నారు. దశాబ్దాల పాటు కమ్యూనిస్టు మూలాలున్న సోవియట్‌యూనియన్‌తో సంబంధాల నుంచి 1990లో ప్రజాస్వామ్య యుత దేశంగా ఆవిర్భవించింది. తర్వాత అమెరికా, జపాన్ మరికొందరుకొత్త భాగస్వాములతో చేతులు కలిపింది. అయితే ఆర్థికంగా అటు రష్యా,ఇటు చైనాలపైనే ఎక్కువ ఆధారపడాల్సి వస్తోంది. రష్యా మంగోలియాకు ఇంధనం, విద్యుత్‌లను సరఫరాచేస్తోంది. ఇదిలా ఉంటే ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ యుద్ధ నేరాలకు పుతిన్ బాధ్యుడని చిన్నారుల కిడ్నాప్‌లు జరిగాయని, రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న దండయాత్ర మొత్తం పుతిన్ కనుసన్నల్లోనే జరిగిందని అభియోగాలు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి ఐసిజె ఏర్పాటుకు ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఒప్పందంపైసంతకాలుచేయాలి. అలా చేసిన దేశాల్లో మంగోలియా కూడా ఉంది.

అయితే మంగోలియా పరంగాచూస్తే రష్యాతో మంచి సంబంధాలు కొనసాగించాలని కోరుకుంటున్నది. కాగా పుతిన్‌కు మంగోలియా అధ్యక్షుడు ఖుర్లేషుక్ ఉఖ్‌నా ఆధ్వర్యంలో పుతిన్‌కు ఆదేశంలో రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. గెంఘిస్ ఖాన్ విగ్రహం ముందు పుతిన్ రాజరిక గార్డులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉక్రెయిన్ పతాకాన్ని ఎగురవేసేందుకు కొందరు నిరసనకారులు ప్రయత్నించినా వారిని పోలీసులు లాక్కెళ్లారు. ఉలాన్ బాటర్‌లో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ఇరుదేశాలు ఒప్పందంచేసు కున్నాయి. మంగోలియాకు నిరంతరం ఏవియేషన్ ఇంధన సరఫరాకు కూడా డీల్ కుదిరింది. రెండు దేశాలమధ్య రైల్వేమార్గం ఏర్పాటుకు కూడా చర్చలుజరిగాయి. బ్రిక్స్‌దేశాల సదస్సుకు రావాలని మంగోలియా అధ్యక్షుడికి రష్యా పుతిన్ ఆహ్వానం పలికారు. అక్టోబరులో రష్యాలోని కజన్ నగరంలో ఈసదస్సు జరుగుతుంది. ఖుర్లే సుఖ్ తప్పకుండా హాజరవుతామని చెప్పినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ రియా నోవోస్తి ప్రకటించింది. ఇదిలా ఉంటే 50 మందికిపైగా రష్యన్లు సంతకం చేసిన ఒక బహిరంగ లేఖను విడుదలచేస్తూ మంగోలియా వెంటనే వ్లాదిమిర్‌పుతిన్‌ను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేసారు. అయితే ఐసిజెఓ వారంట్ అక్రమమని డిప్యూటి కార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ అన్నారు. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి పుతిన్ మంగోలియా లో పర్యటించారు. జపాన్ ఆర్మీపై మంగోలియా, రష్యాల సంయుక్త విజయం సాధించి 85 ఏళ్లు గడచిన సందర్భంగా ఆయన పర్యటన చేసారు.

## బెంగాల్ అసెంబ్లీలో హత్యాచార నిరోధక బిల్లు ఏకగ్రీవ ఆమోదం



### బిల్లు చరిత్రాత్మకమన్న సిఎం మమత

**కోల్‌కతా, సెప్టెంబర్ 3:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టిస్తోంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో అసెంబ్లీలో మంగళవారం బెంగాల్ ప్రభుత్వం హత్యాచార నిరోధక బిల్లును ప్రవేశపెట్టింది. 'అపరాజిత విమెన్ అండ్ చైల్డ్ బిల్లు' పేరిట దానిని తీసుకువచ్చింది. ఇందుకోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తోంది. చర్చ అనంతరం దీనికి ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసెంబ్లీలో మాట్లాడారు. ఈ బిల్లు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. సిబిఐ నుంచి న్యాయం కోరుతున్నాం. దోషులకు మరణశిక్ష విధించాలని కోరుతున్నాం. ఈ రోజు మేం ప్రవేశపెట్టిన బిల్లుపై గవర్నర్ సంతకం చేయాలని విపక్షాలు అడగాలి. ఆ తర్వాత దానిని అమలు చేసే బాధ్యత మాది. ఈ బిల్లు ద్వారా కేంద్రచట్టంలోని లోపాలను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. సత్వర విచారణ, బాధితులకు న్యాయం లభించడం ఈ బిల్లు లక్ష్యం. ఒకసారి ఈ బిల్లు పాస్ అయితే ప్రత్యేక అపరాజిత టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తాం. అత్యాచారం వంటి దారుణాలు మానవాళికి శాపాలు. ఇలాంటి ఘోరాలు జరగకుండా సామాజిక సంస్కరణలు రావాలి. యూపి, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై అసాధారణ స్థాయిలో నేరాలు జరుగుతున్నాయి. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో న్యాయం గురించి ఎవరూ మాట్లాడటం లేదు. కానీ బెంగాల్‌లో మహిళలకు కోర్టుల్లో న్యాయం లభిస్తుంది. మీ వలె నేను ప్రధాని, హోం మంత్రిపై నినాదాలు చేసే ఎలా ఉంటుంది? మహిళ రక్షణ కోసం సమర్థవంతమైన చట్టాలు తీసుకురాలేని ముఖ్యమంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయండి అని పేర్కొన్నారు. మృతురాలికి నివాళి అర్పించారు. హత్యాచార ఘటనపై మమత ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తోన్న విపక్షాలు ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఈ బిల్లును హడావుడిగా తీసుకురావడాన్ని ప్రశ్నించిన బిజెపి కొన్ని సవరణలు సూచించింది. అయితే వాటికి ఆమోదం లభించలేదు. దానిపై బిజెపి నిరసన వ్యక్తం చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. అలాగే మమతా తన ప్రసంగంలో మోడీ, అమిత్ షా పేర్లను ప్రస్తావించడంపైనా అభ్యంతరం వ్యక్తమైంది. ఇదిలా ఉంటే కోల్‌కతాలోని ఆర్‌జికర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దర్యాప్తులో సిబిఐ వేగం పెంచింది. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను అరెస్టు చేసింది. ఆసుపత్రి ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలకు సంబంధించి ఆయన్ను అదుపు లోకి తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ కేసులో పౌర వాలంటీర్ సంజయ్‌రాయ్‌ని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

## తోడేళ్లు కనిపిస్తే కాల్చివేత..

### ఆదేశాలు జారీ చేసిన యోగి సర్కార్!

**లక్నో, సెప్టెంబరు 3:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోంది. గత కొన్ని నెలలుగా మహసి ప్రాంతంలోని ఈ జీవాల వరుస దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో వాటిని పట్టుకోవడం కోసం అధికారులు 'ఆపరేషన్ భేడియా' చేపట్టినా దాడుల మాత్రం ఆగడం లేదు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తోడేళ్లు కనిపిస్తే కాల్చేయాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. మొత్తం ఆరు తోడేళ్లతో కూడిన గుంపు సంచరిస్తోందని గుర్తించిన అటవీశాఖ అధికారులు ఆపరేషన్ భేడియాలో భాగంగా ఇప్పటివరకు నాలుగింటిని పట్టుకున్నారు. మిగతా రెండింటిని బంధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నా అవి మాత్రం చిక్కడం లేదు. మరోవైపు తోడేళ్ల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఓ అయిదేళ్ల పాపను గాయపరిచింది. ఇప్పటివరకు తోడేళ్ల దాడుల్లో 10 మంది మరణించగా దాదాపు 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో తొమ్మిది మంది చిన్నారులేకావడం గమనార్హం.



## సముద్రంలో కూలిన హెలికాప్టర్: ముగ్గురు సిబ్బంది గల్లంతు

**ముంబయి, సెప్టెంబరు 3:** భారత తీర గస్తీ దళానికి చెందిన ఓ తేలికపాటి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. అత్యవసర ఆపరేషన్‌కు వెళుతుండగా అరేబియా సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవుతూ కూలిపోయింది. ఈ ఘటనలో సిబ్బంది ఒకరిని కోస్ట్‌గార్డ్ సిబ్బంది రక్షించగా మరో ముగ్గురు గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. పోర్‌బందర్‌కు 45 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్రంలో ఉన్న మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఒకరికి తీవ్ర గాయమైంది. దీంతో ఆ ట్యాంకర్ మాస్టర్ నుంచి తీర గస్తీ దళానికి అత్యవసర సందేశం అందింది. గాయపడిన ఆ సిబ్బందిని తరలించేందుకు కోస్ట్‌గార్డ్‌కు చెందిన అధునాతన తేలికపాటి హెలికాప్టర్ బయల్దేరింది. మార్గమధ్యలో సమస్య తలెత్తి సముద్రంపై ఎమర్జెన్సీ ల్యాండ్ అవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ఘటన సమయంలో



అందులో నలుగురు సిబ్బంది ఉన్నారు. అప్రమత్తమైన కోస్ట్‌గార్డు దళాలు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాయి. హెలికాప్టర్ శకలాన్ని గుర్తించి అందులో ఒకరిని కాపాడారు. మరో ముగ్గురు గల్లంతవగా వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నాలుగు నౌకలు, రెండు ఎయిర్‌క్రాఫ్ట్‌లతో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఇటీవల గుజరాత్ వర్షాల సమయంలో 67మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## కెనడాలో విదేశీ విద్యార్థులకు జీవన కష్టాలు

### ఆఫ్‌క్యాంప్ ఉద్యోగాలపై 24 గంటల పరిమితి

**టొరంటో, సెప్టెంబరు 3:** ఉన్నతవిద్యకోసం కెనడా వెళ్లిన విదేశీ విద్యార్థులకు జస్టిన్‌ట్రూడో ప్రభుత్వం ఇబ్బందుల పాలుచేస్తోంది. ఇప్పటికే ఇమ్మిగ్రేషన్ విధానాలను మార్చగడంతోపాటు స్టడీ పర్మిట్లపై పరిమితి విధించాలని, శాశ్వత నివాస దరఖాస్తుల సంఖ్య కుదించాలని నిర్ణయించడం వల్ల ఎంతోమంది విదేశీ విద్యార్థులను కష్టాల్లోకి నెట్టిన కెనడా ప్రభుత్వం తాజాగా ఆఫ్ క్యాంపస్ జాబ్స్‌పైనా పరిమితి విధించింది. ఇకపై విదేశీ విద్యార్థులు తమ జీవన ఖర్చుల కోసం క్యాంపస్ వెలుపల వారానికి 24 గంటలకు మించి పని చేయకూడదన్న నిబంధన తెచ్చింది. ఈనెలనుంచి ఈ నిబంధనను అమలు చేస్తోంది. దీనితో లక్షలమంది విదేశీ విద్యార్థులు ప్రత్యేకించి ఎక్కువమంది భారతీయ విద్యార్థులకు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తనున్నాయి. వాస్తవానికి గతంలో కెనడాలో విదేశీ విద్యార్థులు వారానికి 20 గంటలు మాత్రమే క్యాంపస్ వెలుపల పనులుచేసుకునేందుకు వీలుండేది. కానీ కొవిడ్ సంక్షోభ సమయంలో అక్కడ కార్మికులకు కొరత ఏర్పడటంతో ఈ నిబంధనను తాత్కాలికంగా రద్దు చేసారు. ఈ వెసులుబాటుగడువు ఈ ఏడాది ఏప్రిల్ 30తో ముగియడంతో ఇపుడు కొత్త నిబంధన మళ్లీ అమలుకు వచ్చింది.




## బ్రూనే సుల్తాన్ హెయిర్‌కట్‌కు రూ.26 లక్షలు ఖర్చు



**బందర్‌శేరిబెగవాన్(బ్రూనే), సెప్టెంబరు 3:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న రాజుగా కొనసాగుతున్న బ్రూనేసుల్తాన్ హసనల్ బోల్కియా విలాసపురుషుడు కూడా. ఒక్కసారి జుట్టు ట్రిమ్ చేయించుకోడానికి 26 లక్షలరూపాయలు వెచ్చించారంటే మంచినీటిప్రాయంగా ఆయన ఖర్చు చేస్తారన్న పేరుంది. ప్రపంచంలో క్వీన్ ఎలిజబెత్-2 తర్వాత అత్యధిక కాలం పదవిలో ఉన్న పాలకుడిగా హసనల్‌పేరిట రికార్డు ఉంది. ఈ సుల్తాన్ పూర్తిగా పాశ్చాత్యశైలి విలాసజీవితం గడుపుతారు. ఆయన సంపద విలువ 40 బిలియన్ డాలర్లకు పైమాటే. చమురు, గ్యాస్ నుంచి వచ్చే రాబడులే వారి సంపద. 1946లో రాజకుటుంబంలో జన్మించిన సుల్తాన్ విద్యాభ్యాసం విదేశాల్లో జరిగింది. 19 ఏళ్ల వయసులోనే తన కజిన్ పెంగ్రియన్ అనక సలేహ్‌ను వివాహం చేసుకున్నారు. పెద్దలు కుదిర్చిన పెళ్లి. బ్రిటన్‌లోని రాయల్‌మిలిటరీ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్నారు. తండ్రిపదవినుంచి దిగిపోవడంతో 1968లో రాజుగా పాలనపగ్గాలు చేపట్టారు. బ్రూనైరాజు హెయిర్‌కట్‌కోసం ఏకంగా తన ప్రైవేటు జట్‌లో ఏడువేల మైళ్లప్రయాణించి లండన్‌లోని దిడోర్ చెస్టర్ హోటల్‌లోని మేఫెయిర్‌లో ఉన్న బార్బర్ వద్దకువెళతాడు. అక్కడ సుమారు 20 వేల డాలర్లను అంటే 16.5 లక్షలను హెయిర్‌కట్‌కు వెచ్చించేవారని కథనాలు వెలువడ్డాయి, పెయింటింగ్స్ అంటే మహా పిచ్చి. పారిస్‌లో పియర్రీ అగస్టే రినోయిర్ వేసిన చిత్రాన్ని ఏకంగా 70 మిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేసారు.

# భారీ వర్షాల నష్టం రూ. 5 వేల కోట్లుపైనే

### ప్రజలు కష్టాల్లో ఉన్నారు, మీ పార్టీల తరపున సాయం చేయండి
### అమెరికాలో, ఫాంహౌస్‌లో ఉండి విమర్శలు చేయడం సరికాదు..
### హిమాయత్‌సాగర్ జలాశయం పరిశీలించిన మంత్రి పొన్నం


హిమాయత్ సాగర్ జలశయం వద్ద అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా తెలంగాణలో రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం గండిపేట మండలంలో ఉన్న హిమాయత్ సాగర్ జలాశయంను మంత్రి సందర్శించారు. చెరువు కట్టపై నుంచి నీటిని పరిశీలించారు. ఇంకా ఎన్ని అడుగుల నీరు రావాల్సి ఉంది? గేట్లు ఎత్తితే లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారా? అని జల మండలి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ పాత్రికేయులతో మాట్లాడుతూ గట్టిగా మరొక్క వర్షం కురిసినా రాజధాని హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్న జంట జలాశయాలు నిండిపోతాయని పేర్కొన్నారు. 5.వేల క్యూసెక్కుల నీరు 10.గంటల పాటు వస్తే జలాశాయలు నిండుతాయని వివరించారు. జలాశయాల లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరిత్యం వలన కలిగిన ప్రాణ నష్టాలను ప్రతిపక్షాలు రాజకీయంగా వాడుకునేందుకు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. ఎక్కడా ప్రభుత్వం అలసత్వం వహించలేదని, 24.గంటలు గ్రామ కార్యదర్శి నుంచి చీఫ్ సెక్రెటరీ వరకు అందరూ ఫీల్డులోనే ఉన్నారన్నారు. స్వయంగా సీఏం రేవంత్‌రెడ్డి సైతం ఖమ్మంలో పర్యటించి నష్టాన్ని పరిశీలించారని, అక్కడే నిద్రపోయారని వివరించారు. మంత్రులంతా కూడా ప్రజల మధ్యనే ఉంటూ సహాయక చర్యలు అందిస్తున్నారన్నారు. ఇలాంటి విపత్కర సమయంలో ప్రతిపక్షాలు ప్రజల మధ్యన ఉంటూ వారికి సహాయం చేయాలని సూచించారు. రాజకీయాలు అసెంబ్లీలో, ఎన్నికలలో చేసుకుందామని, ఇప్పుడు రాజకీయాలు మానుకోవాలని పొన్నం ప్రతిపక్షాలకు హితవు పలికారు. ఒకరు అమెరికాలో, మరొకరు ఫాం హౌస్‌లలో ఉండి, ట్విట్టర్ వేదికలపై ప్రభుత్వంను విమర్శించడం మానుకోవాలని, ప్రజల మధ్యకు వచ్చి సహకారం అందించాలని సూచించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించామన్నారు. పని చేస్తున్న ప్రభుత్వంను మీడియా ముందు విమర్శించడం, ప్రజలకు తప్పుడు సమాచారం పంపడం మానుకోవాలన్నారు. ఇప్పటి ప్రజలు చాలా తెలివైన వారని, ఎవరు ఏమి చేస్తున్నారో అంతా గమనిస్తున్నారన్నారు. లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, రూ.5.వేల కోట్ల వరకు నష్టం జరిగినట్లు అంచనా ఉందని, తక్షణ సహాయం కింద రూ.2.వేల కోట్లు ఇవ్వాలని కేంద్రంను అడిగామని వివరించారు. ప్రతిపక్షాలు రాష్ట్రంకు జరిగిన నష్టంపై కేంద్రంను ఆర్థిక సహాయం అడిగేందుకు మాతో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. మమ్ములను విమర్శించే నేతలు మీ సర్కారు హయాంలో హైదరాబాద్ మునిగిపోతే ప్రకటించిన ఎక్స్‌గ్రేషి యాను కూడా ఇవ్వలేదని గుర్తు చేసు కోవాలన్నారు. ప్రకృతి వైపరిత్యం సంభవించినా సర్కారు నిర్లక్ష్యమని విమర్శించడం సిగ్గుచేటన్నారు. కొండగట్టు లో 69 మంది చని పోయినా స్పందించని వారికి మమ్ములను విమర్శించే హక్కు లేదన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అప్రమత్తంగా, నిశ్చింతగా, ధైర్యంగా ఉండాలని కోరుతు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సహకార సంఘం చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కస్తూరి నరేందర్, బండ్లగూడ మేయర్ లతాప్రేమ్‌గౌడ్, జల మండలి డిజిఎం గోవింద్ గౌడ్, బండ్లగూడ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


సాలార్‌జంగ్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## సాలార్‌జంగ్ మ్యూజియాన్ని సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళవారం హైదరాబాద్ పాతబస్తీ నయాపూల్ మూసీనది ఒడ్డున ఉన్న సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించారు. సాలార్‌జంగ్ మ్యూజియం అధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు స్వాగతం పలికారు. సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు చైర్మన్‌గా ఉన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మొదటి సారి సాలార్‌జంగ్ మ్యూజియంను తిలకించటానికి వచ్చారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని జపానీస్ గ్యాలరీ, చైనీస్ గ్యాలరీ, యూరోఫియన్ ల్యాంప్ గ్యాలరీ, పింగాణీ గ్యాలరీ, యూరోఫియన్ మార్బుల్ గ్యాలరీ, సౌత్ ఇండియా ఆర్ట్ గ్యాలరీ, ఫ్రెంచ్ గ్యాలరీ, క్లాక్ గ్యాలరీ, గ్లాస్ గ్యాలరీ, పెయింటింగ్ గ్యాలరీలలోని అద్భుతమైన కళాఖండాలతో పాటు డబుల్ స్టెచ్, పాలరాతి ముసుగు సుందరి కళాఖండాలను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తిలకించారు. సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఎంతో సుందరమైన కళాఖండాల విశిష్టతగురించి గవర్నర్‌కు మ్యూజియం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సాలార్‌జంగ్ మ్యూజియం కీపర్లు డాక్టర్ కుసుం.డాక్టర్. బి.నాయక్, గైడ్ లెక్చరర్ రమణి, ఏఓ నాగేశ్వరరావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మురళీధరన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సాలార్‌జంగ్ మ్యూజియంను సందర్శించటానికి వచ్చిన సందర్భంగా మీర్‌చౌక్ ఏసిపి వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో మీర్‌చౌక్ పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కట్టుబడిన సర్కారు
### ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పరిరక్షణకు పొందుపర్చిన విధంగా అన్ని సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తున్నట్లు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీఇచ్చారు. మంగళవారం డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్‌డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భారతి నేతృత్వంలోప్రతినిధి బృందం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. చేయూత పథకం దివ్యాంగులకు ఫింఛన్‌లు రూ.4016 నుంచి రూ.6వేల వరకు పెంచి వెంటనే పంపిణీ చేయాలని, దివ్యాంగులందరికి రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌టసిసిలో ఉచిత ప్రయాణంకు వసతి కల్పించాలని, దివ్యాంగులకు కేటాయించిన ఉద్యోగాలు క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేయడానికి వెంటనే ఆదేశాలివ్వాలని, దివ్యాంగుల హక్కుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద 5శాతం కేటాయించాలని, ప్రతి శాఖలో 5శాతం లేదా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కోకన్వీనర్ కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం పట్టించుకోదా?: జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ పది రోజులుగా గాంధీ హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన బత్తు సిద్దేశ్వర్‌ను బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పది రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేప ట్టిన బత్తుల సిద్దే శ్వర్‌ను రాష్ట్ర ప్రభు త్వం పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని, ప్రజా పాలనలో బీసీల ప్రాణాలు పోతున్నా ఈ ప్రభుత్వానికి పట్టాదా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర కులగణన కోసం రోడ్ మ్యాప్‌ను ప్రకటించి ఆమరణ దీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ దీక్షను విరమింపజేయడానికి ప్రభుత్వ చర్యలు చేపట్టాలని కోరారు.


గాంధీ హాస్పిటల్‌లో సిద్దేశ్వర్‌ను పరామర్శిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఇతర బిసి నేతలు

## గ్రేటర్‌లో చెరువుల అభివృద్ధి, సుందరీకరణకు మూడురోజుల్లో సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలి
### పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.దానకిషోర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగర సంస్థ పరిధిలోని ఒక్కో జోన్‌లో ఐదు చెరువుల చొప్పున సుందరీకరణ, అభివృద్ధికి సంబంధించి మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ సిద్దం చేసి సమర్పించాలని జిహెచ్ఎంసి కమిషనర్, చెరువుల ప్రత్యేక కమిషనర్, జోనల్ కమిషనర్‌లను పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నగర పరిధిలోని చెరువుల సుందరీకరణ, అభివృ ద్ధిపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జోనల్ కమిషనర్‌లతో ముఖ్య కార్యదర్శి టెలి కాన్ఫరెన్సు నిర్వహించి పలు అంశాలపై దిశానిర్దేశనం చేశారు. చార్మినార్, ఎల్‌బినగర్, శేరిలింగంపల్లి, కుకట్‌పల్లి, సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్‌లలో ఒక్కో జోన్‌కు ఐదు చొప్పున 50 చెరువులను గుర్తించి సిఎస్‌ఆర్ నిధులతో సుందరీకరణ, అభివృద్ధి పనులనుచేపట్టాలన్నారు.

## అందెశ్రీ అధ్యక్షతన కాళోజీ అవార్డు ఎంపిక కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** ప్రతిష్టాత్మక 'కాళోజీ నారాయణరావు అవార్డు'కు అర్హులైన సాహితీవేత్తను ఎంపిక చేసేందుకు ప్రముఖ కవి అందెశ్రీ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ మొదటి సమావేశం మంగళవారం సచివాలయంలో జరిగింది. అందెశ్రీ అధ్యక్షతన కమిటీ సభ్యులు ఏనుగు నర్సింహారెడ్డి, సంగనభట్ల నర్సయ్య, పొట్టపల్లి శ్రీనివాస్, మెంబర్ కన్వీనర్ మామిడి హరికృష్ణ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు పేరుమీద ఏటా సాహితీ అవార్డు కింద గ్రహీతను సన్మానించి, జ్ఞాపికతో పాటు రూ.1,01,116 నగదునున అందజేస్తారు. ఈ అవార్డుకు దాదాపు 40 మంది సాహితీవేత్తలు దరఖాస్తు చేసుకున్నారు.

## వరదలను జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి: సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకి జిల్లాల్లో తీవ్రమైన ఆస్థి, ప్రాణ నష్టం జరిగిందని.. ఈ నేపథ్యంలో వరదలను కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల 22 జిల్లాల్లో తీవ్ర ఆస్థి, ప్రాణ నష్టం జరిగిందన్నారు. ఇప్పటికి దాదాపు 21 మంది మరణించగా, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. సుమారు 173 మండలాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో నష్టం తీవ్రంగా ఉందన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరత లేదు

### వారం రోజుల్లో గాంధీలో అందుబాటులోకి ఐవిఎఫ్ కేంద్రం.. నేను గాంధీలో పుట్టా.. దళిత బిడ్డను
### గాంధీ, కింగ్‌కోఠి ఆస్పత్రుల్లో మంత్రి దామోదర ఆకస్మిక తనిఖీలు


సికిందరాబాద్ గాంధీ ఆస్పత్రి రోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడిం చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కడా వైద్యుల కొరత లేదనీ, ఈనెల 14 లోగా వైద్య విద్యార్థుల భద్రతపై కేంద్రం అడిగిన వివరా లను పంపుతామని వెల్లడించారు. మంగళ వారం ఇక్కడి గాంధీ, కింగ్ కోఠి ఆసుపత్రులను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గాంధీ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సందర్భంగా ఆసుపనరతి సూపరింటెండెంట్ డా.రాజకుమారిని ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు చికిత్స పొందుతున్న బాధితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓపి బ్లాక్‌లో పర్యటించి జ్వర బాధితులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఆసుపత్రిలో వివిధ విభాగాలలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి బాగోగులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ తాను గాంధీలో పుట్టాననీ, దళిత బిడ్డనని పేర్కొన్నారు.

గాంధీ ఉస్మానియా ఆసుపత్రులకు వచ్చే వారంతా తన అక్కచెల్లెళ్లని పేర్కొన్నారు. దొరను కాదు, నా వాళ్లను సరిగా చూసుకోవడం తన వంతు బాధ్యతని వెల్లడించారు. ప్రతిపక్ష నాయకులు దొరల్లా మాట్లాడుతున్నారని వ్యాఖ్యా నించారు. దళితులు, గిరిజనులు, అట్టడుగు వర్గాలకు చెందిన పేదలకు కష్టం వస్తే ప్రభుత్వ ప్రభుత్వ దవాఖానాలకు వస్తారనీ, దొరలు కార్పొ రేట్ ఆసుపత్రులలో వైద్యం కోసం వెళతారన్నారు. వారం రోజుల్లో గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. డాక్టర్ల కోసం గాంధీలో హాస్టల్ భవనానికి త్వరలో శంకుస్థాపన చేస్తామనీ, ఇందుకోసం ఇప్పటికే రూ.79 కోట్లను ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిందని చెప్పారు. ఎక్కువ కాలం ఒకే చోట తిష్ట వేసిన వైద్యులను బదలీ చేశామనీ, అవసరమైన చోట కాంట్రాక్ట్ పద్ధతుల్లో వైద్యులను తీసుకుంటున్నా మన్నారు. ఇప్పటికే ఆసుపత్రులలో భద్రత కల్పించే విషయంపై ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించామన్నారు.

**కింగ్ కోఠి ఆస్పత్రిలో..**

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా కింగ్ కోఠి ఆసుపత్రిలోనూ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డుకు వెళ్లి పరామర్శించారు. ఆసుపత్రులో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంసిహెచ్ వార్డును పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు.

## ప్రతి జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫోర్స్‌లు ఏర్పాటు

### ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను వారాంతంలోగా అందించాలి
### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి


మంగళవారం సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్ఒడిలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టం వివరాలను ఈ వారాంతంలోగా సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల వలన జరిగిన నష్టం అంచనా వేయడంపై సిఎస్ సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు హెచ్ఒడిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. డిజిపి జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవి గుప్తా, వికాస్‌రాజ్, అరవింద్‌కుమార్, ముఖ్యకార్యదర్శులు దానకిషోర్, నవీన్‌మిట్టల్, కార్యదర్శులు రాహుల్‌బొజ్జ, రఘునందర్‌రావు, లోకేష్‌కుమార్, రోనాల్‌రోస్, ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ఇప్పటికే అనేక జిల్లాల్లో వరదలు, వానలు తగ్గుముఖం పట్టలేదని అన్నారు.

జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి సంబంధిత శాఖల బృందాలను క్షేత్రస్థాయిలో పంపి, తగు జిపిఎస్ కో ఆర్డినేట్‌లతో సహా సమర్పించాలన్నారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫోర్స్‌లను ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులు, సిబ్బంది, పరికరాల వివరాలను వెంటనే సమర్పించాలన్నారు. ఈ వర్షాలు, వరదల వల్ల ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి ఎండి అశోక్‌రెడ్డి, ఎస్‌పిడిసిఎల్ సిఎండి ముషారఫ్ అలీ, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యవసాయ వర్సిటీ 10వ వ్యవస్థాపక దినోత్సవం

### విద్యార్థులు నిరంతర అధ్యయనంపైనే దృష్టి పెట్టాలి
### అతిథులుగా హాజరైన కేంద్రీయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు, పిజెటిఎస్ఎయు ఇన్‌చార్జి ఉపకులపతి రఘునందన్‌రావు


జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

**హైదరాబాద్ (అత్తాపూర్), సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం 10వ వ్యవస్థాపక దినోత్స వాలు సోమవారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు అతిథిగా హాజరై గుడ్‌క్వాలిటీ ఎడ్యుకేషన్ ఈజ్ ద సిన్యుయేషన్ అనే అంశం పై ఉపన్యసించారు. రాష్ట్రానికి కీలకమైన వ్యవసాయ రంగానికి పిజెటిఎస్ఎయు ఒక ఆభరణం వంటిదన్నారు. విద్య, జ్ఞానం అనేవి చాలా పదునైన అస్త్రాలని వాటితోనే సర్వ సవాళ్లను పరిష్కరించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. విద్య అంటే చాలా లోతైనా అంశమని వర్ణించారు. దేశంలో నూతనంగా ప్రవేశపెట్టిన విద్యావిభానం విద్యకు సరికొత్త నిర్వచనం ఇచ్చిందన్నారు. విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకునే అవకాశాన్ని ఈ విధానం అవకాశం కల్పిస్తుందన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నిరంతరం నేర్చు కోవడంపైనే దృష్టిపెట్టాలని, అప్పుడే వికసిత భారత్ సాధ్యమవుతుందన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఉన్న మానవవనరులను సద్వినియోగం చేసుకోవాలని టెక్నాలజీలను ఉపయోగించుకొని తయారీ రంగంలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అదేవిధంగా మహిళా శక్తిని పూర్తి స్థాయిలో సద్వినియోగ పరుచుకుంటే దేశం కొన్నేళ్లలోనే ప్రపంచంలో ప్రథమ స్థానానికి వెళుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి వంటి మహా మహులు గతంలో ఉమ్మడి వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారని ఆ వారసత్వం కొనసాగింపుగా పదేళ్ల క్రితం ఏర్పాటైన పిజెటిఎస్ఎయు మరింత పురోగతి సాధించారని ప్రొఫెసర్ జగదీశ్వర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. పిజెటిఎస్ఎయు భోదన, పరిశోధన, విస్తరణ రంగాల్లో అనేక మైలురాళ్లు సాధించిందని వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఎపిసి, పిజెటిఎస్ఎయూ ఇన్‌చార్జి ఉపకులపతి రఘునందన్‌రావు వివరించారు .తెలంగాణ సోనా సహా సుమారు 67 నూతన వంగడాలని విడుదల చేశామన్నారు. అవసరాలకు అనుగుణంగా కొత్త కళశాలల్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం రుణమాఫీ సహా అనేక రైతు కేంద్రీకృత పథకాలను అమలు చేస్తుందన్నారు. అందుకు అనుగుణంగా మనమందరం రైతాంగ సేవలకి పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.


ప్రజావాణిలో దరఖాస్తుదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి.చిన్నారెడ్డి.

## 'ప్రజావాణి'కి అందిన దరఖాస్తులు 611

**హైదరాబాద్ (బేగంపేట), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 611 దరఖాస్తులు అందాయి. వీటిలో ఎస్సీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 149దరఖాస్తులు, బీసీ వెల్ఫేర్‌శాఖకు సంబంధించి 123 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 94దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 57 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 54 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 134దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చినవారి సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులను స్వీకరించారు.

## నేటి నుంచి దోస్త్ స్పెషల్‌డ్రైవ్ ఫేజ్

### 9 వరకు దరఖాస్తుల స్వీకరణ
### 11న సీట్ల కేటాయింపు, 13లోపు కాలేజీల్లో చేరాలి
### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ తెలంగాణ(దోస్త్)-2024లో భాగంగా ఇప్పటికే మూడు విడతల్లో సీట్ల కేటాయింపు చేసి స్పెషల్ ఫేజ్ కూడా అవకాశం కల్పించారు. అయితే మొన్నటి వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో నేటి(సెప్టెంబర్ 4) నుంచి దోస్త్‌లో స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 4 నుంచి 9 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమయంలోనే వెబ్ ఆప్షన్లకి అవకాశమిచ్చారు. ఈ నెల 9న స్పెషల్ కేస్ వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. అనంతరం ఈ నెల 11న సీట్లను కేటాయించనున్నారు. సీటు పొంది విద్యార్థులు ఈ నెల 13 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని.. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తయిన వారు ఈ నెల 14లోపుగా ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే దోస్త్‌లో దరఖాస్తు చేసుకొని సీటు రాని విద్యార్థులందరూ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో దరఖాస్తు చేసుకోవాలని లింబాద్రి సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రకటనలో తెలిపారు.


ప్రొ.కొదండరాంను సన్మానిస్తున్న తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

## ప్రొ.కొదండరాంను విద్యామంత్రిగా చేస్తేనే యూనివర్సిటీల ప్రగతి

### ఆత్మీయ సన్మానంలో పలువురు ప్రొఫెసర్లు

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రిగా ప్రొ. కొదండరాంను చేయడం ద్వారనే యూనివర్సిటీలు ప్రగతిపథంలో ముందుకు సాగుతాయని ప్రముఖ విద్యావేత్త ప్రొ.హరగోపాల్, టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సింహారెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి, మాజీఉన్నత విద్యామండలి చైర్మన్ పాపిరెడ్డి, పలువురు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ముక్తకంఠంతో పేర్కొన్నారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్‌లో 12 వర్సిటీల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తెలంగాణ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో టిజెఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొ.కొదండరాంకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ప్రొఫెసర్లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా సాఫల్యం చేసిన మేధావి ప్రొ.కొదండరాంకు మంత్రి పదవి ఇస్తే యూనివర్సిటీల్లో నెలకొన్న అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. వివిధ వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసఉర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# బరువెక్కిన గుండెకు బిఆర్ఎస్ భరోసా

### వరద బాధితులను ఓదార్చిన మాజీ మంత్రులు

### నిత్యావసర సరకులను అందజేసిన హరీశ్‌రావు, సబిత ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, పువ్వాడ



**ఖమ్మం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఆకాల వర్షాలతో వరద బీభత్సానికి ఖమ్మం అతలాకుతలమైంది. జన జీవనం స్తంభించిపోయింది. వరదల దాటికి జనం నిరాశ్రయులయ్యారు. కట్టుబట్టలే మిగిలాయి. సర్వం కోల్పోయి అనాధలుగా మిగిలిన ప్రజలను ఓదార్చేందుకు బరువెక్కిన గుండెకు భరోసా కల్పించేందుకు బిఆర్ఎస్ మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కొంకెరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డిలతో కూడిన బృందం బాధితులను పరామర్శించి ఓదార్చారు. మంగళవారం ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లి పంచాయితి రాజీవ్ గృహ కల్ప వరద బాధితులను కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులు ఎస్.కె.రజియా, కొండవీటి జ్యోతి పలువురు మహిళలను కలిసి వరద దాటికి జరిగిన నష్టం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని అన్ని గృహాలను కలియ తిరిగి బాధితులను ఓదార్చారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైనా బాధితులకు బియ్యం,పప్పు,చింతపండు, ఇతర నిత్యావసరాలను పంపిణీ చేశారు. అనంతరం ఖమ్మం నియోజకవర్గంలోని కాల్వొడ్డు బొక్కలగడ్డ ప్రాంతంలో పర్యటించి వరద తాకిడి ఏ మేరకు జరిగింది ప్రజలకు జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు మీ వద్దకు వచ్చామని స్వయంగా కలుసుకొని మిమ్మలను ఓదార్చేందుకు మీచెంతకు రావటం జరిగిందని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. జరిగిన విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు బాధితులకు అందించి అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

### మాజీ మంత్రుల వాహనాలపై కాంగ్రెస్ రాళ్లదాడి

వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, జగదీశ్వర్‌రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి ప్రయాణిస్తున్న వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లదాడి చేశారు. అడ్డు వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్‌రెడ్డిపై దాడిచేయడంతో అతను కాలు విరిగి తీవ్ర గాయాలుపాలయ్యాడు. అతనితో పాటు మరికొందరికి గాయాలయ్యాయి. అక్కడే ఉన్న పోలీసులు ఆందోళన కారులను అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడి తమపై హత్యాయత్నానికి పాల్పడ్డారని అడ్డు వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్త సంతోష్‌రెడ్డిపై దాడి చేసి కాలు విరగొట్టారని మరికొంతమందికి గాయాలయ్యాయని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితరులు ఫిర్యాదు చేశారు.

## వరదవల్ల దెబ్బతిన్న రోడ్లకు రూ.1,200 కోట్లు వ్యయం

### ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాల దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయడానికి సుమారు రూ.1200కోట్లు ఖర్చుచేయాల్సి ఉంటుందని ప్రాథమి అంచనా బట్టి తెలుస్తుందని ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ప్రస్తుతం దెబ్బతిన్న రహదారులు తాత్కాలిక మరమ్మత్తులు చేయడానికి తక్షణ అవసరంగా రూ.256కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుందని ఆర్‌అండ్‌బి శాఖ ఇంజనీర్లు అంచనా వేసినట్లు మంత్రి వివరించారు.


**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad-500063
Contact No. : 040-23295940, Email Id: stars.mpcsl@starsmcsl.in (Regd. No. MSCS/CR/940/2014)

**NOTICE**

THE 11TH ANNUAL GENERAL MEETING OF THE MEMBERS OF STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED IS SCHEDULED TO BE HELD ON 27TH DAY OF SEPTEMBER, 2024 ON FRIDAY AT 11:00 A.M. AT ITS REGISTERED OFFICE.

**AGENDA**

1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2023-24.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2023-24.
4. To consider and approve the Audit Compliance Report.
5. To consider and approve the disposal of net profit.
6. To consider and approve the creation of specific reserve and other funds and their actual utilization.
7. To consider and approve the annual budget for the Financial Year 2025-26.
8. To consider and approve the annual action plan for the Financial Year 2025-26.
9. To apprise the list of employees who are relatives of members of the Board or of the Managing Director, if any.
10. To consider and approve the amendments of Bye-Laws, due to the MSCS (Amendment), Act 2023.
11. To apprise the formulation of Code of Conduct for the members of the Board.
12. To apprise the members about the re-conduct of elections of Board by Cooperative Election Authority.
13. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2024-25.
14. To brief the members about the status of payment made through "CRCS Sahara Refund" Portal, till 31.03.2024, in compliance to the order of Hon'ble Supreme Court Dated-29.03.2023.
15. Any other item, if any, with the permission of Chairman.

Place : Hyderabad
Date : 29th August, 2024

By order of the Board
For Stars Multipurpose Co-operative Society Limited
Managing Director

Note:
In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 12:00 p.m. on the same day i.e. 27/09/2024 and that no quorum shall be necessary in the adjourned meeting.


# 40 యేళ్ల దౌత్యబంధానికి ప్రతీక బ్రూనే పర్యటన

## ప్రధాని మోడీకి సాదరస్వాగతం పలికిన బ్రూనే యువరాజు



**బందర్‌షేరిబేగవాన్(బ్రూనే), సెప్టెంబరు 3:** తూర్పువైపు చూపు కీలక విదేశాంగ విధానంతో ముందుకు వెళుతున్న భారత్ తూర్పు, ఆగ్నేయాసియా దేశాలతో మంచి సంబంధాలను పెంచుకుంటూ పోతోంది. ఇందులోభాగంగానే ప్రధానిమోడీ బ్రూనేరాజు సుల్తాన్ హాజీ హస్సనల్ బోల్కియా ఆహ్వానంమేరకు మంగళవారం రాజధానిలోని ప్రధాన ఎయిర్‌పోర్టులో దిగారు. 40 ఏళ్లుగా కొనసాగు తున్న దౌత్య బంధానికి నిదర్శనంగా భారత్‌బ్రూనే సంబంధాలు పటిష్టం అయ్యాయని ఈ సంద ర్భంగా మోడీ ట్వీట్ చేసారు. బ్రూనే యువ రాజు హాజ ఆల్‌ముతాదీ బిల్లా ప్రధానిమోడీకి ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. ఇండోపసిఫిక్ విధానం, తూర్పువైపు విదేశాంగ కార్యా చరణలో భాగంగా బ్రూనే అత్యంత కీలకమైన విదేశీ భాగ స్వామి అని పేర్కొన్నారు. ద్వైపాక్షిక, బహుపాక్షిక అంశాల్లో పరస్పర సహకారం ఎప్పటికీ కొన సాగుతుందన్న ఆశాభావం వ్యక్తంచేసారు. చరిత్ర, సంస్కృతి, సాంప్రదా యాలపరంగా దశాబ్దా లుగా కొనసాగుతున్నట్లు మోడీ హర్షం వ్యక్తంచేసారు. ఈసందర్భంగా ప్రధాని బ్రూనేలోని భారత హైకమీషన్‌లో కొత్త ఛాన్సరీ విభాగం ప్రారంభించారు. జ్యోతిప్రజ్వలన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. భారత హైకమిషన్ కార్యాలయవద్దకే వచ్చిన సుమారు 14 వేల మంది భారత సంతతి పౌరులు, ప్రముఖులతో మోడీ ముచ్చటించారు.

భారత్‌కు చెందిన వైద్యులు, టీచర్లు బ్రూనె దేశం హెల్త్‌కేర్, విద్యారంగాల్లో కీలకపాత్రపోషిస్తుండటం భారత్‌కు గర్వకారణమని, దేశప్రతిష్టను మరింత ఇనుమడింపచేసిందని మోడీ అన్నారు. మోడీ తన పర్యటనలోభాగంగా అంతర్జాతీయ ప్రసిద్ధిచెందిన ఓమర్ ఆలీ సైపుద్దీన్ మసీదును సందర్శించారు. బ్రూనే దేశ ఆధ్యాత్మిక మతపరమైన వ్యవహారాల మంత్రి పెహిన్ దాటో ఉస్తాజ్ హాజీ అవాంగ్ బదరుద్దీన్ ప్రధాని వెంట ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆరోగ్యమంత్రి దాటో డా. హాజీ వమ్మద్ ఇషామ్ కూడా మసీదు ప్రాశస్త్యాన్ని ప్రధానికి వివరించారు. బ్రూనేకు చెందిన 28వ సుల్తాన్ ప్రస్తుత సుల్తాన్ తండ్రి ఓమర్ ఆలీ సైపుద్దీన్-3 స్మారకంగా ఆయన పేరుపెట్టారు. ప్రస్తుత బ్రూనేరాజు తండ్రి ఓమర్ ఆలీ 1958లో ఈ మసీదును నిర్మాణంచేపట్టి అదే ఏడాది పూర్తిచేసారు. ఇపుడు ఈ మసీదు అంతర్జాతీయంగా అత్యంత పవిత్ర కేంద్రంగా మారింది. ఇదిలా ఉంటే రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గత ఏడాది 286.20 మిలియన్ డాలర్లుగా ఉంది. రక్షణరంగంలో పరస్పర సహకారం కోసం ఒప్పందం జరిగింది 2016లో జరిగిన ఈ ఒప్పందాన్ని 2021లో మళ్లీ పునరుద్ధరించారు. బ్రూనేనుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతిచేసుకుంటుంది. చమురుతోపాటు సహజవాయు దిగుమతులు కూడా బ్రూనేనుంచే భారత్ ఎక్కువగా తీసుకుంటున్నది.

# భారత్ క్రీడా రాజధానిగా హైదరాబాద్‌ను మార్చాలన్నదే యత్నం

### గచ్చిబౌలి స్టేడియంలో ఇంటర్ కాంటినెంటల్ కప్ ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని,హైదరాబాద్‌ను భారత దేశానికి క్రీడా రాజధానిగా మార్చాలన్నదే మా ప్రయత్నమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియంలో ఇంటర్ కాంటినెంటల్ కప్(4వ ఎడిషన్)- 2024ను ప్రారంభించారు. భారత్ వర్సెస్ మారిషస్ మ్యాచ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. నాలుగు దేశాల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య హైదరాబాద్‌లో నిర్వహించడం,హైదరాబాద్‌లో ఇంతపెద్ద స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఫుట్‌బాల్‌కి తిరిగి పూర్వవైభవం తీసుకొ స్తామని చెప్పారు. త్వర లోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించ బోతున్నామని తెలిపారు. భారత్‌కి స్పోర్ట్స్ రాజధానిగా హైదరాబాద్‌ను మారుస్తామన్నారు. ఆఫ్రో ఏసియన్ గేమ్స్ తర్వాత గచ్చిబౌలి స్టేడియంలో జరుగుతున్న అంర్జా తీయ మ్యాచ్ ఇదేనన్నా రు. 15 ఏళ్ల తర్వాత గచ్చిబౌలిలో అంతర్జా తీయ మ్యాచ్‌లు జరుగుతున్నాయని పేర్కొన్నా రు. అన్ని జట్లకు, ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 6న సిరియా వర్సెస్ మారిషస్ మ్యాచ్, 9వ తేదీన భారత్ వర్సెస్ సిరియా మ్యాచ్ జరగనుంది. ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ మ్యాచులకు అనుగుణంగా గచ్చిబౌలి స్టేడియాన్ని ప్రభుత్వం పునరుద్దరించింది. ఈ పోటీల కోసం రూ.15కోట్లతో గచ్చిబౌలి స్టేడియాన్ని రాష్ట్ర ప్రభుత్వం రెనోవేట్ చేసింది.

# తెలుగు రాష్ట్రాల వరద బాధితులకు సినీపరిశ్రమ అండ

### బాలకృష్ణ, మహేశ్‌బాబు, ఎన్టీఆర్ సహా భారీ విరాళాలు


### ధన్యవాదాలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి, నారా లోకేశ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరద బాధితులకు సాయం అందించి అండగా నిలిచేందుకు టాలీవుడ్ సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. ఇందులో భాగంగా రెండు రాష్ట్రాలకు మంగళవారం పలువురు విరాళాలను ప్రకటించారు. నందమూరి బాలకృష్ణ తన వంతుగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఏపి సిఎ సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు అందిస్తున్నానని తెలిపారు. రెండు రాష్ట్రాల్లో త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. సూపర్ స్టార్ మహేశ్‌బాబు రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి ఆయన రూ.1 కోటి విరాళాన్ని ప్రకటించారు. ఏపీ,తెలంగాణ సిఎం రిలీఫ్ ఫండ్స్‌కు తాను రూ.50లక్షల విరాళం ఇస్తున్నట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి చెరో 50 లక్షల రూపాయలను ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో వరద బీభత్సం తనను కలచివేసిందని ఆయన ట్వీట్ చేశారు. అతి త్వరగా తెలుగు ప్రజలు కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. అలాగే నటులు విశ్వక్‌సేన్ రెండు రాష్ట్రాలకు 10 లక్షల (చెరో రూ.5లక్షల చొప్పున)రూపాయలు, సిద్ధు 30 లక్షల (చెరో రూ.15లక్షల చొప్పున) రూపాయలు, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాత ఎస్ రాధాకృష్ణ, నాగవంశీలు కలిసి 50 లక్షల రూపాయలు చొప్పున సిఎం సహాయ నిధికి జమ చేశారు. అలాగే ప్రొడ్యూసర్ అశ్వనీదత్ ఆంధ్రప్రదేశ్‌కు 25 లక్షల రూపాయల సాయం ప్రకటించారు. వరద బాధితులకు భారీ విరాళాన్ని ప్రకటించిన నటులందరికీ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్ఎస్ఎస్‌పై బహుజనులు యుద్ధం చేయాలి

### మాజీ ఎంపి విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కులగణన ముప్పు అంటున్న ఆర్ఎస్ఎస్‌తో బిసి ఎస్సీ యుద్ధం చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కులగణన చేస్తే దేశం మునిగిపోతుందా? ఆర్ఎస్ఎస్ బిజెపి దేవుళ్ళపేరుతో రాజకీయాలు చేస్తుందని ఆయన తెలిపారు.



## వరద సహాయక చర్యల కోసం రూ.30లక్షల విరాళం ఇచ్చిన గవర్నర్

### రెడ్‌క్రాస్ సొసైటీకీ చెక్ అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 3:** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సహాయక చర్యల కోసం రూ.30లక్షల విరాళం ఇచ్చారు. తన నిధుల్లో నుంచి రూ.30లక్షల రెడ్ క్రాస్ సొసైటీకి ఇచ్చారు. తక్షణ వరద సహాయం అందించాలని ఆయన రెడ్ క్రాస్ సొసైటీకి సూచించారు. ఇదే సమయంలో భారీగా కురుస్తున్న వర్షాలు,వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెడ్ క్రాస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎస్ఎస్ఎస్, ఎన్జీవోలు ప్రభుత్వంతో కలిసి పని చేయాలన్నారు. భయాందోళన అవసరం లేదని ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం చెప్పారని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అజయ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవంలో చేనేత శాలువాలను వాడాలి

### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఈ నెల 5న నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా చేనేత రంగంలో ఉత్పత్తి అయిన శాలువాలను ఉపయోగించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యా శాఖ అధికారులను కోరారు. చేనేత వస్త్రాలను ఉపయోగించినట్టయితే దాని వెనుక ఉన్న నేతన్నలందరికీ ఆర్థికంగా సహకారం చేసినట్టు ఉంటుందన్నారు. ప్రభుత్వం పక్షాన తాను విద్యా శాఖ అధికారులను కోరుతున్నట్టు తెలిపారు. సెప్టెంబర్5న టీచర్స్ డే రోజు సింతటిక్ శాలువాలకి బదులుగా కాటన్ శాలువాలను వాడాలని కోరారు. గణేష్ ఉత్సవాల సందర్భంలోనూ అతిథులు వచ్చినప్పుడు కానీ ఏ ఇతర సందర్భంలో అయినా సింథటిక్ శాలువాలు ఉపయోగించే బదలు కాటన్‌నే వాడాలని కోరారు.

## సైబర్ నేరగాళ్లకు ట్రాయ్ చెక్..

### 2.75 లక్షల సెల్‌ఫోన్ల కనెక్షన్లు కట్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అంతకంతకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలను నివారించేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ (ట్రాయ్) కఠిన చర్యలకు ఉపక్రమించింది. అమాయకులను ముంచేందుకు సైబర్ నేరగాళ్లు, వారి అనుచరులు వాడుతున్న సెల్‌ఫోన్ల నంబర్లను వెంటనే నిలిపివేయాలని పోలీసుల సూ చనలను పరిగణలోకి తీసుకున్న ట్రాయ్ ఈ మేరకు ఆయా సెల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటి వరకు సైబర్ నేరాలు, గోల్‌మాల్ కార్యకలాపాలకు వాడిన 2.75 లక్షల సెల్‌ఫోన్ల కనెక్షన్లను సెల్ కంపెనీలు కట్ చేశాయి. ఇదే సమయంలో సిం కార్డులు ఏక మొత్తంలో కొనే 50కి పైగా కంపె నీలను బ్లాక్ లిస్టులో పెట్టాయి. దేశ టెలికాం రంగంలో ఇదో కీలక మైలురాయిగా పోలీసులు చెబుతున్నారు.

# కిన్నెరసాని వరద ప్రవాహానికి ఇద్దరు మృతి

### ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరిది

### రెండురోజుల క్రితం గల్లంతు

**ఇల్లెందు, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు, చెరువులు, నాలాలు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. వరద వుధృతికి కొట్టుకుపోయి అనేక మంది ప్రాణాలను సైతం విడుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లచ్చగూడెంకు చెందిన బావ, బావమరిది బందువుల శుభకార్యానికై వెళ్లి తిరిగి వస్తుండగా పినపాక మండలం ఆళ్లపల్లి సమీపంలోని కిన్నెరసాని వాగు వ్రాహంలో చిక్కుకుని ఆదివారం రాత్రి గల్లంతయ్యారు. ఆదివారం రాత్రి ఇంటికి తిరిగి వస్తారని కుటుంబ సభ్యులు భావించిన నేపథ్యంలో సోమవారం వరకు ఇంటికి చేరకపోవడంతో బందువులను, తోటి స్నేహితుల వద్దసైతం గాలించినప్పటికీ ఆచూకీ తెలవకపోవడంతో ఒకే కుటుంబానికి చెందిన కోరం వెంకటేశ్వర్లు,(28), దొడ్డ సాయికుమార్(25)ల ఆచూకీకై కుటుంబ సభ్యులు టేకులపల్లి మండలం బోడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఇద్దరి సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేయగా ఆదివారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆళ్లపల్లి మండలం రాయపాడు సమీపంలో చివరిగా సిగ్నల్స్ కట్‌ఇయినట్లు పోలీసుల గుర్తించారు.

ఇద్దరూ ద్విచక్రవాహనంపై వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలపడంతో రాయపాడు కిన్నెరసాని వాగులో వరద ఉధృతికి కొట్టుకుపోయినట్లుగా భావించి పోలీసులు, డీడీఆర్ ఎఫ్ బృందాలు రెండు రోజులుగా గాలింపు చర్యలను చేపట్టారు. మంగళవారం ఉదయం బోడు ఎస్సై శ్రీకాంత్, తహసిల్దార్ నాగ భవాని ఆధ్వర్యంలో కిన్నెరసాని వాగు ప్రాంతాలలో తనిఖీలు చేపట్టగా లక్ష్మీదేవిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని చింతకుంట, తోకబంద ప్రాంత సమీపంలో కోరం వెంకటేశ్వర్లు, దొడ్డ సాయికుమార్ మృతదేహాలుగా గుర్తించారు. పోలీసులకు వచ్చిన ఫిర్యాదులో బాగంగా విచారించి కుటుంబ సభ్యలకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యుల నిర్ధారణతో పోలీసులు అక్కడే పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు మృత దేహాలను అప్పజెప్పారు. ఒకే కుటుంబానికి చెందిన బావ, బావమరుదుల బందువుల శుభకార్యానికై వెళ్లి వరద ఉధృతిలో కొట్టుకుపోయి మరణించడంతో ఆగ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. కోరం వెంకటేశ్వర్లకు భార్య, రెండు సంవత్సరాల పాప ఉండగా, సాయికుమార్‌కు 9నెలల క్రితమే వివాహం జరిగినట్లు సమాచారం. ఏది ఏమైనా ఒకే గ్రామానికి ఒకే కుటుంబానికి చెందిన వారు వరద ప్రవాహంలో చిక్కి మరణించడంపై కుటుంబ సభ్యుల రోధనలు వర్ణణాతీతం.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తడుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

(12-09-24) బాన్స్‌వాడా - బస్ స్టాండ్; PCV9SGL8337701, 8344794, 8413242, 8520023. గజ్వేల్ - పీడ్బేడ్; PEJ6SGL8185425, 8223780, 8311777, 8325521, 8359405, 8388549, 8395885, 8439770, 8520297. హుస్నాబాద్ - అక్కన్నపెట్ చౌరాస్తా; P59MSGL8133505, 8144655, 8187113, 8210618, 8291807, 8488656. ఖమ్మం - గాంధి చౌక్; PB54SGL8198989, 8246372, 8331022, 8343710, 8412272. కోరుట్ల; PV44SGL8203464, 8224738, 8247129, 8354039, 8380102, 8461968, 8473064. కొత్తగూడెం - మధుర బస్తి; P7B6SGL7019689, 7720544, 8235094, 8325929, 8425059. మంచిర్యాల - హైదరాబాద్ రోడ్; P544SGL8217309, 8333029, 8490095. మణుగూరు - అశోక్ నగర్; P21QSGL8308314, 8332213, 8521778. నల్గొండ; P558SGL8287011. పటాన్‌చెరు; PY29SGL8325763, 8447476. తాండూర్ - ఇందిరా చౌక్; PDA6SGL8264506, 8472138. వనపర్తి - రాజీవ్ చౌక్; PCX9SGL8278039, 8368084. వరంగల్ - సూబేదారీ; PB55SGL8188736, 8198275, 8199838, 8224916, 8251765, 8252052, 8365733, 8518549. (13-09-24) ఆర్మూర్ - అంబేడ్కర్ చౌరాస్తా; PB56SGL8323907, 8334278, 8440562, 8475742, 8516597. చౌటుప్పల్ - మార్కెట్ ఏరియా; P56MSGL8320792, 8490081. ఇబ్రాహింపట్నం; P19WSGL8198660, 8203353, 8379322, 8396838, 8477274, 8494772. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; P71MSGL8197574, 8216814, 8247090, 8353222, 8395491, 8421481, 8423908, 8449106, 8474456, 8506575. నర్సంపేట్ - జయ్ శ్రీ థియేటర్; P23DSGL7864235, 8238433, 8251732, 8371345, 8410790, 8449286, 8464464, 8461708, 8490348, 8513165. నిజామాబాద్ - వినాయక్ నగర్; PCX5SGL8215960, 8227386, 8236221, 8298535, 8302722, 8313660, 8335540, 8382473, 8408430, 8450434, 8462812, 8477369, 8487705, 8519105. పెద్దపల్లి - సుభాష్ నగర్; PZ33SGL8186184, 8269030, 8337941, 8365641, 8393846. శంషాబాద్; PY30SGL8202488, 8203894, 8202707, 8237946, 8380620, 8492180, 8501751. వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL7899576, 8190689, 8410935, 8406273, 8449922. ఇల్లెందు - బుగ్గవాగు; P20QSGL8225201, 8261357, 8268808, 8275577, 8356223, 8396436. జహీరాబాద్ - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PER4SGL8382233, 8454082, 8479949, 8493744, 8502742. (14-09-24) ఆదిలాబాద్ - ద్వారకా నగర్; PV97SGL8183469, 8246809, 8311989, 8341631, 8435947, 8456512, 8463569, 8462152, 8476926. భోంగీర్ - హైదరాబాద్ రోడ్; PCW1SGL8325032, 8411449, 8505067, 8513462. NAGAR; గోదావరిఖని - కళ్యాణ్ నగర్; P6W4SGL8214888, 8236748, 8266128, 8386308, 8506432. జగ్త్యాల్ - ధర్మపురి రోడ్; PCW6SGL8184159, 8203622, 8242895, 8371482, 8380750, 8385585. జనగాం - బాలాజీ నగర్; PCW7SGL8248231, 8293011. సతుపల్లి - సూపర్ మార్కెట్; P94HSGL7771433, 8215656, 8216053, 8213948, 8334250, 8369084, 8441393, 8452071, 8459977, 8489719, 8503588. (17-09-24) హాలియా - దేవరకొండ మైన్ రోడ్; P96USGL8189260, 8198551, 8214851, 8247498, 8338264, 8381909, 8415200, 8415792, 8428891, 8464397, 8493415, 8519036. నిర్మల్ - గంగా కాంప్లెక్; PU60SGL8191546, 8204229, 8241287, 8277421, 8288130, 8336484, 8373269, 8369286, 8385710, 8384689, 8429551, 8449480, 8464661, 8473267, 8492762. (18-09-24) కరీంనగర్ - సీవీఆర్ఎన్ రోడ్; PCW8SGL8197232, 8225964, 8263757, 8275903, 8324588, 8320386, 8347173, 8414315, 8478828. ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 7789210, 7940575, 8160722, 8167487, 8227828, 8236791, 8323463, 8325345, 8382580, 8382957, 8381520, 8410695, 8409349, 8449167, 8447672, 8494205. మిర్యాలగూడ; P7B7SGL7772667, 8158580, 8185594, 8199727, 8269010, 8263897, 8309182, 8314651, 8380722, 8423325, 8505107. నాగర్‌కర్నూల్; P21DSGL8184683, 8202483, 8352301, 8356328, 8472526. నిజామాబాద్ - కపిల హోటెల్ రోడ్; PB94SGL8241130, 8249319, 8356288, 8466424, 8477198, 8518808. సదాశివపేట్ - రాచయ్య నగర్; P91HSGL7888320, 8211115, 8221927, 8250192, 8268500, 8307877, 8335522, 8347171, 8345128, 8346390, 8355412, 8448223, 8478997, 8513007. సిద్దిపేట్ - మెదక్ రోడ్; PU57SGL8227343, 8269922, 8267731, 8301989, 8333068, 8409974, 8466997, 8515527. (19-09-24) భద్రాచలం - ఆర్‌టీసీ బస్ స్టాండ్; PEK5SGL8186543, 8237124, 8289163, 8424527, 8441327, 8447973. మెదక్ - టీఐ బ్రాహ్మణ్ స్ట్రీట్; PCX2SGL8188903, 8240170, 8250095, 8356224, 8385649, 8437691, 8451082, 8465598. సంగారెడ్డి; P4D3SGL7991338, 8202009, 8223038, 8322578, 8324079, 8337176, 8332761, 8365765, 8408108, 8469797, 8517813. సిరిసిల్ల - మైన్ రోడ్; PB66SGL8215931, 8266176, 8286393, 8334869, 8358632, 8386799, 8399089, 8434917, 8464358, 8460627, 8475501, 8488095, 8505796. (20-09-24) భోధన్ - నాందేడ్ మైన్ రోడ్; PEJ7SGL7832213, 8077733, 8186641, 8213474, 8298994, 8307732, 8346802, 8344662, 8354207, 8367887, 8368288, 8412305, 8449538, 8464123, 8474477, 8486916, 8517035. గద్వాల్ - రాజీవ్ మార్గ్; P4J7SGL7464924, 7540154, 7626975, 7659936, 7731185, 7794375, 7969240, 8022736, 8055454, 8192907, 8253478, 8265782, 8263029, 8292017, 8300869, 8342292, 8343439, 8386132, 8406466, 8427711, 8435845, 8463570, 8494277, 8501895, 8507236. మెట్‌పల్లి - మేన్ రోడ్; PEF7SGL8265728, 8265044. సహద్‌నగర్ - వెంకటేశ్వర కాలోనీ; PCX7SGL7794617, 7806925, 7800774, 8203826, 8236167, 8249064, 8249345, 8265700, 8396070, 8410584, 8479524, 8520640. వరంగల్ - కేయూ క్రాస్ రోడ్; P592SGL7728444, 7956787, 7980232, 8118793, 8235483, 8268521, 8338437, 8335259, 8428364, 8438771, 8491442. (21-09-24) భూపాలపల్లి - మైన్ రోడ్; PCW2SGL8242062, 8241333, 8237807, 8279401, 8289404, 8421856, 8421429, 8421862, 8452204, 8461869, 8462430, 8493103, 8515755. కామరెడ్డి - నిజామ్‌సాగర్ రోడ్; P86QSGL7993294, 8192813, 8193526, 8203325, 8203734, 8237052, 8246515, 8249045, 8270021, 8264138, 8291348, 8300954, 8310899, 8307936, 8338213, 8330465, 8329866, 8342978, 8352567, 8354067, 8358488, 8372981, 8366936, 8381535, 8399797, 8394241, 8414734, 8422926, 8424883, 8422441, 8427077, 8453321, 8453593, 8453922, 8489311, 8504403, 8516260.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ది గోట్ ప్రీ రిలీజ్ ఈవెంట్

దళపతి విజయ్, క్రియేటివ్ డైరెక్టర్ వెంకట్ ప్రభుల మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ ది గోట్ (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్). ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై లిమిటెడ్‌పై కల్పాతి ఎస్ అఘోరమ్, కల్పాతి ఎస్ గణేష్, కల్పాతి ఎస్‌సురేష్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఈపాన్ ఇండియా మూవీ తెలుగు వెర్షన్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే సెన్సేషనల్ కంటెంట్‌తో నేషనల్ వైడ్‌గా ఈ సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.



ది జిఓఎటి' సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వెంకట్ ప్రభు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ది గోట్ మూవీ హోల్సమ్ ఎంటర్‌టైనర్. థియేటర్స్‌లో అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు.దళపతి విజయ్‌ని చాలా కొత్తగా ప్రజెంట్ చేశాం. సెప్టెంబర్ 5న థియేటర్స్‌లో సినిమా చూసి ఎలా వుందో చెప్పండి. విజయ్, ప్రశాంత్, ప్రభుదేవ, జయరాం ఇలా ఎంతో మంది బిగ్‌స్టార్స్‌తో పని చేయడం ఇదే తొలిసారి. విజయ్ సినిమా, అలాగే ఎజిఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ 25వ సినిమాని డైరెక్టర్ చేయడం ఆనందంగా వుంది. ఏడాదిలో ఈ సినిమా చేశాం. ఇదే సినిమా హాలీవుడ్‌లో చేస్తే చాలా టైం, బడ్జెట్ తీసుకుంటారు. ఇలా చేయడానికి రాజమౌళి స్ఫూర్తి. ఆయనకి పెద్ద ఫ్యాన్. మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్‌యూ. వారు ఈ సినిమాని రిలీజ్ చేయడం ఒక హానర్‌గా భావిస్తున్నాను. సెప్టెంబర్ 5న సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి. బాలయ్య సినీ పరిశ్రమలో యాభై ఏళ్ళు పూర్తి చేసుకోవడం చాలా ఆనందంగా వుందిన ఆయనకి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు. జై. బాలయ్య. తెలుగు ఇండస్ట్రీ 'జివోఎటి' బాలయ్య' అన్నారు. నిర్మాత అర్చన కల్పాతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రవి, శశి, మైత్రీ మూవీ మేకర్స్‌కి థాంక్ యూ. మైత్రీ మూవీ మేకర్స్ ది గోట్. నా ఆల్‌టైం ఫేవరేట్ మూవీ పుష్పని నిర్మించారు. ది గోట్ సినిమా కూడా గొప్ప విజయాన్ని సాధిస్తుంది. మ్యాగ్జిమం స్క్రీన్స్‌లో రిలీజ్ జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ కొలబరేట్ అవ్వడం ఆనందంగా వుంది. ఇది మా 25వ సినిమా. విజయ్ మా గోట్. డైరెక్టర్ వెంకట్‌ప్రభుకి థాంక్. యువన్ వండర్‌ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. సినిమా పని చేసిన అందరికీ థాంక్‌యూ. సెప్టెంబర్ 5న అందరూ థియేటర్స్‌లో సినిమా ఎంజాయ్ చేయండి న్నారు. యాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. చాలా ఫెంటాస్టిక్ ఫిల్మ్ ఇది. ఆడియన్స్ అందరూ చాలా ఎంజాయ్ చేస్తారు. నిర్మాతలు చాలా గ్రాండ్‌గా ఈ సినిమాని నిర్మించారు. ఇంత మంది స్టార్స్‌ని ఒక ఫ్రేంలో చూపించి మూవీ తీయడం అంతతేలిక కాదు. వెంకట్‌ప్రభు అద్భుతంగా ఈ సినిమాని తీశారు. చాలా గ్రేట్ విజన్‌తో సినిమాని రూపొందించారు. చాలా హ్యూజ్ ఫిలిం ఇది. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్. సినిమాని చాలా ఎంజాయ్ చేస్తారు. ఆడియన్స్‌కి ఒక ట్రీట్‌లా వుంది. ఆడియన్స్ తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు అని అన్నారు. హీరోయిన్ మీనాక్షి చైదరి మాట్లాడుతూ, నా కెరీర్ బిగినింగ్‌లోనే ఇంత బిగ్‌స్టార్స్‌తో వర్క్ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

# 50 ఏళ్ల క్రితం నాన్న దిద్దిన తిలకం

50 ఏళ్ల నుంచి నా నటన ప్రస్థానం సాగుతూనే ఉంది- వెలుగుతూనే ఉంది. తెలుగు భాష ఆశీస్సులతో, తెలుగుజాతి అభిమాన నీరాజనాలతో పెనవేసుకున్న బంధం ఇది..ఈ ఋణం తీరనిది. ఈ జన్మ మీకోసం .మ ఈ ఆనందం కోసం. నా ప్రయాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ప్రస్తుతం తెలుగు నేలను వరద ముంచెత్తుతోంది. ఈ విపత్కర పరిస్థితులతో బాధాతప్త హృదయంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50లక్షలు నా బాధ్యతగా బాధిత ప్రజల సహాయార్థం విరాళంగా అందిస్తున్నారు. రెండు రాష్ట్రాలలో మళ్లీ అతి త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.



# తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ విరాళం



తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో కొన్ని ప్రాంతాల ప్రజలు వరదల కారణంగా చాలా కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన వర్షాల కారణంగా సంభవించిన ఈ వరదలతో ప్రజలు ఇబ్బందులను పడుతున్నారు. ఇలాంటి తరుణంలో తెలుగు రాష్ట్రాలకు సాయం అత్యవసరం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తన పెద్ద మనసుని, మానవత్వాన్ని చాటుకునే ఎన్టీఆర్ మరోసారి తనగొప్ప మనసుని చాటుకున్నారు. వరద బాధితులకు అండగా తన వంతు సాయాన్ని అందించటానికి ఆయన ముందుకు వచ్చారు. వరదలతో ప్రజలు బాధపడుతున్న ఇబ్బందులను చూసి చలించిపోయిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రూ.50లక్షలు, తెలంగాణ రాష్ట్రానికి రూ.50 లక్షలు విరాళంగా అందించారు.

# 'మార్టిన్' నుంచి 'అదంతేలే'.. సాంగ్



ధృవ సర్జాటైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్. ఎ.పి. అర్జున్ దరకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ధృవ సర్జా నటన, భారీ యాక్షన్ సన్నివేశాలు, సినిమాటోగ్రఫీ, బ్యాగ్రౌండ్ స్కోర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. అక్టోబర్ 11న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి మేకర్స్ ఓ లవ్ మెలోడీ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. 'అదంతేలే..' అంటూ సాగే సదరు పాటను రామజోగయ్య శాస్త్రి రాశాను. మణిశర్మ పాటలకు స్వరాలందిస్తున్నారు. శ్రీకృష్ణ, శ్రుతికా సముద్రాల పాటను పాడారు. ఇమ్రాన్ సర్దారియా కొరియోగ్రఫీ అందించారు. ప్రముఖ నటుడు, దర్శకులు అయిన యాక్షన్ కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథను అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మ మణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందిస్తున్నారు.

# నిర్మాతలు 50 లక్షలు విరాళం







గత కొద్ది రోజులుగా అటు ఆంధ్ర, ఇట్లు తెలంగాణరాష్ట్రాలు ప్రకృతి వైపరీత్యాలతో తల్లడిల్లుతున్నాయి. ఈ నేపథ్యంలో సంయుక్తంగా రు.50లక్షలు విరాళం ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్.రాధాకృష్ణ (చినబాబు), ఎస్.నాగవంశీ, ఏపీకి రూ.25 లక్షలు, ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తున్నట్లు ప్రకటించారు. భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంతగానో కలిచి వేశాయి. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ మా వంతు సాయంగా చేయూత అందిస్తున్నాము. -త్రివిక్రమ్, నిర్మాతలు ఎస్. రాధాకృష్ణ (చినబాబు), ఎస్ నాగవంశీ.

# నవ్వించే మూవీ 'జనక అయితే గనక'

వెర్సటైల్ యాక్టర్ సుహాస్, సంగీర్తన హీరో హీరోయిన్లుగా దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన తాజా చిత్రం 'జనక అయితే గనక'. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల డైరెక్ట్ చేశారు.



సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ మీడియా ముందుకు వచ్చారు. ఈ కార్యమంలో దిల్‌రాజు మాట్లాడుతూ, 'జనక అయితే గనక' సెన్సార్ అయింది. యూ/ ఏ సర్టిఫికేట్ ఇచ్చారు. ఆల్రెడీ టీజర్, ట్రైలర్, పాటలు అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సుహాస్ తన ప్రతీ సినిమాతో ఒక్కోమెట్టు ఎక్కుతూనే ఉన్నాడు. కొత్తకథలను చెప్పేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఓ మామూలు స్థాయి నుంచి వచ్చి ఇప్పుడు ఆయన ఎంచుకుంటున్న కథలు, స్క్రిప్టులు చాలా గొప్పగా ఉన్నాయి. సుహాస్ అంటే మినిమం గ్యారెంటీ అని యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు కూడా చెబుతున్నారు. దిల్‌రాజు ప్రొడక్షన్ అంటే ఫ్యామిలీతో చూడదగ్గ సినిమానే ఉంటుంది. కాకపోతే ఈ సినిమా కథ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. కాస్తపక్కకు జరిగి ఈ కథను చేసినా ఆ లైన్ దాటకుండా తీశాం. ఆడియెన్స్‌ను ఎడ్యుకేట్ చేసేలా ఉంటుంది. సినిమా గురించి నేను తక్కువ మాట్లాడతాను. సినిమానే ఎక్కువ మాట్లాడాలని కోరుకుంటున్నాను. విజయ్ బుల్గానిన్ మంచి పాటలు ఇచ్చారు. మలయాళీ అమ్మాయి అయినా తెలుగు నేర్చుకుని డబ్బింగ్ చెప్పారు. చిన్న చిత్రాలకు ప్రీమియర్లు బాగానే కలిసివస్తున్నాయి. ఈ పెయిడ్ ప్రీమియర్లు అనేది కూడా ఓ స్ట్రాటజీనే. మేం సెప్టెంబర్ 6న ప్రీమియర్లు వేస్తున్నాం. మంచి చిత్రాన్ని ఇస్తే ఆడియెన్స్ కచ్చితంగా ఆదరిస్తారు. మీడియా, ఆడియెన్స్ నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందా? అని వెయిట్ చేస్తున్నాను. ఈ సినిమా మాత్రం ఆద్యంతం నవ్వించేలా ఉంటుంది. ఓ మంచి సందేశాన్ని ఇచ్చారు అనే ఆలోచనతో థియేటర్ నుంచి బయటకు వస్తారు' అని అన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి బండ్ల మాట్లాడుతూ, 'ప్రశాంత్ నీల్ టీంలోకి నన్ను దిల్ రాజు పంపారు.



కరీనా కపూర్ నయా లుక్

# '35- చిన్న కథ కాదు' యూనివర్సల్ కనెక్ట్ మూవీ

నివేదథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి,భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35'- చిన్న కథ కాదు' . సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రనా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. '35- చిన్న కథ కాదు' సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ యరబోలు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీరు మూవీస్‌లోకి ఎలా వచ్చారు?**



నిర్మాత సృజన్ యరబోలు

ఫస్ట్ డిస్ట్రిబ్యూటర్‌ని. ఓవర్సీస్‌లో దాదాపు 70సినిమాలని డిస్ట్రిబ్యూషన్ చేశాను. 2015లో స్టార్ట్ చేశాను. మొదటి కంచె. అక్కడ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసుకుంటూ వచ్చాను. 'మను' సినిమాతో నిర్మాతగా మారాను. ఆ సినిమా సెప్టెంబర్ 6నే విడుదలైయింది. నా టెన్త్ 35-చిన్న కథ కాదు' కూడా సెప్టెంబర్ 6నే విడుదల కావడం ఆనందంగా వుంది. ఆ ఐదు పూర్తి సంతృప్తిని ఇవ్వలేదు. ఏదైనా చేస్తే జనాలకు గుర్తుండిపోవాలి. క్లాసిక్‌గా నిలిచిపోవాలి. మహానటి, జర్నీ, సీతారామం లాంటి కథ కోసం వెదుకుతున్న సమయంలో నాకు వచ్చిన కథ'35-చిన్న కథ కాదు'.

**'35- చిన్న కథ కాదు'లో కమర్షియల్ ఎలిమెంట్ ఏమిటి?** మదర్ సెంటిమెంట్‌కి మించిన కమర్షియల్ ఎలిమెంట్ ఏది లేదు. ఇందులో అది అద్భుతంగా కుదిరింది. కథ, స్క్రీన్‌ప్లే పెర్ఫెక్ట్‌గా వుంటాయి. ఓ పెద్ద హీరో ఈ సినిమా చూసి వయసుతో నిమిత్తం లేకుండా అందరినీ థియేటర్‌కి పంపించే కథ కాంప్లిమెంట్ ఇచ్చారు. అది నేను నమ్ముతున్నారు. సినిమా విడుదల తర్వాత టాక్ స్ప్రెడ్ అవుతుంది. వైల్డ్ ఫైర్‌లా సినిమా అంతటా వ్యాపిస్తుంది. సినిమాని అందరూ వోన్ చేసుకుంటారు. ఇది థియేటర్ కోసం చేసిన సినిమా.

**నాగార్జున ట్రైలర్ లాంచ్ చేశారు కదా.. ఆయన రియాక్షన్ ఏమిటి?** నాగార్జున ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఆయనకి టీజర్,ట్రైలర్ చాలా నచ్చాయి. బిగ్‌బాస్ వలన సినిమా మరింత రీచ్ వెళ్లింది. నాగార్జున వీలుని బట్టి ఫిల్మ్ చూపిస్తాం. ఇండస్ట్రీలో కొందరు ఫిల్మ్ చూశారు. సినిమా గురించి చాలా గొప్పగా చెబుతున్నారు.

**ట్రైలర్ చూస్తే స్కూల్ లైఫ్, నోస్టాల్జియా మూమెంట్స్ వున్నాయి? మీ రియల్ లైఫ్‌కి రిలేట్ అయ్యారా?** నేను మా అమ్మగారితో చాలా రిలేట్ అయ్యాను. నివేదాని చూస్తే మా అమ్మనే గుర్తుకు వస్తుంది. సినిమాలో చాలా రిలేషనిప్స్, లేయర్స్ వుంటాయి. సినిమా చూస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ దేనికో ఒక ఎలిమెంట్‌కి కనెక్ట్ అవుతారు.

**చాలా ఎక్కువ మంది పిల్లలని కాస్ట్ చేశారని తెలుస్తుంది?** ఈ విషయంలో రానాకి థాంక్స్ చెప్పాలి. నందు రానా దగ్గర వున్నప్పుడు ఆడియన్స్ జరిగాయి. 1500 మంది వచ్చారు. అందులో 60 మందిని ట్రైన్ చేశాం. ఇదంతా తిరుతిలో జరిగింది.

**ఈ సినిమాకి తిరుపతి బ్యాక్ డ్రాప్ ఎందుకు?** ఈ కథకు డివోషినల్ డెస్టినేషన్ కావాలి. తిరుపతి ఇందులో ఒక క్యారెక్టర్. అది సినిమా చూసినప్పుడు తెలుస్తుంది. తిరుపతి తిరుమల నేపథ్యంలో చాలా డైలాగ్స్ వస్తాయి.

**హీరోగా విశ్వదేవ్‌ని తీసుకోవడానికి కారణం?** ఇది హీరో సెంట్రిక్ ఫిల్మ్ కాదు. క్యారెక్టర్ బేస్ట్ ఫిలిం. జనాలు థియేటర్స్‌కి వచ్చేటప్పుడు హీరో విషయంలో కొన్ని కొత్త అంచనాలు వుంటాయి. స్క్రీన్ టైం లేదని, మరొకటి డిస్కషన్ పాయింట్ ఉండకూడదు. కథ, స్క్రీన్‌ప్లే అనేది డిస్కషన్ పాయింట్ కావాలి.

**నివేద రోల్ గురించి?** నివేదా చాలా ఎఫర్ట్ పెట్టింది. సినిమా చూసిన తర్వాత ఆమెనే ఈ క్యారెక్టర్‌కి పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీలౌతారు. తిరుపతి డైలెక్ట్‌ని చాలా కష్టపడి నేర్చుకొని సింక్ సౌండ్‌లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది.

**దర్శి క్యారెక్టర్ గురించి?** దర్శికి ఈ కథ తెలుసు. ఈ సినిమాలో ఆయన పార్ట్ కావాలని అనుకున్నారు. ఇందులో ఆయన క్యారెక్టర్ గుర్తుండిపోతుంది. అలాగే గౌతమీతో పాటు అన్నీ పాత్రలు ఆకట్టుకుంటాయి.

# 'పోలీస్ వారి హెచ్చరిక' ఫస్ట్‌లుక్

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో తూలిక తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్థన్ నిర్మిస్తున్న 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రం ఫస్ట్‌లుక్‌ను హీరో శ్రీకాంత్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ 'టైటిల్ ఎంత ఆకర్షణీయంగా వుందో ఫస్ట్‌లుక్ కూడా అంతే ఆకర్షణీయంగా ఉందని, ఎవరినైనా తాళ్లతోనో, సంకెళ్లతోనో కట్టి బంధిస్తారని, కానీ ఈ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఒక పోలీస్‌ను తుపాకులతో కట్టి బంధించడం నిజంగా కొత్తగా వుందని, ఎప్పుడూ కొత్త కథలలతో, కొత్త ఆలోచనలతో అడుగులేసే దర్శకుడు బాబ్జీ ఈ సినిమా మంచి సక్సెస్ సాధిస్తాడని నాకు గట్టి నమ్మకం ఉందని' ఉద్ఘాటించారు. సినీ పరిశ్రమలో నేను అన్నయ్య అని పిలిచేది హీరో శ్రీకాంత్‌ని మాత్రమేనని, మంచి మనసున్న శ్రీకాంత్ చేతుల మీదుగా ఫస్ట్‌లుక్ విడుదల గావించుకున్న మా 'పోలీస్ వారి హెచ్చరిక' చిత్రాన్ని మంచి మనసున్న ప్రేక్షక మహాశయిలు గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం మాకుందని దర్శకుడు బాబ్జీ అన్నారు. నిర్మాత బెల్లి జనార్థన్ మాట్లాడుతూ 'ఎప్పటికైనా హీరో శ్రీకాంత్‌తో ఒక ఫొటో దిగాలనుకున్నాను, అటువంటిది ఈ రోజు నా సినిమా ఫస్లలుక్ పోస్టర్‌నే ఆయన ఆవిష్కరించడం నేను చేసుకున్న అదృష్టం. గతంలో కూడా హీరో శ్రీకాంత్ మా సినిమా నుండి క్యారెక్టర్లు చేస్తూ ఎంతగానోసహాయపడ్డారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర కథానాయకుడు సన్నీ అఖిల్, నటి జయవాహిని, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ యస్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. తారాగణం: సన్నీ అఖిల్, గిద్దేష్, అజయ్‌ఘోష్, రవికాలే, షియాజీ షిండే, శుభలేక సుధాకర్, కాశీవిశ్వనాథ్, జబర్దస్త్ వినోద్, జబర్దస్త్‌పవన్, హిమజ, జయ, వాహిని, మేఘనాఖుషి, శంకరాభరణం తులసి తదితరులు. సాంకేతికనిపుణులు: సంగీతం: గజ్వేల్ వేణు,కెమెరా: కిషన్‌సాగర్, కె.నళినీకాంత్, ఎడిటింగ్: శివ శర్వాణి, ప్రాజెక్ట్‌కో ఆర్డినేటర్: యస్.హనుమంతరావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్.పి. సుబ్బారాయుడు, నిర్మాత: బెల్లి జనార్థన్, రచన, దర్శకత్వం: బాబ్జీ, పిఆర్ఓ: మధువిఆర్, డిజిటల్ : డిజిటల్ దుకాణం.



# అరేబియన్ల అందం వెనుక..



నల్లగా నిగనిగలాడే ఒత్తైన కురులు, పాల మీగడలాంటి మృదువైన చర్మం, కలువ రేకుల్లాంటి సోగ కళ్లు.. వెరసి అరేబియన్ భామల అందాన్ని వర్ణించడానికి మాటలు చాలవంటే అతిశయోక్తి కాదు. మరి, ఇంతటి అందం వారికి కెలా సొంతమైందనేగా మీ సందేహం? అదంతా సహజసిద్ధమైన పదార్థాల పుణ్యమే అంటున్నారీ భామలు, ఇంతకీ, ఆ రహస్యాలేంటో మనమూ తెలుసుకుందాం..

**అవకాడో...** సలాడ్లలో, సాస్ డిప్‌గా అవకాడోను వాడటం మనకు అలవాటే! అయితే ఈ కాయ అరేబియన్ల ప్రాచీన సౌందర్య రహస్యమట..! అవకాడో గుజ్జులో తేనె, నిమ్మరసం, కాస్త కొబ్బరినూనె కలిపి ప్యాక్‌లా వేసుకుంటే చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. అవకాడో నూనెతో మసాజ్ చేసుకున్నా ఫలితం ఉంటుంది.

**ఆర గన్ నూనె...** అరేబియన్ల సౌందర్య పోషణలో ఆర్గన్ ఆయిల్‌ది చాలా ముఖ్యమైన



స్థానం. తల వెంట్రుకల కాలిగోళ్ల వరకూ ప్రతి సౌందర్య చికిత్సలో భాగంగా వారు దీన్ని వాడటానికి ఇష్టపడతారు. జుట్టు, చర్మం, గోళ్లు ఆరోగ్యంగా ఉండటానికి తరచూ ఆరగన్ ఆయిల్‌తో మర్దన చేసుకుంటారు అరేబియన్ భామలు. కనుబొమ్మలు, రెప్పలకు ఉండే వెంట్రుకలు ఒత్తుగా పెరగటానికి కూడా వారు ఈ నూనెను వాడతారు. తేనె... చర్మం పొడిబారకుండా ఉండటానకి తేనె ఉపయోగపడుతుంది. తేనె చర్మాన్ని బిగుతుగా, కాంతివంతంగా మారుస్తుంది. అరేబియన్ భామలు కీరదోస రకంలో తేనెను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటారట! దీనివల్ల చర్మం కాంతులీనుతుందంటున్నారీ ముద్దుగుమ్మలు.

**గుడ్డు.. వెరీ గుడ్డు!...** గుడ్డులోని తెల్లసొన చర్మాన్ని బిగుతుగా మారుస్తుంది. అలాగే గుడ్డుతో హెయిర్ ప్యాక్ వేసుకోవడం వల్ల జుట్టు కుదుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అరెబియన్ మహిళలు తమ ఒత్తైన కురుల కోసం గుడ్డుతో పాటు కొబ్బరినూనె, నువ్వుల నూనె కలిపి జుట్టుకి ప్యాక్‌లా వేసు కుంటారు. దీనివల్ల కుదుళ్లు దృఢ మవడంతో పాటు ఎంట్రుకలు వేగంగా పెరుగుతాయి. □



# సమాజంలో ఆలోచనా ధోరణిని మారుస్తూ..

ఆడవాళ్లు సుకుమారులు. క్లచ్ నొక్కి, గేర్లు మార్చుతూ తోలే బండ్లు నడపడం వాళ్ల వల్ల కాదనుకుంటారు. అందుకే బ్రేకులేస్తూ ఈజీగా నడిపే స్కూటీలను వాళ్ల కోసం డిజైన్ చేశారేనుకంటారు. అందుకే బ్రేకులేస్తూ ఈజీగా నడిపే స్కూటీలను వాళ్ల కోసం డిజైన్ చేశారునుకుంటారు. సమాజంలో ఉన్న ఈ ఆలోచనా ధోరణిని పూర్తిగా మార్చే ప్రయత్నం చేస్తోంది ముంబయికి చెందిన శుభాంగి మంద్రేకర్. టీనేజ్ నుంచే బైక్ రైడింగ్‌పై మక్కువ పెంచుకున్న ఆమెకు ఈ కళ అంత సులభంగా ఏమీ అబ్బలేదు. 'మగాళ్ల బైక్‌లు నడుపు తావా?' అంటూ మొదట్లో వద్దన్నారు, వారించారు.

గేరు మార్చడం రాకపోతే.. ఈ బండి తోలడం నీవల్ల కాదని అవహేళన చేశారు. అయినా పట్టుదలతో మోటార్ బైక్స్ నడపడం నేర్చుకున్న ఆమె.. ఇతర మహిళల్నీ బైక్ రైడింగ్‌లో నిష్ణాతుల్ని చేసేందుకు ఓ రైడింగ్ స్కూల్‌నే ప్రారంభించింది. ప్రాథమిక శిక్షణ మొదలు కొండ కోనల్లోనూ సునాయాసంగా బైక్ నడిపేలా మహిళల్ని సుశిక్షితుల్ని చేస్తోన్న శుభాంగి స్ఫూర్తి గాథ ఇది ! మన పక్క నుంచి ఎవరైనా మహిళ మోటార్ బైక్ నడుపుతూ వెళ్తే వింతగా చూస్తాం.. అంత టెక్కు అవసరమా? అనుకునే వారూ లేకపోలేదు. మక్కువతో మోటార్ బైక్స్ నేర్చుకునే క్రమంలో శుభాంగికి కూడా ఇలాంటి విమర్శలే ఎదురయ్యాయి. కానీ బైక్ రైడింగ్‌పై పట్టు సాధించి వాటిని సన్నితంగా తిప్పికొట్టిందామె.

**గేర్లు మార్చడం కష్టమనిపించింది!...** నాకు చిన్నతనం నుంచే మోటార్ బైక్స్ నడపాలన్న కోరిక ఉండేది. అయితే టీనేజ్‌లో ఉన్నప్పుడు ఓసారి ఉదయం పూట మా ఇంటికి దగ్గర్లోని పార్క్‌కి వాకింగ్‌కి వెళ్లా. అక్కడ ఓ మహిళ వింటేజ్ బైక్ నడపడం చూశా. తన బైక్ రైడింగ్ స్కిల్స్‌ని అలా చూస్తుండి పోయా. దాంతో నాకు తెలియకుండానే ఇలాంటి బైక్ నడపాలన్న ఆసక్తి ఏర్ప డింది. అయితే ఇంట్లో నేర్పే వాళ్లెవరూ లేకపోవడంతో కొన్నాళ్లు ఆ కోరిక అలా ఉండిపోయింది. ఆ తర్వాత అవకాశం దొరకడంతో ఇంట్లో వాళ్లను బైక్ నేర్పమని అడిగా 'స్కూటీ నడుపు.. అది నీ సరిపోతుంది. అంతేకానీ మగాళ్లు నడిపే బండ్లు నీకెందుకు? అన్నారు. అయినా నేను నిరుత్సాహపడలేదు. నా స్నేహితురాలి కుటుంబ సభ్యు సహాయంతో మోటార్ బైక్ నడపడంలో ప్రాథమిక మెలకువలు నేర్చుకున్నా. బైక్ నడిపే క్రమంలో బ్యాలన్స్ చేయడం, టర్న్ తీసుకోవడం పర్‌ఫెక్ట్‌గా వచ్చాయి. కానీ క్లచ్ నొక్కి గేర్లు మార్చడం కష్టంగా అనిపించేది. రోజుల తరబడి సాధన చేసినా ఇది నాకు రాలేదు. ఇలా చేసే క్రమంలో ఒక్కోసారి ఇంజన్ దానంతట అదే ఆగిపోయేది. దొరికిందే అవకాశమన్నట్లు అప్పుడూ నా బైక్ రైడింగ్ ప్రయత్నాలు ఆపాలని చూశారు కొందరు. ఇది నీ వల్ల కాదు.. ఈ ప్రయత్నాలన్నీ మానకొని స్కూటీ నడుపుకో! అన్న వారూ ఎంతో మంది! అయినా నా ప్రయత్నాలు ఆపలేదు. మొత్తానికి నా భర్త సహకారంతో గేర్లు మార్చడం పర్‌ఫెక్ట్‌గా నేర్చుకున్నా. అంటూ తన తొలి బైక్ రైడింగ్ అనుభవాల్ని పంచుకుంది శుభాంగి.

**ఎలాంటి రోడ్లపైనైనా..** తానరు ఎదగడమే కాదు.. తన చుట్టూ ఉన్న వాళ్లు కూడా ఎదిగేలా ప్రోత్సహించాలనే తత్వం శుభంగిది! ఈ క్రమంలోనే తోటి మహిళలకూ బైక్ రైడింగ్ నైపుణ్యాల్ని నేర్పి.. ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా తమ పనులు తాము చేసుకునేలా ప్రోత్సహించాలనుకుందామె. ఈ ఆలోచనతోనేకొన్నేళ్ల క్రితం ఫస్ట్‌గేర్ పేరుతో ఓ మోటార్ సైకిల్ డ్రైవింగ్ స్కూల్‌ని ప్రారంభించింది శుభాంగి. ఔత్సాహిక మహిళలకు మహిళా నిపుణులతో బైక్ రైడింగ్ నైపుణ్యాలు నేర్పించే సంస్థ ఇది. ఇలా దేశంలో మహిళలే మహిళలకు శిక్షణ నిచ్చే తొలి సంస్థమాదే! మా వద్ద ఉన్న అనుభవజ్ఞులైన మహిళా బైకర్లు గేర్లు మార్చడం మొదలు. హైవేపై బండ్లు నడపడం, కొండలు-లోయలు- గతుకుల రోడ్లపై బైక్ రైడింగ్, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నప్పుడు, ఘాట్ రోడ్లలో ఇలా బైక్ నడపడానికి సంబంధించిన అన్ని నైపుణ్యాలు నేర్పిస్తారు.



గేర్ల బండ్లే కాదు. స్కూటీలు నడపడంలోనూ శిక్షణ ఇస్తారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ఇతర అంశాల పైనా అవగాహన కల్పిస్తారు. అంతేకాదు.. బైక్ రైడింగ్‌పై ఆసిక్తి ఉన్న వారి నైపుణ్యాల్ని బట్టి వ్యక్తిగత, బృంద ట్రెనింగ్ సెషన్స్ కూడా నిర్వహిస్తాం.. ఇలా బైక్ రైడాంగ్‌లో వాళ్లని పూర్తి స్థాయిలో నిష్ణాతుల్ని చేయడమే మా ధ్యేయం! అంటున్నారీ బైక్ లవర్. ఇలా వాళ్లకు నైపుణ్యాలు అందించడమే కాదు.. వాళ్ల బైక్ రైడింగ్ స్టోరీస్‌ని కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేసేలా తమ వద్ద శిక్షణ పొందుతోన్న మహిళల్ని ప్రోత్సహిస్తున్నారు శుభాగి. తద్వారా మరింతమంది మహిళలకు బైక్ రైడింగ్‌పై ఆసక్తి పెంచుతున్నారామె.



**తపన కావాలి!.....** తన బైక్ రైడింగ్ స్కూల్‌ని మహిళల కోసం మొదలు పెట్టినా.. ప్రస్తుతం కొంతమంది పురుషులకూ ఈ మెలకువలు నేర్పుతున్నారు శుభాంగి. అంతేకాదు.. రాత్రిపూట ప్రయాణాలు చేసే మహిళలు సురక్షితంగా బైక్ నడిపేలా పలు సలహాలూ ఇస్తున్నారామె. ప్రస్తుతం జరుగుతోన్న కొన్ని సంఘటనలు చూస్తుంటే మహిళలు రాత్రిపూట రోడ్డు పైకి రావడానికే భయపడుతున్నారు. అలాగని మన పనుల్ని వాయిదా వేసుకోలేం. కాబట్టి ఆయా పరిస్థితుల్ని ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి. మహిళలు బైక్‌పై అలా వస్తుంటే వీధి చివరన ఆటపట్టించే ఆకతాయిలు ఉండచ్చు. అలాంటి వాళ్ల నుంచి స్వీయ రక్షణ కోసం ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవాలి. అలాగే ఎప్పుడూ ఓ పెప్పర్ స్ప్రే బాటిల్‌ని వెంట ఉంచుకోవాలి. అంతేకాదు.. అత్యవసర పరిస్థితుల్లో బైక్ విడిభాగాలు రిపేర్ చేసుకోవడం కూడా తెలిసుండాలి. అందుకే మా వద్ద శిక్షణ తీసుకునే మహిళలకు వీటి పైనా అవగాహన కల్పిస్తున్నాం.. బైక్ రిపేర్‌కు సంబంధించిన ప్రాథమిక మెలకువల్నీ నేర్పిసునతన్నాం. ఇలా పూర్తి సుశిక్షితుల్ని చేశాకే వారిని బయటికి పంపిస్తున్నాం. అయితే కొంతమంది మహిళలు ఇంటి పనులు, ఆఫీస్ బాధ్యతల్లో పడిపోయి బైక్ రైడింగ్ కోసం కేటాయించడానికి తగిన సమయమే ఉండట్లేదని చెబుతుంటారు. □

# పండ్లు సరైన పద్ధతిలో శుభ్రత



ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా..

వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేయాలి..

. ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి.

స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోతుంది.

ఎ ఇవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే. □

## చెలి చిట్కా

గులాబ్ జామ్ చేసిన ప్పుడు చక్కెర ఎక్కువగా మిగిలితే అందులో వేయించిన గోధమరవ్వ వేసి వుడికించి హల్వా చేసుకో వచ్చు. □

# ఆఫీసులో ఐకమత్యం ఉందా !



ఐకమత్యమే మహా బలం.. చిన్నప్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్పుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా? కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసారలున మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు. స్నేహితులున్నా.. కనిపించని పోటీ. నేన, మెప్పు పొందాలనే తత్వం.. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా మనే ముఖం అనుకుంటేనే విజయం. అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కల్గి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారవుతాయి. ఆఫీసులోనూ అంతే! కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకకరికి నమ్మకం తప్పనిసరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పైఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళ తోడుండేవారీ ఉండరు. ఇల్లంతదా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసే చోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □

# హాయిగా నవ్వేస్తే పోలా?

నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ. ఇదే విషయానినన జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యా లయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది.




హృదయ నాళాల పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుం దట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా? □

# చిగుళ్లు ఆరోగ్యంగా..

ముఖ అందంపై దృష్టిపెట్టినా కొందరు నోటి శుభ్రతను అశ్రద్ధ చేస్తారు. ఇది చిగుళ్ల నొప్పులు, దంతాల సమస్యలకు దారితీయొచ్చు. అప్పుడప్పుడూ ఈ సహజ పరిష్కారాలనూ ప్రయత్నిస్తే ఫలితం ఉంటుంది.

ఉసిరి: ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ నుంచి బయటపడటానికి సాయపడతాయి. దీన్ని పచ్చిగా తిన్నా, ఎండువి నమిలినా సరే.. చిగుళ్ల ఆరోగ్యం బాగుంటుంది. నోటి దుర్వాసన అదుపులో ఉంటుంది.



**వేప :** దీన్ని సర్వరోగ నివారిణిగా చెబుతారు. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు క్యావిటీలకు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. రోజూ వేప ఆకులను ముద్దగా నూరి రుద్దినా, వేప చిగుళ్లను నమిలినా సరే.. దంత సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**బేకింగ్ సోడా..** దీనికి ఆల్కలైన్ గుణాలెక్కువ. ఇది నోట్లోని యాసిడ్లను తటస్థం చేస్తుంది. బేకింగ్ సోడా యాంటీ మైక్రోబియల్ ఏజెంట్. దీనికి సూక్ష్మక్రిములను దూరం చేసి గారపట్టిన పళ్లను తెల్లగా మార్చే శక్తి ఉంది. అయితే, రోజూ దీన్ని వాడకూడదు. వారానికోసారి బ్రష్‌పై వేసి రుద్దితే సరి.

**స్ట్రాబెర్రీ:** ఈ పండ్లలోని మాలిక్ యాసిడ్.. దంతాలను మిలమిలా మెరిపిస్తుంది. డీ హైడ్రేషన్ వల్ల ఎదురయ్యే నోటి దుర్వాసన అదుపులో ఉంటుంది. విటమిన్ సి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. □

# పోషకాలు పోని మైనం కాగితాలు



వంటంతా అయిపోయిన తర్వాత వాటిని వేరే పాత్రల్లోకి మార్చి.. వేడి చల్లారకుండా ఉండేందుకు పైన మూతలు పెడతాం. ఫ్రిజ్‌లో దాచాలంటే కవర్లలో చుడతాం. ఈ మధ్యకాలంలో సిల్వర్‌ఫాయిల్ కాగితాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పదార్థాలకు గాలి ఆడక రుచినీ, పోషకాలనీ కోల్పోతాయి. బదులుగా ఫ్రిజ్‌లో కాయగూరలని కూరగిన్నెలని ఉంచడానికి మైనం కాగితాలు బీక్స్ వాక్స్ పేపర్స్ అందుబాటులోకి వచ్చాయి. ఈ కాగితాల వల్ల పదార్థాలు తాజాదనం కోల్పోకుండా ఉంటాయి.



ఈ కాగితాలని శుభ్రం చేసి మళ్లీమళ్లీ వాడుకోవచ్చు. సిల్వర్ ఫాయిల్‌లా కాకుండా ఇవి త్వరగా నేలలో కలిసిపోయి పర్యావరణ చిక్కులు లేకుండా చేస్తాయి. □

# కైకేయికి సుమంత్రుడి హితబోధ




శ్రీరాముడి వనవాసం, భరతుడి పట్టాభిషేకం-అనే వరాలను కోరింది కైకేయి. అవి తప్ప మరేదైనా కోరమని దశరథుడు ప్రాధేయపడినా పట్టు వీడలేదామె. అప్పుడు దశరథుని రథసారథి సుమంత్రుడు కలగజేసుకుని- అమ్మా! దశరథుడు మీకు పతీశ్వరుడే కాదు, మా అందరికీ ఆయన ప్రభువు. ఆయనను లక్ష్యపెట్టక.. అలాంటి వరాలను దక్కించుకువాలన్న మొండి పట్టుదల సబబు కాదమ్మా. ఇక్ష్వాకు వంశ సంప్రదాయం ప్రకారం రాజపుత్రుల్లో మొదటివారికే పట్టాభిషేకం జరగాలి. కానీ మీరు ఆ ఆచారాన్ని పట్టించుకోవడంలేదు. రాముణ్ణి అడవులకు పంపడం సరికాదు తల్లీ! మీకింలాంటి పంతం, పట్టుదల మీ మాతృమూర్తి నుంచే వచ్చిందని నా అనుభవం చెబుతోంది. ఒక గంధర్వ యోగి మీ తండ్రికి ఇచ్చిన వర ప్రభావం వల్ల కేకయ మహారాజు ఏ ప్రాణుల అరుపులు విన్నా.. వాటికి అర్థం ఏమిటో తెలుసుకోగలడు. ఒకసారి ఆయన శయన మందిరంలో ఉండగా..పక్షుల కువకువల్లోని భావం గ్రహించి నవ్వుకున్నా రాయన. అది చూసిన మీ మాతృమూర్తి తననే గేలిచేస్తున్నాడను కుని, కారణం అడగ్గా.. ఇదొక రహస్యం. ఎవరికీ చెప్పకూడదు. చెబితే మరణిస్తానన్న షరతు ఉంది అంటూ బదులిచ్చారు. ఆమె మరింత అసహనంతో తమరైమై తేనేం.. అదేంటో తెలియాల్సిందే అంది. దాంతో కేకయ మహారాజు తనకు వరమిచ్చిన గంధర్వ యోగిని సలహా అడిగాడు. చెబితే చనిపోతావని బదులివ్వడంతో, ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు. తర్వాత కూడా ఆయన హాయిగా జీవించాడు., కానీ మీ మాతృమూర్తికి మాత్రం అంత్యకాలం సమీపించింది. మీరు కూడా అలాంటి తప్పే చేస్తున్నారు. పుత్రులకు తండ్రుల లక్షనాలు, కుమార్తెలకి తల్లుల లక్షణాలు అబ్బుతాయన్నది లోకోక్తి. మీ విషయంలో అదే జరిగినట్లుంది. దయచేసి అలా కోరకండి, విజ్ఞతతో వ్యవహరించండి. మహారాజు చెప్పిన మాటను పాటించి..రాజ్యానికి, ప్రజలకు మేలు చేయండి అంటూ హితబోధ చేశాడు. కానీ కైకేయి వినలేదు. తన పంతమే నెగ్గించుకుంది. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్య మునగ చపాతీ

ఆరోగ్యానికి మంచిదని మునక్కాడలు లేదా మునగాకుతో చారు చేస్తే.. పిల్లలు ససేమిరా తినరు. ఆ ఆకును పిండిలో కలిపి..చపాతి చేశారనుకోండి. వంక పెట్టకుండా తినేస్తారు. మునగ చపాతి ఎలా చేయాలంటే.. మునక్కాడలను ముక్కలు కోసం, ఉడికించి, పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. గుజ్జును ఉంచి, పిప్పిని తీసేయాలి. ఇందులో కప్పు గోధుమపిండి, అరకప్పు వేయించిన మునగాకు, రెండు చెంచాల కొత్తిమీర, చెంచా నూనె వేసి బాగా కలపాలి. దానికి కారం, ఉప్పు, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, వేయించిన నువ్వులు జతచేయాలి. గుజ్జులో ఉన్న తడి సరిపోలేదంటే.. కొన్ని నీళ్లు చిలకరిస్తూ కలిపి పక్కన ఉంచాలి. అరగంట నాననిచ్చి చపాతీలు ఒత్తుకుని పెనం మీద నూనె లేదా నెయ్యితో కాల్చుకోవాలి. అంతే.. నోరూరించే మునగ చపాతీలు రెడీ. మునగలో ఐరన్, పొటాషియం, జింక్.. ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు అనేకం ఉన్నాయి. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రుచి మాత్రమే కాదు..కాకుండా ఇంత మేలు చేస్తుంది కనుక. మీరూ ప్రయత్నించండి. □



# ఒత్తిడి అందంపై ప్రభావం..

దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళనలు మన అందంపై రెండు రకాలుగా ప్రతికూల ప్రభావం చూపుతాయంటూన్నరు సౌందర్య నిపుణులు. మొదటిది.. టెన్షన్ పడినప్పుడు మన శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. తద్వారాజరిగే శారీరక మార్పుల వల్ల చర్మంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇక రెండోది.. ఒత్తిడికి గురైనప్పుడు ఏది పడితే అదితినడం వల్ల జీవనశైలిలో సైతం మార్పులొస్తాయి. ఇదీ ఒక రకంగా సౌందర్యంపై ప్రభావం చూపుతుంది.




అయితే మీరు ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు మీ ముఖ సౌందర్యం విషయంలో ఈ మార్పులు గమనించచ్చుంటున్నారు

✦ ఒత్తిడి కారణంగా సౌందర్యంపై ఇంతలా ప్రభావం పడుతుంది కాబట్టే ఇలాంటి మానసిక సమస్యలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని చిన్న చిన్న చిట్కాల్ని పాటించాల్సి ఉంటుంది.

✦ బిజీగా ఉంటే పని ఒత్తిడి,ఖాళీగా ఉంటే ఏవేవో ఆలోచనలతో మనసంతా అయోమయంగా ఉంటుంది. ఇలాంటప్పుడు మీకు ఏ పనైతే ఇష్టంగా చేయాలనిపిస్తుందో ఆ పనిలో బిజీగా మారిపోమంటున్నారు నిపుణులు. తద్వారా మనసుకు ప్రశాంతంగా ఉండడంతో పాటు ఏదో తెలియని సంతృప్తి మన మనసులో నిండిపోతుంది.

✦ మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా కూడా ఒత్తిడినిఅదుపు చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో డార్క్, చాక్లెట్, గుడ్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే చేపలు, చామొమైల్‌టీ.. వంటివి చక్కగా పనిచేస్తాయట! వీటిలో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లే అందుకు ప్రధాన కారణమంటున్నారు నిపుణులు.

✦ ఒత్తిడిని కలుగజేసే కార్టిసాల్ హార్మోన్ స్థాయుల్ని అదుపులో ఉంచడంలో వ్యాయామం, యోగా, ధ్యానం.. వంటివి చక్కగా దోహదం చేస్తాయంటు న్నారు నిపుణులు. అందుకే రోజూ ఉదయం లేదా సాయంత్రం ఓ అరగంట పాటు మీకు నిచ్చన వ్యాయామాలు చేస్తే ఒత్తిడికి దూరం ఉండచ్చుంటున్నారు.



✦ ఒత్తిడిగా అనిపించినప్పుడు కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ మీ మనసుకు నిచ్చిన వారితో కాసేపు సమయం గడిపి చూడండి. మంచి ఉపశమనం లభిస్తుంది.

ఒకవేళ ఈ చిట్కాలన్నీ పాటించినా ఒత్తిడి, ఆందోళనల నుంచి బయటపడట్లేదనిపిస్తే మాత్రం వెంటనే మానసిక నిపుణుల్ని సంప్రదించడం ఉత్తమం.తద్వారా మొదట్లోనే సమస్య నుంచి బయటపడచ్చు. తద్వారా ఇతర మానసిక, శారతరక సమస్యల్లోకి కూరుకుపోకుండా జాగ్రత్తపడచ్చు. □



## లీగ్ ఆఫ్ లెజెండ్స్‌లో..

# వేలంలో అత్యంత ఖరీదైన ప్లేయర్స్

**ఢిల్లీ:** లెజెండ్స్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మూడో సీజన్ ఈ నెల 20 నుండి ప్రారంభం కాబోతోంది. అక్టోబరు 16వ తేదీ వరకూ జరిగే ఈ టోర్నీలో మొత్తం 6 జట్టు తపడనున్నాయి. ఈ ఆరు జట్ల మధ్య మొత్తం 25 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లకు జమ్మూ, శ్రీనగర్, జోధ్‌పూర్, సూరత్‌లోని స్టేడియాలు ఆతిధ్యం ఇవ్వనున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం తాజాగా వేలం నిర్వహించారు. ఆరు ఫ్రాంచైజీల మధ్య జరిగిన ఈ వేలం పోటీలో 5గురు ఆటగాళ్లు 50 లక్షల రూపాయలకు పైగా పలికారు. ఈ లెంజ్స్ లీగ్ వేలంలో శ్రీలంక లెఫ్టార్మ్ పేసర్ ఇసురు ఉదానా అత్యధిక మొత్తాన్ని పొందాడు. 61.97 లక్షల రూపాయలు అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ దక్కించుకుంది. 2020 ఐపీఎల్‌లో ఆడిన ఉదానా రాయల్ ఛాలెంజర్స్ బెంగెళూరు నుండి కేవలం 50 లక్షలు రూపాయలు మాత్రమే అందుకున్నాడు. ఇక వెస్టిండీస్ ఓపెనర్ చాడ్విక్ వాల్టన్ ఈ సారి అర్బన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ 60.30 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ డేనియల్ క్రిస్టియన్ ప్రపంచంలోని అనేక లీగ్‌లలో ఆడిన అనుభవం ఉంది. ఇప్పుడు లెజెండ్స్ లీగ్‌ను ఆశ్రయించిన డేనియల్‌ను మణిపాల్ టైగర్స్ 55.95 లక్షల రూపాయలకు కొనుగోలు చేసింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ రాస్ టేలర్‌ను కొనుగోలు చేసేందుకు పలు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపాయి. చివరకు కోణార్క్ సూర్యస్ ఒడిశా జట్టు 50.34 లక్షల రూపాయలకు దక్కించుకుంది. టీమిండియా పేసరన35 ఏళ్ల ధవల్ కులకర్ణిని 50 లక్షల రూపాయలకు ఇండియా క్యాఇటల్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది.

## ఐపిఎల్‌లో పాక్ ప్లేయర్స్

# ఒకే మ్యాచ్‌తో ముగ్గురు ఫినిష్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించే ఆటగాళ్లకు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో (ఐపీఎల్) ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అటువంటి వారు ఎక్కువ కాలం ఐపీఎల్ లో కొనసాగుతారు. ఇదే సమయంలో ఐపీఎల్ చాలా మంది క్రికెటర్లకు గుర్తింపు తీసుకొచ్చిన వేదికగా కూడా మారింది. 2008లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభమైనప్పటి నుండి చాలా మంది క్రికెటర్లు దీని ద్వారా పరిచయం అయ్యారు. వారిలో కొందరు ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్‌లుగా కొనసాగుతున్నారు. అలాగే ఐపీఎల్‌లో చాలాఅవకాశాలు వచ్చినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన ఆటగాళ్లూ ఉన్నారు. అయితే ఈ రెండు కేటగిరీలు కాకుండా ఐపీఎల్‌లో కేవలం ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన క్రికెటర్లు కూడా ఉన్నారు. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగినప్పటికీ, ఐపీఎల్‌లో మళ్లీ కనిపించ లేదు. అటువంటి వారిలో దాయాది దేశం పాకిస్థాన్‌తో పాటు, దక్షిణాఫ్రికాకు చేందిన స్టార్ ఆటగాళ్లు మాత్రం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎక్కువ కాలం మ్యాచ్‌ల్లో ఆడలేకపోయారు. ఒకే ఒక్క మ్యాచ్‌తో ఐపీఎల్‌కు దూరమయ్యారు. అటువంటి వారిలో పాకిస్థాన్ క్రికెటర్ ఒకరు. క్రికెట్ ప్రపంచంలో షోయబ్ అక్తర్‌ని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు. ఈ ఫాస్ట్ బౌలర్ కోల్‌కత్తా నైట్ రైడర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచ్‌లోనే గుర్తుండిపోయే ప్రదర్శన ఇచ్చాడు. ఢిల్లీ డేర్ డెవిల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్తర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 11 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. వీరేంద్ర సెహ్వాగ్, ఏబీ డివిలియర్స్ వంటి స్టార్ ఆటగాళ్లను పెవిలియన్ చేర్చాడు. దీని తర్వాత అక్తర్ మరో ఐపీఎల్ మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. 2008 ముంబయి పేలుళ్ల తర్వాత పాకిస్థాన్ ప్లేయర్లు ఐపీఎల్‌లో పాల్గొనకుండా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిషేధం విధించింది. మరో పాకిస్థాన్ సక్సెస్‌ఫుల్ టెస్ట్ కెప్టెన్‌గా యూనిస్ ఖాన్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో యూనిస్‌ను వేలంలో రాజస్థాన్ రాయల్స్ కొనుగోలు చేసింది. యూనిస్ రాయల్స్ తరపున ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. ఇక దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ ఆండ్రే నెల్ దూకుడైన బౌలింగ్, తీవ్రమైన స్లెడ్జింగ్‌కు ప్రసిద్ధిచెందాడు. ఈ స్టార్ ప్లేయర్‌ను ఐపీఎల్ తొలి సీజన్‌లో ముంబై ఇండియన్స్ సొంతం చేసుకుంది. అయితే యూనిస్ లాగానే నెల్ కూడా ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో 3 ఓవర్లలో 31 పరుగులు ఇచ్చి కేవలం ఒకే వికెట్ పడగొట్టాడు.

# భారత్‌కు మరో కాంస్యం

## ఖాతాలో 15కి చేరిన పతకాలు

## బ్యాడ్మింటన్‌లో కాంస్యం సాధించిన నిత్య



**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్ల జోరు కొనసాగుతోంది. మంగళవారం భారత్ ఖాతాలో మరో కాంస్య పతకం జమ అయింది. బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ఇండోనేషియా మాజీ ప్రపంచ ఛాంపియన్ రినా లార్లీనాను 2-0తో ఓడించి భారత్ క్రీడాకారిణి సుమతి శివన్ నిత్యాస్రే తన తొలి పారాలింపిక్ కాంస్య పతకాన్ని గెలచుకుంది. 2022లో టోక్యోలో జరిగిన మహిళల సింగిల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌లో స్వర్ణపతకం సాధించిన టాప్ సీడ్ లార్లీనాను ఈ పారాలింపిక్స్‌లో 21-14, 21-6 తేడాతో కేవలం 23 నిముషాల్లోనే 19 ఏళ్ల నిత్యా శ్రీ కాంత్య పతక పోరులో ఓడించింది.

అంతకు ముందు రోజు మిక్స్‌డ్ డబుల్స్ ఎస్‌హెచ్6 విభాగంలో జరిగిన మ్యాచ్‌లో ఇండోనేషియాతో ఓడిపోయిన నిత్యాశ్రీ తొలి గేమ్‌లో రీనాకు పెద్దగా అవకాశాలు ఇవ్వ లేదు. కాగా పారాలింపిక్స్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత్‌కు ఇది 5వ పతకం కాగా, ఇప్పటి వరకూ వచ్చిన మొత్తం పతకాల సంఖ్య 15కు చేరింది. వీటిలో 3 స్వర్ణాలు, 5 రజతాలు, 7 కాంస్య పతకాలతో మొత్తం పతకాల పట్టికలో భారత్ ప్రస్తుతం 15వ స్థానంలో ఉంది. కాగా పారాలింపిక్స్‌లో తొలిసారిగా భారత్ షూటర్ అవని లేఖరా స్వర్ణ పతకంతో భారత్‌కు ఖాతా తెరిచింది. తదుపరి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్‌లు కాంస్యతంతోను, అనంతరం 100 మీటర్ల రేసులో ప్రీతి పాల్ కంచు మోగించింది. దీంతో పాటు, 200 మీటర్ల టీ 35 పరుగుల పోటీలోనూ ప్రీతి మరో కాంస్యాన్ని కొల్లగొట్టింది. ఇదే సమయంలో పరుషుల హైజంప్ టీ 47లో యంగ్ అథ్లెట్ నిషాద్ కుమార్ రజతం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్‌హెచ్-1 విభాగంలో రుబీనా ఫ్రాన్సిస్ రజతం సాధించారు. ఇక సోమవారం ఒక్క రోజునే భారత్ ఖాతాలో 7 పతకాలు చేరాయి. పురుషుల బ్యాడ్మింటన్ సింగిల్స్ పసిడి పోరులో ఎఫ్‌ఎల్-3 ఈవెంట్‌లో భారత్ ప్లేయర్ నితేశ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే భారత్‌కు చెందిన డిస్కస్ త్రోయర్ యోగేశ్ కథునియా రజతంతో మెరిశాడు. ఫైనల్స్‌లో 22 ఏండ్ల ఈ అథ్లెట్ డిస్కస్‌ను తొలి ప్రయత్నంలోనే 42.22 మీటర్ల దూరం విసిరాడు. దీంతో ఎఫ్ 56 కేటగిరీలో యోగేశ్ ఈ పతకం సాధించాడు. ఇక తులసీమతి మురుగేశన్ మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో రజతంతో సత్తా చాటింది. గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో తులసి 17-21, 10-21 తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సి యా చేతిలో ఓడి సిల్వర్‌ను దక్కించుకుంది. మరోవైపు ఇదే ఈవెంట్ ఫైనల్ కంటే ముందు మనీశా రామ్‌దాస్ కాంస్యం ముద్దాడింది. ఇదే సమయంలో ఆర్చరీ మిక్స్‌డ్ టీమ్ కాంపౌండ్ ఓపెన్‌లో పారా ఆర్చర్ జోడీ శీతల్‌దేవి, రాకేశ్‌కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు. తాజాగా నేడు నిత్యాశ్రీ బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది.




# క్లీన్ స్వీప్‌తో బంగ్లా టెస్ట్ సిరీస్ కైవసం

## సొంత గడ్డపై పాక్ ఘోర పరాభవం

**ఢిల్లీ:** సొంత గడ్డపై పాకిస్థాన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెంటు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 0-2 తేడాతో కోల్పోయింది. మంగళవారం రావల్పిండిలో ముగిసిన రెండో టెస్ట్‌లో బంగ్లాదేశ్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పాక్ క్రికెట్ చరిత్రలో బంగ్లాదేశ్ చేతిలో టెస్ట్ సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ తొలి ఇన్నింగ్స్‌లో 274 పరుగులకు ఆలౌటైంది. సైమ్ అయూబ్ 58 పరుగులు, షాన్ మసూద్ 57 పరుగులు, అఘా సల్మాన్ 54 పరుగులు చేసి అర్ధ సెంచరీలతో రాణించారు. బంగ్లా బౌలర్లలో మెహిది హసన్ మిరజ్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 26 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడగా, లిటన్ దాస్ వీరోచితంగా పోరాడి సెంచరీ చేశాడు. ఇదే సమయంలో దాస్‌కు మెహిది హసన్ మిరజ్ 78 పరుగులతో సహకారాన్ని అందించాడు. ఫలితంగా బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 262 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో ఖుర్రమ్ షెహజాద్ 6 వికెట్లు పడగొట్టాడు. తదనంతరం బంగ్లా పేసర్లు హసన్ మహమూద్ (5/43), నహిద్ రాణా (4/44), తస్కిన్ అహ్మద్ (1/40) ధాటికి పాకిస్థాన్ సెండ్ ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో సైమ్ అయూబ్ 20 పరుగులు, షాన్ మసూద్ 20 పరుగులు, బాబర్ అజామ్ 11 పరుగులు, మొహమ్మద్ రిజ్వాన్ 43 పరుగులు, అఘా సల్మాన్ 47 పరుగులుతో రెండంకెల స్కోర్లు మాత్రమే చేశారు. పాక్ నిర్దేశించిన 185 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 4 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో జకీర్ హసన్ 40 పరుగులు, షద్మన్ ఇస్లాం 24 పరుగులు, షాంటో 38 పరుగులు, మొమినుల్ హక్ 34 పరుగులు చేసి ఔట్ కాగా, ముష్ఫికర్ రహీం 22 పరుగులు, షకీబ్ అల్ హసన్ 21 పరుగులతో అజేయంగా నిలిచారు. పాక్ బౌలర్లలో మీర్ హమ్జా, ఖుర్రమ్ షెహజాద్, అబ్రార్ అహ్మద్, అఘా సల్మాన్ తలో వికెట్ పడగొట్టారు.



# భారత్ టెన్నిస్ టీమ్‌కు ఎదురు దెబ్బ

## డేవిస్ కప్ టోర్నీకి నంబర్ వన్ దూరం

**ఢిల్లీ:** స్వీడన్‌లో ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే డేవిస్ కప్ టీమ్‌కు భారత్ నెంబర్ వన్ దూరమయ్యాడు. డేవిస్ కప్ టెన్నిస్ మ్యాచ్‌లో భారత్ టీమ్‌లో కీలక పాత్ర కలిగిన సుమిత్ నగాల్ ఈ టోర్నీకి గైర్హాజరు కానున్నాడు. వెన్నుముక గాయంతో సతమతమవుతున్న అతను ఈ ఏడాది వరుసగా రెండోసారి డేవిస్ కప్ టోర్నీకి దూరంగా ఉండాలని తాజాగా నిర్ణయం తీసుకున్నాడు. పాకిస్థాన్‌లో ఫిబ్రవరిలో జరిగిన ఈవెంట్ లోనూ అతను బరిలోకి దిగలేదు. దీంతో రిజర్వ్‌ప్లేయర్‌గా ఉన్న ఆర్యన్‌షాను ప్రధానజట్టులోకి తీసుకున్నారు. అదే విధ:గా మానస్ దామ్మేను స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపిక చేశారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ తేదీ ఖరారు

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సీజనుకు సంబంధించి ఫైనల్ మ్యాచ్ (టైటిల్) తేదీ, వేదిక ఖరారయ్యాయి. ఈ మేరకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వీటి వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫైనల్ మ్యాచ్ 2025 జూన్ 11-15 మధ్యలో జరుగుతుందని ప్రకటించింది. ఫైనల్ మ్యాచ్ లండన్‌లోని లార్డ్స్ వేదికగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇక ఈ మ్యాచ్‌కు డిజర్వ్ డేను జూన్ 16వ తేదీగా నిర్ణయించింది. లార్డ్స్‌లో మొట్టమొదటిసారిగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరుగనుంది. తొలి ఎడిషన్ అయిన 2021లో సౌథాంప్టన్, రెండో ఎడిషన్ 2023లో ఓవల్ మైదానంలోనూ ఈ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లు నిర్వహించినట్లు తెలియచేసింది. ఇప్పటి వరకూ జరిగిన రెండు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఎడిషన్లలో టీమిండియా ఫైనల్స్‌కు చేరుకోగా, తొలి ఎడిషన్‌లో న్యూజిలాండ్ చేతిలోను, రెండో ఎడిషన్‌లో ఆస్ట్రేలియా చేతిలో పరాజయం పాలైంది. ప్రస్తుతం భారత్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది.

# వాణిజ్యం

# జిడిపి వృద్ధిరేటు 7శాతం పెంపు

## వరల్డ్ బ్యాంకు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** ప్రపంచ బ్యాంకు భారత వృద్ధి రేటు అంచనాలను సవరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత జిడిపి వృద్ధి 7శాతంగా నమోదు కావచ్చని మంగళవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. గతంలో దీనిని 6.6శాతంగా అంచనా వేయగా, ఇటీవల ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ఆర్థిక రంగం పుంజుకోవం, తగ్గుతున్న ద్రవ్యోల్బణం, పట్టన నిరుద్యోగం క్రమంగా మెరుగుపడడం, వ్యవసాయ రంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఆశించిన స్థాయిలో సానుకూలంగా ఉండడంతో ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధి పట్ల తన అంచనాలను సవరించింది. మెరుగైన శ్రామిక మార్కెట్, పటిష్టమైన సేవా వాణిజ్యం నేపథ్యంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మిగిలిపోయిందని ఎఫ్‌వై23, 24లో 8.2శాతంగా వృద్ధి చెందిందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. పబ్లిక్ రంగ విభాగాల్లో పెట్టుబడులు పెరగడం, గృహ రియల్ ఎస్టేట్ పెట్టుబడుల వల్ల వృద్ధి పెరిగింది. సేవల పరంగా 9.9శాతం వృద్ధి చెందిన ఉత్పాదక రంగం జిడిపికి మద్దతునిచ్చింది. మరో సానుకూల అంశం ఏమిటంటే ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల్లో చేరడం, ఎఫ్‌వై25 ప్రారంభంలో మహిళా పట్టణ నిరుద్యోగం 8.5శాతానికి పడిపోయింది. మరోవైపు మొత్తం పట్టణ యువత నిరుద్యోగం 17శాతంగా ఉంది. రుణ జిడిపి నిష్పత్తి ఎఫ్‌వై24లో 83.9శాతం నుంచి ఎఫ్‌వై27 నాటికి 82 శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు అంచనావేసింది. ముఖ్యంగా కరెంట్ ఖాతా లోటు జిడిపిలో దాదాపు 1.6శాతంగా ఉంటుందని అంచనా. కరోనా మహమ్మారికి ముందు ఉన్న స్థాయిలతో పోలిస్తే ప్రపంచ వృద్ధి తగ్గినప్పటికీ, బహుళ భౌగోళిక-రాజకీయ సవాళ్ల మధ్య భారత్ బలంగా నిలబడింది. ఇటీవల ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు అంచనాల కంటే తక్కువగా 6.7 శాతం నమోదవ్వగా, పూర్తి యేడాది కాలానికి భారత వృద్ధిరేటు అంచనాలను జెపి మోర్గాన్, గోల్డ్‌మన్ శాక్స్ వంటి సంస్థలు 6.5శాతంగా ఉండొచ్చని పేర్కొనగా, ప్రపంచబ్యాంకు మాత్రమే 7శాతం నమోదు కావొచ్చని అంచనా వేయడం విశేషం.




# జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ ఐపిఒకు బ్రేక్




**ముంబై, సెప్టెంబర్ 3:** మార్కెట్లోకి ప్రస్తుతం చిన్న చిన్న పిల్ల ఐపిఒలతో పాటు పెద్ద సంస్థల ఐపిఒలు సైతం వస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ తీసుకొస్తున్న రూ.4వేల కోట్ల మెగా ఐపిఒకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ బ్రేకులు వేయడం బెట్టింగ్ వేయాలనుకుంటున్న ఇన్వెస్టర్లను నిరాశకు గురిచేసింది. తాజాగా జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ దాని రాబోయే సిమెంట్ కంపెనీని ఐపిఒగా ఫ్లోట్ చేయాలని నిర్ణయించిన సంగతి విదితమే. అయితే తాజాగా సెబి దీనిని హోల్డ్ కేటగిరీలో చేర్చడం కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బను కలిగించింది. ఈ మెగా ఐపిఒలో కంపెనీ రూ.2వేల కోట్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో అమ్మకానికి ఉంచగా మిగిలిన రూ.2వేల కోట్లు కొత్త ఈక్విటీ షేర్ల జాబితా ఉంది. ఏ పరిశీలనల జారీకి సంబంధించిన పత్రం నిలిపివేయబడిందనే విషయాన్ని సెబి పేర్కొంది. సందర్భానుసారంగా 30 రోజులు, 45 రోజులు, 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు పరిశీలనల జారీని నిలిపివేయడానికి సెబి బాధ్యత వహిస్తుంది. కంపెనీ ఆఫర్ ఫస్ సేల్ కింద ఐపిఒలో వాటాలు విక్రయిస్తున్న వారిని పరిశీలిస్తే, ఎపిఏసియా ఆపర్చునిటీస్ హోల్డింగ్స్ రూ.937.5 కోట్లు, సినర్జీ మెటల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ హోల్డింగ్ రూ.937.5 కోట్లు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.125 కోట్లు విలువైన పెట్టుబడులను ఆఫ్ లోడ్ చేస్తున్నాయి. అలాగే సెబి ఆఫర్‌ను క్లియర్‌చేసిన తర్వాత ప్రైస్ బ్యాండ్, ఐపిఒ కొత్త తేదీలు, యాంకర్ ఇన్వెస్ట్‌మెంట్ తేదీ వంటి వివరాలను కంపెనీ ప్రకటించనుంది. కంపెనీ తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని రాజస్థాన్‌లోని నాగౌర్ లో రూ.800 కోట్లతో కొత్త ఇంటిగ్రేటెడ్ సిమెంట్ యూనిట్‌ని స్థాపించడానికి కొంత భాగం ఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని చూస్తోంది. ఇదే క్రమంలో రూ.720కోట్లను రుణ చెల్లింపులకు వినియోగించనుంది. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పోరేట్ ప్రయోజనాల కోసం వాడనున్నారు. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో తన షేర్లను జాబితా చేయనుంది.

# విప్రోకు ఇన్ఫోసిస్ షాక్..

**ముంబై, సెప్టెంబర్ 3:** ఉద్యోగార్థులతో ఐటి కంపెనీలు ఆడుకుంటున్నట్లు ఇటీవల పెద్దమొత్తంలో విమర్శలు వచ్చాయి. యేళ్ల కిందట ఆఫర్ లెటర్లు ఇచ్చి ఫ్రెషర్లను ఇప్పటికీ ఆన్‌బోర్డ్ చేయకుండా దాటవేస్తూ వస్తున్నాయి. విప్రో తన మాటమీద నిల బడకుండా వారికి గట్టి షాక్ ఇచ్చింది. దీంతో పెద్దఎత్తున ఆశావహులు నిరుత్సాహ పుతూ ఆందోళన వ్యక్తం చేశారు. దేశీయ రెండో అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ ఫ్రెసర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. 2 సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఎట్టకేటకు వెయ్యి మంది ఇంజి నీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఆఫర్ లెటర్‌లను రిలీజ్ చేసింది. ఈ మేరకు నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ ఓ ప్రకటన విడుదల చేసింది. ఫ్రెషర్‌లకు ఇచ్చిన మాటను కంపెనీ గౌరవిస్తుందని సంస్థ సిఇఒ సామిల్ పరేఖ్ వారం క్రితం హామీ ఇవ్వగా, ఇప్పుడు అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2022లో రోల్ ఆఫర్ చేయబడిన సిస్టమ్ ఇంజినీర్‌ల కోసం ఐటిమేజర్ ఈ అప్‌డేట్ ఇచ్చింది. వీరు 2024లో రెండు ప్రీ-ట్రైనింగ్ సెషన్‌లను తీసుకోవాలని కోరింది. ఎట్టకేలకు అక్టోబర్ 7న జాయినింగ్ డేట్ అంటూ ఇ-మెయిల్ ద్వారా ఆఫర్ లెటర్‌లను జారీచేసింది. మైసూర్ క్యాంపస్‌లో రిపోర్టు చేయాలని




పేర్కొంది. ప్రొబేషన్ పీరియడ్ పూర్తి కాకముందే కంపెనీని వీడాల్సి వస్తే నష్ట పరిహారం కింద లక్షల చెల్లించాలని స్పష్టం చేసింది. 2వేల మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లను సిస్టమ్ ఇంజినీర్లు (ఎస్ఇ), డిజిటల్ ఎస్ఇ పాత్రల ఆన్‌బోర్డింగ్‌ను ఇన్ఫోసిస్ ఆలస్యం చేస్తుండడంపై ఎన్ఐటిఇఎస్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై ఐటి, ఐటిఇఎస్ యూనియన్ ఇటీవల కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసింది. కాగా వీరిప్పుడు 3.2 నుంచి 3.7 లక్షల వార్షిక ప్యాకేజ్ అందుకోనున్నారు.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** బజాజ్ గ్రూప్ నుంచి మరో ఐపిఒ వస్తోంది. ఆ గ్రూపునకు చెందిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 11న ముగియనుంది. మొత్తం రూ.6.560 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.66.70గా కంపెనీ నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు సెప్టెంబర్ 6న బిడ్డింగ్ విండో ఓపెన్ కానుంది. ఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్లు విలువైన తాజా షేర్లను కంపెనీ జారీ చేయనుంది. మరో

# ఐపిఒకు బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్

రూ.3వేల కోట్లు విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా కంపెనీ మాతృ సంస్థ బజాజ్ ఫైనాన్స్ విక్రయిస్తోంది. ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్ల కనీసం 214 ఈక్విటీ షేర్లతో కూడిన లాట్‌కు బిడ్ వేయాల్సి ఉంటుంది. ఆపై ఎన్ని లాట్లయిన కొనుగోలు చేయొచ్చు. నేషనల్ హౌసింగ్ బ్యాంకు వద్ద 2015 సెప్టెంబర్ నుంచి నాన్ డిపాజిట్ టేకింగ్ హౌసింగ్‌ఫైనాన్స్ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రిజిస్టరై ఉంది. కొత్తగా ఇల్లు కొనుగోలు చేసే వారితో పాటు గృహాలు, కమర్షియల్ ప్రాపర్టీల పునరుద్ధరణకు ఈ కంపెనీ రుణ సదుపాయం కల్పిస్తూ ఉంటుంది. ఈ కంపెనీని ఆర్‌బిఐ గతంలో అప్పర్ లేయర్ ఎన్‌బిఎఫ్‌సిగా గుర్తించింది. అప్పర్ లేయర్ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు 2025 సెప్టెంబర్ నాటికి స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అవ్వాలన్న ఆర్‌బిఐ నిబంధనలు అనుసరించి ఈ ఐపిఒ వస్తోంది. కంపెనీ ఆర్థిక విషయానికి వస్తే 2023-24 పూర్తి సంవత్సరానికి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ రూ.1731కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.1258 కోట్లతో పోలిస్తే 38శాతం వృద్ధిని నమోదు




చేసింది. ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఇండియా షెల్టర్‌ఫైనాన్స్ హౌసింగ్‌కంపెనీ స్టాక్ మార్కెట్లో ఇటీవల కాలంలో లిస్టయ్యాయి. బజాజ్ హౌసిం గ్ మూడోది కానుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ప్రపంచ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఇటీవల కాలంలో వరుస లాభాలతో దూసుకెళ్లిన సూచీలు ఇప్పటికే జీవనకాల గరిష్టాలకు చేరుకున్న సంగతి విదితమే. ఫెడ్ వడ్డీరేట్ల నిర్ణయంపై ప్రభావం చూపే అమెరికా తయారీ, జాబ్ డేటా త్వరలో వెలువడనున్నాయి. ఈ గణాంకాల ఆధారంగానే ఫెడ్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. సెన్సెక్స్ 82,400.76 -82,675.06 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 4.40 పాయింట్లు నష్టపోయి 82,555.44 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 1.15 పాయింట్లు పెరిగి 25,279.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.96గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్, నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.21 డాలర్లుగా ఉండగా, బంగారం ఔన్స్ 2530 డాలర్ల వద్ద ట్రేడయింది.



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** గత కొన్నేళ్లుగా పెరుగుతున్న ఆదా యంతో కుటుంబాలు తమ ఆర్థిక ఆస్తులను పెంచుకోవాలని భావిస్తున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు డిప్యూటీ గవర్నర్ మైఖేల్ దెబబ్రత పాత్ర మంగళవారం తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఫైనాన్స్‌సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన, దేశంలో నికర కుటుంబ పొదుపులు ఊపందుకున్నాయి. ఈ ధోరణి గ్ గణనీయమైన మార్పులకు లోనవుతుందన్నారు. కుటుంబాలు ముందుజాగ్రత్త చర్యగా తమ ఆర్థిక ఆస్తులను ఎక్కువగా హౌసింగ్ వంటి భౌతిక ఆస్తులకు మళ్లిస్తున్నారు. భౌతిక పొదుపులు 2010-11లో జిడిపిలో 16 శాతం గరిష్ట

## పెరుగుతున్న కుటుంబాల ఆర్థిక పొదుపు: ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్

రెండేళ్లలో రికార్డుస్థాయిలో కనిష్ట స్థాయి నుంచి పునరుద్ధరణకు దారితీస్తోంది. 2011నుంచి 2017మధ్యకాలంలో కుటుంబ పొదుపులు సగటున 10.6శాతం నుంచి 2017-23లో మహమ్మారి సంవత్సరాలను మినహాయించి 11.5శాతానికి పెరిగాయని చెప్పారు. దేశీయ పొదుపులు ప్రధానంగా ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి అవసరాలకు నిధులు సమకూరుస్తాయి. బాహ్య ఫైనాన్సింగ్ ద్వారా ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తాయని డిప్యూటీ గవర్నర్ పేర్కొ న్నారు. ఆర్థిక వ్యవస్థఉత్పాదక సామర్థ్యం పెరగడం, విదేశీ మూలధనాన్ని గ్రహించే సామర్థ్యం పెరగడం వల్ల, బాహ్య ఫైనాన్సిం



స్థాయికి చేరుకుందని పాత్రా పేర్కొన్నారు. అదే కరోనా మహమ్మారిఅనంతర సంవత్సరాల్లో భౌతిక పొదుపులు జిడిపిలో 12శాతానికిపైగా పెరిగాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.